శ్రీ ఎన్ సంజీవరెడ్డి —ప్రిన్సిపుల్‌ను Cabinet ఒప్పుకుంది మనందరి తరఫున మనరాష్ట్రం తరఫున ఈ సబ్జక్టును July నెలలో కాబినెట్ అంగీకరించి మనస్టేటుకుకూడ apply అయేటట్లు చేయవలసినదిగా కోరుతూ ఢిల్లీ ప్రభుత్వానికి వ్రాసింది కాబట్టి ప్రిన్సిపుల్‌ను ఛాలెంజ్ చేయడంలో క్వొశ్చన్ లేదు ప్రభుత్వం ఒప్పుకుంది, శాసనసభ్యులతరఫున మీ అందరి తరుఫునకదా మేము ఒప్పుకోవడము నేది.

Therefore, I appeal to hon Sri Vavilala Gopalakrishnayya not to press it In view of the decision taken by the Government, in view of the request made to the Parliament I am sure Sri Vavilala Gopalakrishnayya will also agree that it is not necessary— not that we are against it I appeal to him

Sri Vavilala Gopalakrishnayya That is all right, Sir, I beg leave of the House to withdraw my motion

(The motion was, by leave the House, withdrawn)

The Andhra Pradesh (Andhra Area) Civil Courts (Amendment) Bill, 1963

Sri A Sarveswara Rao —I beg to move for leave to introduce the Andhra Pradesh (Andhra Area) Civil Courts (Amendment) Bill, 1963

Mr Speaker Motion moved

శ్రీ ఎ సర్వేశ్వరరావు —అధ్యక్షా, ఆంధ్రప్రదేశ్ ఏరియాలలో సివిల్ కోర్టు చట్టానికి ఒక సవరణ బిల్లును ప్రతిపాదిస్తున్నాను దాని లక్ష్యాలు, ఆశయాలు ఏమిటోకూడ అందులో ఉన్నవి ముఖ్యముగా ఈ జిల్లాలలో మున్సిఫ్‌యొక్క న్యాయ హస్తము రెండు, మూడు తాలూకాలపై యుంటుంది స్మాల్ కాజ్ కేసులు ఏమైనా డిసైడ్ చేయవలెనంటె వ్యాజ్యకారులు అంతాకూడ చాల దూరంనుండే రావలసియుంటుంది వారితోకూడ సాక్షులంతా రావడం, కేసు అనేక సార్లు వాయిదా పడడం వారంతా తిరుగడం చాల ఇబ్బందిగా వుంటుంది అందుచేత ఈ విషయం దృష్టిలో పెట్టుకొని ఈ చిన్న సవరణను ఆమోదించినట్లయితే ఈ ఇబ్బందులు లేకుండా పోతాయి. దీనివల్ల ఎక్కువప్రయోజనాలుకూడ సాధించడానికి వీలగుతుంది అందు కోసం తాలూకా ఏరియాలలో అంటే తాలూకా మున్సిఫ్ కోర్టులను మనము సృష్టించి నట్లయితే ఈ లక్ష్యాన్ని సాధించడానికి వీలవుతుంది అందులో సెకండు క్లాస్ జుడిషల్ మేజిస్ట్రేటుకు 500ల రూపాయలలోపు స్మాల్ కాజ్ కేసులను అప్పగించినట్లయితే వారక్కడ న్యాయాధిపతులుగా వ్యవహరించడానికి వీలుంటుంది అంగువల్ల పనిభారము తగ్గుతుంది పెరిగిపోయినపని తగ్గుతుంది సెకెండు క్లాస్ మేజిస్ట్రేట్లకు అనుభవం ఎక్కువవుతుంది ప్రజలకుకొంత సుఖము ఏర్పడుతుంది కనుక వీటి దృష్ట్యా, ఈ చిన్న సవరణబిల్లును ఆమోదిస్తారని మనవిచేస్తున్నాను.

(*Mr Deputy Speaker in the Chair*)

శ్రీ పి వి నరసింహారావు — ఆంధ్ర ప్రదేశ్ సివిల్ కోర్టు బిల్లు సక్రమమైనటువంటిది ప్రవేశపెట్టబడింది కొంతవరకు చర్చకువచ్చే పరిస్థితిలో శాసనసభ రద్దుకావడంమూలంగా ఆ బిల్లు రద్దయింది మళ్ళీ పరిశీలిస్తున్నాము అది చాల కాంప్రిహెన్సివ్ (comprehensive) బిల్లు అందులో ఆంధ్ర, తెలంగాణాకు సంబంధించినటువంటి ఈ కోర్టులనుగురించి తదితర విషయాలగురించి చాల క్షుణంగా చూపబడినవి కాబట్టి ఈ బిల్లును రివైజ్ చేయాలన్న వుద్దేశం

ప్రభుత్వానికుంది దానిని పరిశీలిస్తున్నాను. నేను ఇదివరకే బజ్జెటు సమావేశములోకూడ సూత్రప్రాయంగా మనవిచేసినాను కొంత రిఫారం రావలసివుంది కోర్టుల యొక్క jurisdiction మొదలైన విషయాలనుగురించి పరిశీలన జరుగుతుంది కనుక ఇదిఒక సెకెండుక్లాస్ మేజిస్ట్రేటుకుమాత్రమే 500లరూపాయలవరకు civil jurisdiction ఇవ్వాలని చెప్పేటటువంటి చిన్న సవరణ ఇది పీస్‌మీల్ అవుతుంది దీని పరిణామం, ఇతరవాటిపై ఎలా ఉంటుందో ఇప్పుడు ఆలోచించి చెప్పడానికి వీలు లేదు ఈనాడు సెకండ్‌క్లాస్ మేజిస్ట్రేటుకు civil jurisdiction ఇచ్చినట్లయితే financial ఇంప్లికేషన్ వుంటుంది కాబట్టి ఈ స్టేజిలో శ్రీ సర్వేశ్వరరావుగారు బిల్లును ఇక్కడ ప్రవేశపెట్టడంగాని, దాన్నిగురించి ఆలోచించడంగాని అంత బాగుండదేమో! కాబట్టి నేను వారికి హోమీ ఇస్తున్నాను వీలైనంత త్వరలో ఆబిల్లును, ఇదివరకే lapse అనటువంటిదానిని revise చేసి యింకా దానిని మెరుగుపెట్టి మనము తెచ్చుకుందాము శాసనసభలో పాస్ చేసుకుందాము కాబట్టి ఈ సందర్భములో ఈ చిన్నబిల్లును వారు ప్రవేశపెట్టుటకు ప్రెస్ చేయకూడదని మనవి చేస్తున్నాను

శ్రీ ఎ సర్వేశ్వరరావు —న్యాయశాఖ మంత్రిగారు ఇచ్చిన హోమీని ఆహ్వానిస్తూ ఆరునెలల్లోగా అందచందాలతోకూడినటువంటి చక్కని సమగ్రమైన చట్టాన్ని తీసుకువస్తారనినమ్ముతూ ఈ బిల్లును ఇప్పుడు drop చేసుకుంటున్నాను

I beg leave of the House to withdraw my motion

(The motion was, by leave of the House, withdrawn)

The Osmania University (Amendment) Bill, 1963

Sri Tenneti Viswanatham I move for leave to introduce the Osmania University (Amendment) Bill, 1963.

Mr Deputy Speaker Motion moved

శ్రీ తెన్నేటి విశ్వనాథం —దీని purpose ఏమిటంటే ఇక్కడ రెండు, మూడు పర్యాయములు సభలోకూడ వచ్చింది, ఎడ్మినిస్ట్రేషన్ రిపోర్టు అనగా మూడు యూనివర్సిటీస్ తాలుకు ఎడ్మినిస్ట్రేషన్ రిపోర్టులు మాకు, మెంబర్సుకుకూడ ఇవ్వవలయునంటే గవర్నమెంటు refuse చేసింది ఇంతేకాక తిరుపతి యూనివర్సిటీ సిండికేటులోకూడ దీని ప్రస్తక్తి వచ్చిందట అప్పుడు సిండికెటు మెంబర్లను ఈ విషయము అడిగితే మేము హౌస్‌లో పెట్టదలచుకోలేదు మేము autonomous

body అనిచెప్పి సిండికేటులోకూడ తీర్మానించుకున్నారట అందుచేత ఈ ఎమెండ్ మెంట్‌ను ఒక ఉస్మానియా యూనివర్సిటీకేకాదు మూడు యూనివర్సిటీ బిల్లులకు కూడా అని పెట్టినాము అయితే లాటరీ తీయడంలో అది ఏ కారణంచేత రెండింను కూడ విడదీసివేసినారో సవరేటుబిల్లు కింద ఇది మూడింటికి వర్తించునటువంటిది అందుచేత నా అభిప్రాయము ఎడ్మినిస్ట్రేషన్ రిపోర్టు హౌసుకుకూడ పెట్టవలసి యున్నదిగనుక లీవ్ ఆఫ్ ది హౌస్ మెరిట్‌లోకి వెళ్ళకుండ బ్రీఫ్ స్టేటుమెంట్‌గా చెప్పినాను దీని objects విషయము నేను చెప్పను అందుచేత గవర్నమెంటు వారు తప్పకుండ ఈ లీవ్ రెఫ్యూస్ చేయరని నేను అనుకుంటున్నాను గవర్నమెంటు వారు అపోజ్ చేయరని నేను మనవిచేస్తున్నాను

The Minister for Education Sri P V G Raju —Sir, a specific question of amending the Osmania University Act is before us The background is interesting. Sir, and it arises out of a report by the Central Public Accounts Committee in its 42nd Report to Parliament The committee observed that the accounts of the Central Universities should be submitted to Parliament Now, the Comptroller and Auditor-General also has suggested that this principle should be accepted The request is that a similar provision be made in Andhra Pradesh In principle, it is a very good thing We have already addressed the Government of India as to the necessity of having a similar procedure here It is under consideration of Parliament to enact a suitable legislation so that the accounts of the Central Universities may be discussed by the Parliament Similarly, in other neighbouring States also the matter is under consideration Now, at the present juncture, we feel that there is no need to introduce a Bill in Andhra Pradesh in advance of a decision taken either in Delhi or in the neighbouring States So, in principle although I accept that the accounts should be placed be-

before our Legislature, we would like to await further action in the matter by Delhi and also by our neighbouring States

Hon Sri Tenneti Viswanatham has mentioned some thing about Sri Venkateswara University Syndicate, I would not like to make any comment about any opinion by any Syndicate in the State The three Syndicates were requested to express opinion in this matter and broadly speaking, they have said that an Act of this nature would interfere with the autonomy of the Universities But we need not necessarily subscribe to this opinion of the Syndicates as a decision is being taken by Parliament itself and the general pattern is now accepted throughout the country That is, in our neighbouring States also the position is being clarified in such a manner that it is accepted that the accounts and the actions of the Syndicate in terms of various annual accounts of the Universities should be the subject-matter of some discussion and review by the Legislature I see no reason why we should not take objection to the Syndicate's view point that it is not in conformity with the existing Acts After all the existing Universities Acts approach the problem in a certain manner But in future there may be a change and when that change takes place there should be no objection on anybody's part

As the matter is seized by the Government of India and as action is being taken in Parliament and also in the neighbouring States, we are awaiting the position to be clarified It is not only to amend the Osmania University Act but to bring in len the three University Acts in our State

I would request Hon Sri Viswanatham not to press his Motion at this juncture and to await a comprehensive legislation and position that may arise in future.

Thank you, Sir

శ్రీ తెన్నేటి విశ్వనాధం — కేంద్రప్రభుత్వంవారు సెంట్రల్ యూనివర్సిటీస్ విషయంలోను, వైట్ పేపర్ స్టేట్సు వారు వారి రాష్ట్రాలలోని యూనివర్సిటీస్ విషయంలోను ఆలోచిస్తున్నారని చెప్పారు అయితే మన రాష్ట్రప్రభుత్వంవారు ఏ చర్యలు తీసుకొంటున్నదీ చెబితే మాకు అభ్యంతరం ఉండదు మన అభిప్రాయములలో ఏకీభావం ఉన్నదికనుక ఈ విషయం చెప్పవచ్చు

Sri P V G Raju —I think that is implied in my speech I have agreed in principle I only made a suggestion to wait till the whole thing emerges in a certain way So, it is premature now and there is no need at the moment We are ourselves going to do it in the right time.

శ్రీ తెన్నేటి విశ్వనాధం —Time ripeగానే ఉన్నది అభిప్రాయములలో తేడాలేదు మనమందరమూ ఒకటే ఒకే ఉద్దేశ్యంతో ఉన్నాము ఈ విషయం ఏ స్థితిలో ఉన్నదో చెబితే బాగుంటుంది

Sri P V G. Raju Yes, Sir, it is under examination, Sir He may kindly withdraw it

Sri Tenneti Viswanatham · Then, I won't press.

Mr. Deputy Speaker So you are withdrawing it ?

Sri Tenneti Viswanatham · I am not pressing

(The motion was, by leave of the House, withdrawn)

NON-OFFICIAL RESOLUTIONS

Assignment of cultivable wastelands to the landless poor within a period of two years

Sri K Satyanarayana I beg to move

"This Assembly recommends to the Government to assign the cultivable waste lands to the landless poor within a period of two years"

Mr Deputy Speaker. Resolution moved

శ్రీ కె. సత్యనారాయణ —అధ్యక్షా, ఈ తీర్మానాన్ని సభముందు ఉంచడానికి అవకాశం ఇవ్వమని విజ్ఞప్తి చేస్తున్నాను "సేద్యయోగ్యమైన బంజరు భూములను భూమిలేని పేదలకు 2 సంవత్సరముల కాలములోగా కేటాయించవలసిన దిగా విఱుధానసభవారు ప్రభుత్వానికి పిఫారసు చేయుచున్నారు', అనే ఈ తీర్మానము చాల చిన్న తీర్మానము కాని ఆంధ్రదేశంలో ఈ సమస్య చాల ప్రధానమైనది ప్రత్యేకంగా గ్రామీణ ప్రాంతాలలో ఉండేటువంటి పేదప్రజల జీవితాలకు సంబంధించినటువంటి ముఖ్యమైన విషయమని అందరకు తెలిసినటువంటి విషయము మన ఆంధ్రదేశంలో, సంఘంలో అట్టడుగున ఉన్నటువంటి నూటికి 60 మందిగా ఉన్నటువంటి వ్యవసాయకార్మికుల జీవనానికి సంబంధించిన సమస్య ఈ సమస్య వ్యవసాయ కార్మికుల బ్రతుకును, వాళ్ళ ఆర్థిక పరిస్థితిని మెరుగుచేయడానికి ఈ సమస్య చాల ప్రధానమైనదని ప్రభుత్వంవారు నియమించిన లాండ్ రిఫారమ్స్ పేనల్స్, లేక కమ్యూనిటీ ఆండ్ డెవలప్ మెంటు డిపార్టు మెంటుని యమించినటువంటి జయప్రకాశ్ నారాయణ కమిటి, తదితర కమిటీలు ఈ సమస్యయొక్క ప్రాముఖ్యాన్నిగురించి, దానిని ప్రభుత్వం సత్వరమే పరిష్కారముచేయించి, సంఘంలో అట్టడుగున ఉన్నటువంటి అన్యాయాలకు గురిఅవుతున్నటువంటి ఈ వర్గముయొక్క సాధక బాధకాలను మెరుగుఎరచడంలో ఇది ముఖ్యమైనదని చెప్పడం జరిగింది ఈ సమస్యయొక్క ప్రాముఖ్యాన్నిగురించి ఏవిధమైన వివాదములేదని అభిప్రాయపడుతున్నాను ఆంధ్రదేశంలో ఈనాడు ఈ సమస్య ఒకప్రాంతానికి సంబంధించినదో, లేక ఒక జిల్లాకో, రెండు జిల్లాలకు సంబంధించినదో కాదు ఆంధ్రదేశంలో ఉన్న 20 జిల్లాలకు సంబంధించినటువంటి సమస్య గ్రామాలలో లక్షలాది పేదలకు సంబంధించిన సమస్య ఈనాడు ఆంధ్ర తెలంగాణా ప్రాంతములలో మొత్తము 33 లక్షల ఎకరాలకుపైగా బంజరుభూములున్నవని ప్రభుత్వం చెబుతున్నది కాని 1958లో శాసనసభా వేదికనుంచి ఒక ప్రశ్నకు సమాధానము చెబుతూ ఆనాటి రెవిన్యూమంత్రిగా ఉన్నటువంటివారు 48 లక్షల ఎకరాలపైచిలుకు ఉన్నట్లు చెప్పినారు, కాని ఈనాడు నున రెవిన్యూమంత్రిగాఉన్న రామచంద్రా

రెడ్డిగారే 1961వ సంవత్సరంలో 33 లక్షల ఎకరాలభూమి ఉన్నదని చెప్పారు తెలంగాణాప్రాంతములో బంచరాయి, గైరాన్ భూములు, ఆంధ్రప్రాంతములో పోగంబోకు భూములు ఈ భూములలో చేరలేదని మనకు తెలుసు ఇవి కలిపి నప్పుడు 1958లో రెవిన్యూమంత్రిగారుచెప్పినట్లు 48 లక్షల ఎకరాల భూమిఉంటుం దంటే అతిశయోక్తి కాదు, ఎక్కువ ఏమీకాదు ఇంకాసాగుకులాయకు అయినటువంటి విశాలమైనటువంటి బంజరులు, చెట్టు, చేమ లేకుండా ఏరకమైనటువంటి అడవులు లేకుండా, హెచ్చు ఖర్చులు, మరమ్మత్తులు లేనటువంటి అడవి బంజరులు లక్షలాది ఎకరాలు ఉన్నాయి పేదలు అనేక ప్రాంతాలలో సాగుచేస్తూ, అనేక కేసులకు, అన్యాయాలకు, అధికారుల జులుముకు గురి అవుతున్నారు అందువల్ల ఈ సమస్య లక్షలాది పేదప్రజలకు సంబంధించినటువంటి సమస్య 20 జిల్లాలలో ఆంధ్రప్రదేశ్ లోవున్న గ్రామీణప్రాంతాలకు సంబంధించినది 48 లక్షల ఎకరాలు ప్రభుత్వ బంజరులుగాను, అడవిబంజరులుగాను ఉన్న ప్రాంతాలకు సంబంధించిన సమస్య వ్యవసాయికరాష్ట్రమైన మన ఆంధ్రదేశములో, గ్రామీణప్రాంతములో ఉన్నటువంటి రైతాంగమునకు చెందినట్టి ఈ బంజరు భూములపంపిణీ సమస్య చాలా ముఖ్యమైనటువంటిదని మన ఆలోచనలో, మన గమనములో మన దృష్టిలో ఉండాలని మనవి చేస్తున్నాను

ఈ సమస్య, దీని చరిత్ర, దీని మంచి చెడుగు మనకందరికి తెలుసు ఆంధ్ర శాసనసభలో, 1954 సం జూన్‌లో, ఆనాడు బంజరు భూములగురించి ఈలాంటి తీర్మానాన్ని గంజి నాగేశ్వరరావు ప్రవేశపెట్టారు ఈనాడు మన ముఖ్యమంత్రిగా ఉన్నటువంటి సంజీవరెడ్డిగారు, ఆ నాడు ఉప ముఖ్యమంత్రిగా ఉన్నారు. ఆ నాడు శాసనసభలో ఆ తీర్మానం అందరిచేతను, కాంగ్రెసు పక్షముచేతనూ, ఏకగ్రీవంగా ఆమోదించబడింది అది సరియైనదని, న్యాయమైనదని అందరు అంగీకరించారు ఈ బంజరు భూములను పేదలకు ఇవ్వడం అవసరమని, ఇది తక్షణమే చేయవలసిందని ఆనాడు ప్రతిపక్షము వైపునుంచి ప్రతిపాదింపబడిన తీర్మానాన్ని పాలకవర్గమువారు, కాంగ్రెసు పక్షము, అందరుకూడా ఏకగ్రీవంగా ఆమోదించి చేశారు అలాగే తెలంగాణాలో రామకృష్ణరావుగారి మంత్రివర్గముకూడా, ఈ బంజరు భూములు, లావుని భూములు పంపకము విషయంగురించి 14నంబరు circular జారీచేసింది మనము ఈ లావుని భూములసమస్యను ఒక సరిఅయిన పద్ధతిలో, శాశ్వతమైన పరిష్కారానికి సంబంధించిన circularను జారీచేశారు అది, అంతకుముందు ఉన్నటువంటి G O లకు, అంతకుముందు వున్నటువంటి ప్రభుత్వ ఉత్తరువులకుకూడా ముందుకు సాగి గైరాను

భూములు గ్రామంలో నూటికి 10వ వంతు ఉండవలసిన అవసరం లేదు, సాగు చార్లుగా ఉన్నటువంటి పేదలకు అవి పట్టాలు ఇవ్వవలెనని 14 నంబరు circularలో ఉదహరించబడింది ఈ విధంగా ఆంధ్రప్రాంతములోను, తెలంగాణాలోను 1954వ సంవత్సరంలో ఈ బంజరు భూముల సమస్యను పరిష్కారం చేయడానికి, ప్రతిపక్షము వారు, ప్రభుత్వపక్షమువారు అందరూ కలిసి ముందడుగు వేయడం అనేది మంచి విషయం అప్పుడు ప్రజలు తప్పకుండా 1, 2 సంవత్సరాలలోనే ఈ సమస్య పరిష్కారమవుతుంది, మేము కష్టపడి సాగుచేసుకుంటున్నటువంటి భూములకు పట్టాలు దక్కుతాయని ఆంధ్ర, తెలంగాణా ప్రాంతాలలో పేదప్రజలందరు హర్షించారు కాని తరువాత జరిగినది విచారించవలసిన విషయము తొమ్మిది సంవత్సరముల తరువాత, తిరిగి ఈబంజరు భూముల సమస్యనుగురించి ఈ శాసనసభముందు నేను ఈ తీర్మానాన్ని తీసుకురావలసివచ్చినందుకు విచారిస్తున్నాను ఎందువల్లనంటె, ఆ సమస్య ఈ నాటికీ పరిష్కారం కాకుండా, ఆపరిష్కృతంగానే ఉండిపోయింది ఈ సమస్య ఒక గడ్డు సమస్యగా, అనేక చిక్కులకు, కష్టాలకు, తొలగింపులకు, lenathiesకు, రివిన్యూ ఉద్యోగస్థుల లంచాలకు ఇంకా ఇతర అనేక బాధలకు పేద ప్రజలు గురి అవుతున్న పరిస్థితిని మనం చూస్తున్నాము దీనికి కారణము ఏమిటి ? 1954లో రెండు ప్రాంతాలలోను ఏకగ్రీవంగా అన్నిపక్షములవారుకూడా ఈ సమస్యను శాశ్వతంగా పరిష్కారం చేయవలెనని నిశ్చయించినటువంటిది, తిరిగి తొమ్మిది సంవత్సరముల తరువాత ఏ రూపములో ఉన్నది నేటి పరిస్థితికి ఏమి కారణము ? ప్రభుత్వము యొక్క ఏ విధానాలు దీనికి కారణమని స్థూలంగా పరిశీలించవలసిన అవసరం ఉన్నదని మనవిచేస్తున్నాను ఆంధ్రశాసనసభ pass చేసిన తీర్మానానికి అనుగుణంగానే 1954 జూన్ నెల చివరి భాగములో ఆనాడు ఆంధ్రప్రభుత్వము ఒక ఉత్తరవు జారీ చేసింది ఆ ఉత్తరువు అమలు జరగకముందే, మరల ఎన్నికలు రావడం, ఎన్నికల అనంతరం తిరిగి సంజీవరెడ్డిగారు ఉపముఖ్యమంత్రిగా ఉన్నారు కాని, ఏమి జరిగింది ? 1954లో ఆంధ్రశాసనసభ pass చేసిన తీర్మానానికి, ప్రభుత్వము జారీ చేసిన ఉత్తరువులకు భిన్నంగా తిరిగి అనేక ఉత్తరువులు ఒకటితరువాత ఒకటి వచ్చాయి ఆది తమకు తెలియునిది కాదు. ప్రాజెక్టుప్రాంతాలలో ఉండేటటువంటి బంజరుభూములు assignmentకు ఇవ్వకూడదని, ఇవ్వడానికి వీలులేదని 1955లో ఒక G O జారీచేశారు తరువాత పెద్ద అందోళన జరిగి, 1956, 57కు వచ్చేటప్పటికి కొన్ని సవరణలు చేయటం జరిగింది ఆ ఉత్తరువు, ఆ సవరణ ఫలితంగా, ఈనాటికి నిర్మాణమైనటువంటి ప్రాజెక్టులక్రిందగాని, లేక నిర్మాణం అవుతున్న ప్రాజెక్టులక్రిందగాని, లేక investigation పూర్తి అయి, sanction అయినటువంటి

ప్రాజెక్టులక్రింద గాని ఉన్నటువంటి బంజరుభూములను assignmentకు ఇవ్వకూడదని, వాటన్నింటిని నిషేధించడం జరిగింది ఆ విధంగా ఆ ఉత్తరువులకు ఆ తరువాత కొన్ని సవరణలు చేసినప్పటికీ, కొన్ని మార్పులు చేసినప్పటికీ, ఈ సమస్య పరిష్కరించడానికి మాత్రం ఇవికూడా సహాయపడ లేదు ఆంధ్రదేశములో మనము అనేక కొత్తిప్రాజెక్టులను నిర్మించుకొంటున్నాము నాగార్జునసాగర్ లాంటి Multi-Purpose Projectను, తుంగభద్ర high level, low level, వంశధార ఆలాగే తెలంగాణాలో కడియంప్రాజెక్టు, కిన్నెరసాని పోచంపాడు, ఇంకా ఇతర ప్రాజెక్టులు లక్షలకొలది ఖర్చుపెట్టి నిర్మించుకొంటున్నాము అటువంటప్పుడు betterment levy పడేటటువంటి అన్నిప్రాజెక్టులు, అవి draimages కానివ్వండి, minor projects కానివ్వండి, betterment levy క్రింద వచ్చేటటువంటి ఏ ప్రాజెక్టు అయినప్పటికీ, అటువంటి ప్రాజెక్టులక్రింద ఉండే భూములనుకూడా పంపకానికి ఇవ్వకూడదని, వాటి పంపకాలనుంచి మినహాయిస్తున్నటువంటి ఉత్తరువులు pass చేశారు, దీనివలన ఆంధ్రదేశములో పేదలు సాగుచేస్తూన్నటువంటి లక్షలాది ఎకరాలభూమినిపంచడానికిగాని, పట్టాలు ఇవ్వడానికిగాని అవకాశంలేని పరిస్థితి వచ్చింది ఆ G O వల్ల దానిప్రకారం ఈ నాటికి మనకాదినుంచి మినహాయించినటువంటి భూములలో పెద్ద ఖండము, ఎక్కువ భాగము ఈ ప్రాజెక్టుప్రాంతాలలో ఉన్నటువంటి భూమి అని నేను మనవిచేస్తున్నాను అయితే ఈ సందర్భంలో మా అభిప్రాయం ఏమిటో మనవిచేశాము ఇకనుండి ఎప్పుడో projects కొరకు రీసుకొంటామని, వాటినికూడా ఆ భూములనుకూడా ఇదివరకే మినహాయించారు కాని, ఈనాడు నిర్మాణం అయినవి మరి betterment leavy క్రింద వస్తున్న అన్నిటని మూకుమ్మడిగా మినహాయింపుక్రింద చేర్చకుండా, alignments పూర్తిఅయి, కాలవల మార్గాలకు ఏలాటి ఇబ్బందుల్లు లేకుండా ఉన్నటువంటివి ఉన్నాయి ఇప్పుడు నాగార్జునసాగర్ ఉన్నది దానికి కాలవల మార్గాలు ఏమిటో ఆ investigation పూర్తి అయింది ఆలాంటి సందర్భములో, కాలవలక్రింద వచ్చే భూములు పోను, మిగతా భూములను ఇవ్వడంలో ప్రభుత్వము ఆభ్యంతరం పెట్టనక్కరలేదు మరి వాటినికూడా ఎందుకు మినహాయిస్తున్నదో నాకు అర్థం కావడంలేదు అలాగే ఇతర బంజర్లకు market rate ఇదివరకే నిర్ణయించారు 200 రులు, 300 రులు ఈ ప్రకారంగా పనిఉంటే, ఈ ప్రాజెక్టులకన్న కేంద్రప్రభుత్వమునుంచో మరొకరినుంచో అప్పుతెచ్చి కడుతున్నాము కాబట్టి ప్రాజెక్టులక్రిందఉన్న బంజరు భూములను market rateకు ఇవ్వాలని ప్రభుత్వము ఉత్తరువు చేసింది ఆ పద్ధతి ప్రకారమైనా, ఈ రకంగా alignments పూర్తి అయి ప్రాజెక్టు నిర్మాణం పూర్తిఅయి,

మనకు స్పష్టంగా తేలిపోయినటువంటివాటిని ఇవ్వవచ్చును ఉత్తరోత్రా ఎప్పుడో ప్రాజెక్టులు కట్టుకొనే ప్రాంతాలలోని భూములను, వాటిని తరువాత కావలసినప్పుడు తీసుకొనే పరుతుమొద, తాత్కాలికంగా ఇవ్వవచ్చు. అటువంటి వాటికి తాత్కాలికంగా అనుమతిని ఇచ్చి చేసుకొమ్మని చెప్పవచ్చు ముందుకు, కాలవలకుగాని ఇతర సాముదాయక ఆవసరాలకుగాని మనకు అవసరమైతే, అవి తరువాత తీసుకొనేటటువంటి పరితుమొద ఆ భూములు పేదలకు ఇవ్వడంలో అభ్యంతరం ఉండనవసరం లేదు ఈ సమస్య లక్షలాది ఎకరాలకు సంబంధించినటువంటిది. ఈ సమస్య పరిష్కారం కావాలంటే, వెంటనే ప్రాజెక్టు ప్రాంతాలక్రింద ఉన్న ప్రాంతాలకు సంబంధించి, ఉత్తరోత్రా అవికావాలంటే తీసుకొంటామనే పరతుమొద తాత్కాలికమైన అనుమతినిచ్చి, ఈ సమస్య పరిష్కారం చేయవలసిన అవసరం ఉన్నదని మనవి చేస్తున్నాను

ఆలాగే, 1958 సంవత్సరం వచ్చేటప్పటికి 1406, 1407 నంబర్లుగల రెండు G O లు, ప్రభుత్వము జారీచేసింది ఒక G O ఆంధ్రప్రాంతానికి, మరొకటి తెలంగాణా ప్రాంతానికి ఈ రెండు G O లలోను, నిషిద్ధ భూములయొక్క జాబితాను తయారుచేయమని అన్నారు ఈ నిషిద్ధ భూములగురించి, అనేక categories of banjar lands ఈ prohibitory list లో చేర్చడం అనేది చేశారు దీనిలో అన్నిప్రాంతాలలో ఉన్నటువంటి పోరంబోకులను చేర్చారు తెలంగాణాలో ఉన్నటువంటి గైరాను భూములు, ప్రతిగ్రామంలోను ఆయకట్టులో నూటికి పదివంతులు ఉండాలనే నియమం తూ చ తప్పకుండా పాటించాలని, తెలంగాణాలో లక్షలాది ఎకరాలు ఉన్నటువంటి బంజరు భూములు పేదలు ఎంతో కాలముగా సాగుచేస్తున్నటువంటి భూములను ఈవేళ నిషేధిస్తూ, ఆ భూములనుండి తొలగించడానికి వాటిని prohibitory list లోకి చేర్చారు ఈ గైరాను భూములను, ఆలాగే తెలంగాణాలో ఉన్నటువంటి చెరువు పోరంబోకులను, భూగర్భాలను చెరువు లోతట్టులను, అన్నింటినికూడా దాంట్లో చేర్చడం జరిగింది ఈ విధంగా ఇదివరకే సాగుచేసుకొంటూ, అనుభవిస్తూ ఉన్నటువంటి పేదప్రజలు ఆ భూములలో స్థిరంగా ఉండడానికి అవకాశం లేకుండా, అస్థిరమైన పరిస్థితులలో ఉంటూ, ప్రభుత్వ ఉద్యోగస్థులయొక్క దయాదాక్షిణ్యాలపైన ఆధారపడవలసిన పరిస్థితిలోకి వారిని ఈ orders నెట్టివేశాయి తెలంగాణాలో ప్రతిగ్రామాన సాగుచేస్తున్నటువంటి గైరానుభూములు, 50 ఎకరాలు, వంద ఎకరాలు, 300 ఎకరాలు, 400 ఎకరాలు ఈ విధంగా ఉన్నాయి ఈనాడు ఆ భూములన్నీ పశువుల మేత

కొరకు గైరానుగా ఉండాలనే నిబంధన సాగితే, గ్రామీణప్రాంతాలలో ఉండే బీదలస్థితి ఏమిటి ? ఏ రకమైన ఆధారమూ లేకుండా, ఇదైనా మన బ్రతుకు అవుతుందని, కాస్తో కూస్తో ఇది మన జీవితంలో సహాయపడుతుందని ఆశించి కష్టపడి సాగులోకి తీసుకువచ్చినటువంటి భూములను, ఈ వేళ పేదప్రజలకు కాకుండా ఏ వేవో నియమాలు, నిబంధనలు పెట్టి, ఇదివరకు 1954 సంవత్సరంలో రామకృష్ణారావుగారి మంత్రివర్గము జారీచేసిన ఉత్తరువులలో ఒకరకమైనసడలింపులుచేసి, బీదలు అను భావముతో, ఆక్రమణలో ఉన్నటువంటి గైరానుభూమినిమాత్రం పేదలకు ఇవ్వాలని, అనాక్రమణ అయినటువంటి భూమినిమాత్రం గైరాను భూమిగా ఉంచాలని ఆనాడు 14 నంబరు circularలో జారీచేసినదానినికూడా కాదని, ఆ గైరాను భూమినంతటికికూడా పంపకంనుంచి నిషేధించేటటువంటిది న్యాయంకాదని నేను మనవిచేస్తున్నాను అలాగే చెరువుల్లో భూములవిషయం ఉన్నది ఆంధ్రప్రాంతంలో, తెలంగాణా ప్రాంతంలో చెరువుల్లో అనేకవందల ఎకరాల భూమి ఉన్నది నెల్లూరు తాలూకాలో, కొవ్వూరు తాలూకాలో ఈ చెరువు పడకలు ఆయకట్టుదార్లకు ఇబ్బంది లేని పరిస్థితులలో విస్తారంగా ఉన్నవి, పేదలు సాగుచేసుకొని అనుభవిస్తూ దేశంలో అధికోత్పత్తికి సహాయపడుతుంటే చెరువు గర్భాలనుంచి తొలగించాలని ప్రొహిబిటరీ లిస్టులో చేరుస్తున్నారు

(The bell was rung)

Sri P Sundarayya What is the procedure adopted for the non-official day ?

Mr Deputy Speaker The mover of the Resolution will take some time He has taken 20 minutes.

Sri P Sundarayya There are a number of resolutions There is nonecessity to go through all the Resolutions in a day

Mr Deputy Speaker As much as possible, we will cover

Sri P Sundarayya That is not the thing There is no procedure like that One or two resolutions may be taken up Even one resolution may not be completed if it has to go on to the next day and when there are 20 Resolutions

Mr Deputy Speaker The Business Advisory Committee has decided that to-day would be a non-official day and these resolutions are on the Agenda The mover will take half-an-hour and others will take ten minutes

Sri P Sundarayya The question is not half-an-hour or twenty-minutes.

Sri N Sanjeeva Reddy Even if it is an important Resolution, there should be time limit There should be some time limit agreed so that others also will get a chance I agree with the Hon'ble Leader of the Opposition that it should be even taken over to the next non-official day if it is an important Resolution That is what is being done, as far as I know, in Parliament

Mr Deputy Speaker So as to cover some other Resolution we must fix up some time limit

Sri P. Sundarayya To all other people to participate there should be time-limit The mover will have according to the Rules, not less than half-an-hour This you may restrict That is a different matter But that does not mean you have to complete in two or three hours all the Resolutions There is no such time limit unless both sides agree If there are no speakers, then you have to put the Resolution to Vote

Mr Deputy Speaker Let us allow time according to the number of speakers

Sri P Sundaryya That is not the way in which the Assembly proceedings are conducted You do not call speakers on the basis of number The Speaker has to see that many people get an opportunity to speak There may be a number of speakers who would like to speak

Mr Deputy Speaker Let us see the spirit of the speaker

Sri P Sundarayya If the Government agrees then there is no need for the speakers

(Laughter)

శ్రీ కె. సత్యనారాయణ —1409, 1407 జి ఓ లలో నిషిద్ధ భూములసాగుచేసుకొంటున్న అనేక రకాల భూములను చేర్చుటవల్ల పేదలగు సాగుదార్లకుల అనేక కష్టాలకు నష్టాలకు కారణమైనది ఈ రకమైన చెరువు పడకలు, చెరువు గర్భాలలో భూములు ప్రొహిబిటరీ లిస్టులో చేర్చనవసరం లేదు వాటిని సాగుచేసుకొంటున్న పేదలకు ఇవ్వాలని మనవిచేస్తున్నాను

లంకభూములున్నవి ఆంధ్రదేశంలో కృష్ణా గోదావరి లంకభూములు ప్రభుత్వ లెక్కలప్రకారం 36 వేల ఎకరాలున్నది ఉమ్మడి మద్రాసు రాష్ట్రంలో ఆంధ్రలో లంకభూములు 58 వేల ఎకరాలున్నవని చెప్పారు. 1955 తరువాత మూడవవంతు వేలం వేయాలని ఉత్తర్వులు జారిచేశారు పేదల ఆందోళన ఫలితంగా ఒక గ్రామంలో 100 ఎకరాలకు పైబడిన లంకభూములను పంచమని అన్వయిస్తామన్నారు కొంత మార్పు చేశాముకదా, న్యాయమేనని ప్రభుత్వం అభిప్రాయపడవచ్చును కాని ఆంధ్రదేశంలో దానిఫలితం ఏమిటి ? 50 సంవత్సరాలుగా 359 సొసైటీస్ ద్వారా కృష్ణా, ఉభయ గోదావరి, గుంటూరు జిల్లాలలో సాగుచేస్తున్నవారిని తొలగించటానికి ఈ ఆర్డరు కారణమైనది ప్రభుత్వానికి వేలంద్వారా అయిదారు లక్షలు డబ్బు రావచ్చును కాని ప్రభుత్వానికి డబ్బురావడమే ప్రధానమా ? సంఘంలో అట్టడుగునఉన్న పేదలకు సాంఘికన్యాయం చేకూర్చే బాధ్యత ప్రభుత్వానికి ఉన్నదా, లేదా, అని అడుగుతున్నాను ఈనాడు సంక్షేమ రాజ్యమని, డెమాక్రటిక్ సోషలిజమని, అనేక సంస్కరణలు చేస్తూ అనేకకోట్ల రూపాయల ప్రణాళికలు వేస్తున్నారు ఇలాంటి సందర్భంలో సంఘంలో అట్టడుగునఉన్న పేదలను, 50 సంవత్సరాలనుంచి సాగుచేసుకొంటున్న వారిని ఆ భూములనుంచి తొలగించడానికి ఈ ఆర్డరు కారణమైనది 1956-57లో 14వేల ఎకరాలనుంచి వారిని తొలగించి వేలం పాటలు పెట్టితే 1957-58లో 21వేల ఎకరాలనుంచి పేదలను తొలగించి వేలం పెట్టడం జరిగింది ఒక్కసంవత్సరంలో అదనంగా 6వేల ఎకరాలనుంచి పేదలను తొలగించారు సొసైటీస్‌కు లీజుకు ఇచ్చేటప్పుడు అంతకుముందు మూడుసంవత్సరాల

average rental పెట్టి లీజు నిర్ణయిస్తామని చెప్పారు. దానివల్ల ఈనాడు రు 75, 100కు లీజురేటు పెరిగిపోవడం జరిగింది అది ఆచరణలో పేదలకు వినియోగ పడకుండా పోతోంది పేదలు పాటకుపోలేని పరిస్థితి వచ్చింది వారిలో నిరు త్సాహం ఏర్పడింది రు 100/-లు అయితే ఏమి గిట్టుతుందనే నిరుత్సాహ పరిస్థితి వచ్చింది ఆ విధంగా లంకభూములలో ఎక్కువ భాగంనుంచి పేదలను తొలగించ డానికి కారణమైనది ఆ ఆర్డరును రద్దు చేయాలని మనవిచేస్తున్నాను

ఇప్పడు యుద్ధంలో పాల్గొనే జవాన్లకు భూముల రిజర్వేషన్ సమస్య ఉన్నది గత శాసనసభలో చెప్పారు— స్పెషల్ సిబ్బందిని రద్దుచేస్తున్నాము బంజరు భూముల పంపకం 7 లక్షలు అయినది 8 లక్షల ఎకరాలు పంపకం చేయుటకు వీలు కానిభూమి ఉన్నది ఈ 7 లక్షలు రెవెన్యూసిబ్బంది పంచిపెట్టుతుంది అని చెప్పారు గత నవంబరులో 24-11-62న మొత్తం బంజర్లపంపకం ఆపి, జవాన్లకోసం రిజర్వు చేస్తున్నామని చెప్పారు దేశరక్షణకు యుద్ధంలో పాల్గొన్న సైనికులకు భూమి ఇవ్వకూడదనికాదు కాని పేదలతో సైనికులను పోటీపెట్టుట న్యాయంకాదని విజ్ఞప్తి చేస్తున్నాను సంవత్సరాల తరబడి సాగుచేసే భూములనుంచి వారిని తొలగించి జవాన్లకు ఇవ్వవలసిన అవసరం లేదు జవాన్లకు ఇవ్వడానికి వేరే భూమిని రాబట్టడానికి మార్గం ప్రభుత్వానికి లేదా అని అడుగుతున్నాను. నేను ఒకటి సూచిస్తున్నాను. ఈనాడు భూస్వాముల ఆక్రమణలో అనేకవేల ఎకరాలు— ఆంధ్రప్రాంతంలో, తెలంగాణా జిల్లాలలో, రాయలసీమలో ఉన్నది అది భూస్వాములనుంచి స్వాధీనం చేసుకొని జవాన్లకు ఇవ్వవచ్చును వారివద్ద అనేకవేల ఎకరాలు కౌలుకు ఇచ్చిన భూములు ఉన్నవి అవి తీసుకొని సైనికులకు ఇవ్వడంలో ఏ విధమైన అభ్యంతరం లేదు ఆలాగే reserved forests అనేపేరుతో చెట్టుచేమ లేక, సాగులో లేని భూములున్నవి అవి unreserved చేసి సైనికులకు ఇవ్వడం న్యాయం అంతేగాని పేదల పొట్టగొట్టి, భూములనుంచి తొలగించి అవి జవాన్లకు ఇవ్వడం న్యాయంకాదని, అది సైనికులకుకూడ గౌరవం కాదని, సైనికులుకూడ పేదలైన కుటుంబాలలోనే పుట్టిపెరిగి యుద్ధరంగంలో పోరాడుతున్నారని మనవిచేస్తున్నాను అటువంటివారికి భూములు ఇవ్వడానికి వేరే ఉన్నవి. అది కారణంగా తీసుకొని పేదలు చేసుకొంటున్న భూములకు పట్టాలు ఇవ్వకుండా, assignment లేదని చెప్పడం న్యాయంకాదని, ప్రభుత్వం పునరాలోచించి, మొత్తం బంజరు భూముల పంపకాన్ని ఆపుచేసేదిగా తయారైన ఈ ఆర్డరును రద్దుచేయాలని మనవిచేస్తున్నాను ఇది పేదలను అనేక కష్టాలకు గురిచేస్తుంది.

రాజకీయబాధితులసమస్య ఉన్నది. తెలంగాణాప్రాంతంలో లేదనుకుంటాను ఆంధ్రప్రాంతంలో పెద్ద సమస్యగా ఉన్నది రాజకీయ బాధితుడు బీదవాడుగా ఉండి స్వాతంత్ర్యసమరంలో పోరాడినవారికి ఇవ్వకూడదని మా అభిప్రాయం కాదు సాగులోలేనిభూములు, అనాక్రమితభూములు ఇవ్వవచ్చును కాని పేదరికపు పొట్ట గొట్టి, వారు 10, 20 సంవత్సరాలనుంచి కష్టపడి సాగులోకి తెచ్చిన భూములనుంచి తొలగించి రాజకీయబాధితులనేవారికి ఇస్తున్న సంఘటనలున్నవి నేను ఈ సందర్భంలో ఒకటి, రెండు ఉదాహరణలు చెప్పవలసి ఉన్నది కేపల్లె తాలూకా మాల గుంట గ్రామం చాలా వెనుకబడినగ్రామం అక్కడ ప్రధానంగా ఫిషర్‌మెన్ నివసిస్తున్నారు అది సముద్రతీరప్రాంతం 1932వ సంవత్సరం ఉప్పుసత్యాగ్రహం సైమ్‌నుండి, ఆ గ్రామంలోని పేద రైతులు గాంధిజీ కలుగజేసిన చైతన్యంతో ఆ భూములలో ఉప్పు ఉత్పత్తి చేస్తున్నారు 25, 30 సంవత్సరాలనుండి ఆ భూమిలో ఉప్పు ఉత్పత్తి చేస్తున్నారు ఆ ఒక్కగ్రామంలో 50 వేల బస్తాల ఉప్పు ఉత్పత్తి చెస్తున్నారు ఆ ఉప్పుమళ్ళుఉన్న 403 ఎకరాల భూమిని 8 మంది రాజకీయబాధితులకు ఇచ్చారు ఇది న్యాయమా అని అడుగుతున్నాను. బేతంపూడిలో కాలవ పోరంబోకు ఒకటి (330) ఉంది ఆ భూమి పది ఎకరాలు, 20 సంవత్సరాలుగా ఆ భూమిని 25 మంది పేదలు సాగుచేసుకొంటున్నారు 14, 15 సంవత్సరాల బిమెమోస్ వారిపైన బుక్ అయి ఉన్నవి కాని యీనాడు వారిని భూమినుండి తొలగించి ఇద్దరు రాజకీయబాధితులకు — భార్యాభర్తలకు — ఆ పదిఎకరాల భూమి ఇస్తూ ఆర్డర్ జారీచేశారు ఇది న్యాయమా ? యుద్ధరంగంలో పాల్గొన్న సైనికులను గౌరవించాలని, వారికి భూమి ఇవ్వాలని చెబుతున్నారు ఈనాడు కేపల్లె తాలూకాలోమీదుళ్ళపర్ర అనే భూమి ఉంది నిజాంపట్నం ప్రాంతంలో 1950లో 2250 ఎకరాలభూమి ప్రభుత్వం రిజర్వు ఫారెస్టునుండి విడదీసి అన్‌రిజర్వుచేసి, అందులో 750 ఎకరాలు మాజీసైనికులకు, 750 ఎకరాలు రాజకీయ బాధితులకు, 750 ఎకరాలు బీదలకు ఇవ్వాలని ఒక ఆర్డర్ జారీచేశారు ఆ ఆర్డర్ ప్రకారం 1951లో గుంటూరుజిల్లాలో వివిధగ్రామాలనుండి మాజీ సైనికులను సేకరించి — ఎక్స్‌సర్వీస్‌మెన్ లాండ్ కాలనైజేషన్ సొసైటీ పేరుతో 150 మంది మాజీ సైనికులకు ఆ భూములు ఇచ్చారు ఆయా గ్రామాలలోఉన్న మాజీసైనికులు, తమకున్న ఎకరం ఆరఎకరం అమ్ముకొని, ఇళ్ళు వదలిపెట్టి వచ్చి నిజాంపట్నంలో కాలనీ ఏర్పాటు చేసుకొని. నివాసం ఏర్పాటుచేసుకొని, ఆ భూములకు కష్టపడి. చెట్లూ చేమలు, దుప్పలు కొట్టి, బాగుచేసుకొని సాగులోనికి తెచ్చినారు దాదాపు ఒక లక్ష 50 వేలరూలు ఆ 750 ఎకరాల సాగులోకి తేవటానికి ఖర్చుపెట్టారు. ఆనాడు అక్కడ నీటి వస

రులు లేవు అప్పటికి ఏడు సంవత్సరాలైనతర్వాత 1959వ సంవత్సరంలో తిరిగి రీసర్వే చేశామని ఆ సర్వేలో ఆ భూమి 2250 ఎకరాలు లేదని, 750 ఎకరాలు తగ్గిపోయిందని, మొదటి జి ఓ ప్రకారం ఆది మూడవవంతు కాబట్టి, సైనికుల ఆక్రమణలో ఉన్న 750 ఎకరాల భూమిలో 250 ఎకరాలు విడగొట్టాలని 1957వ సంవత్సరంలో ఒక ఉత్తరువు జారీచేశారు "మేము ఆ భూమి ఆక్రమణలో ఏడు సంవత్సరాలనుండి ఉన్నాము ఆ భూమి అనుభవంలో ఉన్నాము, ఆ భూమిపై ఎంతో పెట్టుబడి పెట్టాము వ్యయప్రయాసలకోర్చి, కొంపాగోడు వదలిపెట్టి అక్కడకువచ్చి నివాసం ఏర్పాటుచేసుకొన్నాము, అదే మా కాధారం, కనుక ప్రభుత్వం చేసిన ఉత్తరువు అన్యాయం, మమ్మల్ని భూములనుండి తొలగించడం న్యాయంకాదు" అని వారు ప్రభుత్వానికి 57నుండి విజ్ఞాపనచేశారు, అప్పీలురివిజన్ చేశారు, చివరకు కోర్టులకుకూడ వెళ్ళారు బంజరుభూములు ప్రభుత్వంయొక్క ఇష్టానుసారం చేయవచ్చునని కోర్టులు చెప్పవచ్చును ఆ విధంగా చెప్పిన మాటకూడ నిజము కాని మాజీ సైనికుల కుటుంబాలకు ఇచ్చిన ఆ భూములనుండి వారిని వెళ్ళగొట్టటం న్యాయంకాదు గత నవంబరులో మన ప్రధాని సెక్రూ ఇచ్చిన పిలుపుననుసరించి, ఆ మాజీసైనికుల కుటుంబాలనుండి తిరిగి 32మంది యీనాడు యుద్ధరంగానికి వెళ్ళారు అటువంటి పరిస్థితిలో 64 జనవరి చివరిభాగంలో బాపట్ల తహశీల్దార్ దాదాపు 2వేల బస్తాల ధాన్యం రాలేటటువంటి కప్పలమీద ఉన్నటువంటి ఆ 250 ఎకరాల భూమిని స్వాధీనంచేసుకొని, మాజీసైనికులను ఆ భూములనుండి సాగనంపటం జరిగింది ఇది న్యాయమా అని అడుగుతున్నాను టెక్నికల్‌గా మాకు ఆ అధికారం లేదా, అని ప్రభుత్వం అనవచ్చును ఆది వేరే విషయము, కాని, మానవత్వాన్ని దృష్టిలో పెట్టుకొని చూచినా, వారు దేశరక్షణచేసే మాజీసైనికుల కుటుంబాలని దృష్టిలో పెట్టుకొని చూసినా, పది సంవత్సరాలుగా కష్టపడి సాగుచేస్తున్నటువంటి మాజీసైనిక భూమిని యీనాడు రాజకీయబాధితులకు కేటాయించటం న్యాయమా ? సర్వే సక్రమంగా జరిగిందా ?— అని అడుగుతున్నాను ఆ సర్వే సక్రమంగా అయినది కాదని మనవిచేస్తున్నాను ఈనాడు సర్వేలో కొంత భాగాన్ని మినహాయించి, రాజకీయబాధితులకు మంచి భాగం రావాలనే ఉద్దేశంతో వారు అనేక ప్రయత్నాలుచేసి, వారికున్న ప్రాబల్యంతో ఈ సర్వేనంతా తారుమారుచెసి రీసర్వేచేసి, యీ రకంగా అన్యాయాలు ఆక్రమాలు ప్రజలకుచేయటం జరుగుతున్నది. రాజకీయబాధితుల పేరుతో జరుగుతున్న యీ అన్యాయాన్ని ఆరికట్టాలని కోరుతున్నాను "మేము శివాయి జమాదార్లను తొలగించటం లేదు," అని మంత్రిగారు చెబుతున్నారు. కాని 49 జూన్‌లో ప్రభుత్వం ఒక ఆర్డర్ జారీచేసింది ఆందులో ఉన్నది ఏమిటి ?

"శివాయిజమాదార్లకు మేము ప్రాధాన్యత ఇవ్వవలసిన అవసరం లేదు, శివాయిజమా దార్లహక్కులను మేము గమనించము, వారికి ప్రిఫరెన్షియల్ ట్రీట్ మెంటు ఇవ్వవలసిన అవసరం ఉందని మేము భావించటంలేదు" అని కేటగారికల్ గా, 49 జూన్ లో జి ఒ ప్రభుత్వం జారీచేసింది ఆ జి ఒ ననుసరించి కలెక్టర్స్ సాగుదార్లపేర్లు బి-మెమోస్ ఎవడూ వ్రాయవద్దని చెప్పారు ఆ సంవత్సరం బి-మెమోస్ గుంటూరు జిల్లాలో ఎవరికీ వ్రాయలేదు దానిని ఆసరాగా తీసుకొని "ఆ సంవత్సరం బి-మెమో లేదుకదా, ఆ సంవత్సరం శివాయి జమాదారుకారుకదా కాబట్టి మేము ఆ భూమి ఎసెస్ మెంట్ పొలిటికల్ ప్రిజనర్స్ కు ఇస్తాము" ప్రభుత్వం చెప్పవచ్చును కాని, ఆ నాడు ఉమ్మడి మద్రాసుప్రభుత్వం ఇచ్చిన జి వో లో ఆ విషయాలు లేవా ఆ జి ఒ అనుసరించికదా, కలెక్టర్ ఆ సర్క్యులర్ జారీచేసింది ఆ సర్క్యులర్ అనుసరించే గ్రామోద్యోగులు బి-మెమోలు వ్రాయలేదు, అన్న విషయం ప్రభుత్వా నికి తెలియదా ? కాబట్టి, 49వ సంవత్సరంలో ఆ భూములమీద ఎవరూ లేదని చెప్పేటటువంటిది వాస్తవం కాదని మనవిచేస్తున్నాను గతంలో రాజకీయ బాధితు లకు ఇచ్చింది వదలిపెట్టండి కాని యీనాడు పేదలు ఆ భూములలో ఉన్నారుసి సాగుచేసుకొంటున్నారు, అనుభవిస్తున్నారు 49-50వ సంవత్సరంలో మీరు శివాయి జమాదార్లుకాదనే పేరుతో వారిని భూములనుండి తొలగించి, అవి రాజకీయ బాధితులకిచ్చే ప్రయత్నం ప్రభుత్వం చేయవద్దని కోరుతున్నాను అనాక్రమిత భూములను రాజకీయబాధితులకు ఇవ్వండిగాని, పేదలనుమాత్రం భూములనుండి తొల గించి రాజకీయబాధితులకు ఇవ్వవద్దని కోరుతున్నాను

శ్రీ పి గున్నయ్య —అధ్యక్షా, అతిముఖ్యమైన విషయం మీ దృష్టికి తెస్తున్నాము ఇవాళ నాన్ ఆఫిషియల్ డే- గా ప్రభుత్వం నిర్ణయించింది కాబట్టి; మా తీర్మానం ఒకటి, అపోజిషన్ వారి తీర్మానం ఒకటి తీసుకొంటే బాగుంటుంది ముందు ఐదు తీర్మానాలు అపోజిషన్ వారివే ఉన్నవి మన ఆఫీసులవారు ఆ విధంగా పెట్టారు మా పార్టీవాళ్ళం 180మంది ఉన్నాము తప్పకుండా మా హక్కును రక్షిం చాలి రేపు ఉదయం పేపర్లనిండా అపోజిషన్ వారి పేర్లే ఉంటాయిఅధ్యక్షా

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ —వచ్చిన రిజల్యూషన్స్ అన్నీ బేలట్ వేసి, ఆ బేలట్ లో వచ్చిన వరుసక్రమంప్రకారంగా తీసుకొంటారు ఆఫీసు ఏమీ చేయదు. బేలట్ ఏమో స్టరుగా వస్తే ఆవిధంగా ఇక్కడ ఎజండాలో వస్తుంది

శ్రీ పి గున్నయ్య —ముందు ఇచ్చినవారి రిజల్యూషన్స్ రాకుండా తర్వాతర్వాత ఇచ్చినవారి రిజల్యూషన్స్ మొదట వచ్చాయండి మాకు ఆ అదృష్టం లేదండి

శ్రీ కె. సత్యనారాయణ —ఇంకా అనేక సమస్యలు— ఏజన్సీ ప్రాంతానికి చెందిన సమస్యలు, కొల్లేరు బంజరు సమస్యలు ఉన్నవి అవి మిత్రులు చెబుతారు మనది డెమాక్రటిక్ సోషలిజమ్ అని చెప్పుకొంటున్నాము సాంఘిక న్యాయం కలుగజేయాలనుకుంటున్నాము గ్రామీణప్రాంతంలో అట్టడుగున ఉన్న పేదప్రజలు నూటికి 40 మంది ఉన్నారు. షెడ్యూల్డు కాస్టు, షెడ్యూల్డుట్రయిబ్స్ వారు నూటికి 65 మంది ఉన్నారు వీరి అభివృద్ధి ప్రధానమైనది ఈ బంజరు భూముల సమస్య ఈ సమస్య మనం సక్రమంగా పరిష్కరించటం ద్వారా యీ పేదల బతుకు అభివృద్ధి అవుతుంది, గ్రామీణప్రాంతం కళకళలాడే పరిస్థితి ఏర్పడుతుంది. బీదలకు కాస్త ఆధారం భుక్తి దొరికే పరిస్థితి ఊంటుంది మనం ప్రజాస్వామ్యంలో వారికి అనేక హక్కులు ఇస్తున్నాము వారు తమ హక్కులను ఉపయోగించుకోటానికి ఆస్కారం వస్తుంది మనం రాజకీయ స్వాతంత్ర్యం సాధించుకొన్నాము మనం ఆర్థిక స్వాతంత్ర్యాన్నికూడ సాధించుకొన్నప్పుడే, మన ప్రజలకు ఆర్థిక స్వాతంత్ర్యం వచ్చినపుడే రాజకీయ స్వాతంత్ర్యమును వినియోగించుకోగలరు లక్షలాది గ్రామీణ పేదప్రజలకు సంబంధించిన, వెనుకబడిన ప్రజలకు సంబంధించిన యీ బంజరు భూముల సమస్యను ప్రభుత్వం న్యాయదృష్టితో విశాలదృష్టి తో ఆలోచించాలని కోరుతున్నాను ప్రభుత్వం యీనాడు పేదలకు వ్యతిరేకంగా ఉన్న విధానాలను, జి ఓలను ఉపసంహరించుకొని, న్యాయంగా పేదప్రజలకుఅనుకూలమైనవిధంగా యీబంజరు భూముల సమస్యను పరిష్కరించాలని, యీ తీర్మానాన్ని అంగీకరించి, దీనికి అవసరమైన జి ఓలు జారీచేస్తారని ఆశిస్తున్నాను ఆనాడు ఆంధ్రశాసనసభ ఏకగ్రీవంగా ఇటువంటి తీర్మానాన్ని ఆమోదించి ఏ రకమైన వైఖరి అనుసరించిందో, అదేరకమైన వైఖరి ఇప్పుడు కూడ అనుసరించి, ఇది అందరి పేదలకు సంబంధించిన సమస్యకనుక దీనినికూడ ఈ శాసనసభ ఏకగ్రీవంగా ఆమోదించి యీ సమస్య శాశ్వత పరిష్కారానికి దోహదం ఇస్తారని ఆశిస్తున్నాను. ఈ అవకాశం ఇచ్చినందుకు తమకు అభివందనలు

శ్రీ ఉప్పలమల్యాద్రి — (నూర్యాపేట్) అధ్యక్షా, ఇప్పుడు శాసనసభ ముందు తీసుకువచ్చిన తీర్మానాన్ని నేను హృదయపూర్వకంగా బలపరుస్తున్నాను ప్రభుత్వము ప్రభుత్వపక్షము దీనిని ఏకగ్రీవంగా అంగీకరించి ఈసమస్యను పరిష్క-

రించాలని నేను కోరుతున్నాను ఈ సమస్యను పరిష్కరించినందువల్ల సమాజంలో ఉన్న పేదజనం అట్టడుగున ఉన్న ప్రజానీకానికి తగినన్ని అవకాశాలు కల్పించి అందరితో సమానంగా మానవులుగా జీవించే అవకాశం కల్పించినవారము అవుతాము ఈ సమస్యను తక్షణం పరిష్కరిస్తేనే సోషలిజం, ప్రజాస్వామికం అనేపదములను వాడుతూ సమాన దృష్టితో, ప్రజాస్వామిక ప్రభుత్వం పరిపాలన చేస్తున్నదని చెప్పుకోనే దానికి మనకు అవకాశం లభిస్తుంది అప్పుడు ఆవిధంగా చెప్పుకోవడంలో అర్థం ఉంటుంది ఈ మధ్య జైపూర్‌లో జరిగిన కాంగ్రెస్‌లో నెహ్రూగారు, నందాగారు పేదరికం, అజ్ఞానం అనారోగ్యం లేనటువంటి సమాజాన్ని స్థాపించాలంటే ఆర్థిక సమానత్వం తీసుకురావాలని, వెనుకబడిన ప్రజలకు అవకాశం కల్పించాలని, సోషలిజమునకు యిదేమార్గం యివే పునాది అని వారు ఉపన్యాసాలలో చెప్పారు ప్రతివ్యక్తికి ప్రధానమైన ఆధారం భూమి ఈ భూమివల్లకలిగే స్వల్పమైన అవకాశాన్ని మనం కల్పించకపోయినట్లయితే సమాజంలో వెనుకబడిన కులాలవారు బీదవారు గతంలో ఏతీరుగా ఉన్నారో ఆతీరుగానే ఉండిపోతారు చెప్పినమాటలు చేసే తీర్మానాలు కాగితాల మీదనే ఉండిపోతాయితప్ప ఆచరణలో అమలులోకి రాకుండాపోతుంది గత 16 సంవత్సరాలనుంచి పరిపాలనలో జరిగినట్లుగానే యిక ముందుకూడ జరిగే అవకాశంఉన్నది ఈ తీర్మానాన్ని అంగీకరించకపోయి నట్లయితే అందుచేత కొన్ని సమస్యలను వాటికి ఉన్న importanceను గుర్తించమని నేను కోరుతున్నాను నల్లగొండ జిల్లాలో దాదాపు 50వేల ఎకరాలు బంజరుభూమి ఉన్నది ఈ 50వేల ఎకరాలు పేదప్రజలు హరిజనులు సేద్యం చేసుకొంటున్నారు నైజాము ప్రభుత్వంలో ఈభూమి భూస్వాములనుంచి వచ్చే అవకాశంలేదు కూలి చేసుకుంటూఉంటే సక్రమమైన కూలి రావడంలేదు తాము బ్రతకడానికి అవకాశం లేనటువంటి ఆ పరిస్థితులలో ఈ waste land సాగుకు లాయకీఅయి బంజరుభూమిగా పడి ఉండి, 100 కి 10 ఎకరాలు అనే పేరుతో పెద్దపెద్ద భూఖండాలు ఊరికినే అనవసరంగా ఉండిపోయినాయి ఈ భూమిని వారు దున్నుకొని దానిలో వంట పండించుకొని కనీస ఆధారాన్నైనా తీసుకోవాలి అనే ఉద్దేశ్యంతో హరిజనులు ఈ భూములను సాగుచేసుకోడానికి ప్రయత్నం చేశారు దాదాపు 20, 25 సంవత్సరములనుంచి సేద్యం చేస్తున్నటువంటి భూములు ఉన్నాయి వాటికి యిప్పటివరకు పట్టాలు యివ్వలేదు బూర్గుల రామకృష్ణారావుగారి ప్రభుత్వంఉన్నప్పుడు 1952లో శాసనసభలో యిటువంటి తీర్మానం తేబడింది మేము పట్టాలుయిస్తామని పరిష్కారం చేస్తామని ఆనాడు చెప్పినారు కొన్నిసంవత్సరాల తరువాత లావునీకమిటీలు వేశారు

విచారణ చేయించారు సర్టిఫికెట్లు issue చేయించారు అటువంటి సర్టిఫికెట్లవల్ల పన్నులభారం, తావానులభారం అమలు జరుగుతున్నది దానిని పట్టాలు యివ్వడానికి వీలులేకుండా కొన్ని సందర్భాలలో చేశారు 12, 13 సంవత్సరాలలో 50 వేల ఎకరాలలో కూడా పట్టాలు యిచ్చిన పాపాన పోలేదు ఇప్పటికి యింకా మూడు భాగాలు అపరిష్కృతంగానే ఉండిపోయింది వారిమీద అన్యాయంగా తావానులు వేయడం పెనాల్టీలు వేయడం కప్పలమీద, వరిచేలమీద జప్తులుచేసి ముద్రవేయడం ఫలితాన్ని స్వాధీనం చేసుకోవడం యిది సర్వసామాన్యంగా జరిగి పోతున్నవిషయం ఉదాహరణకు నల్లగొండతాలుకాలో పాలిగౌరారంలో 300 ఎకరాలు తరిభూమి 14, 15 సంవత్సరములనుంచి హరిజనులు సేద్యం చేస్తున్నారు సేద్యం చేస్తున్న భూమికి వారు పెనాల్టీలు శిస్తులు చెల్లిస్తూనే ఉన్నారు కాని ఈభూమికి యింతవరకు పట్టాయివ్వలేదు పట్టాయివ్వకపోగా భూమినుంచి తొలగిపోవలసిందని notice యిచ్చారు ఆవిధంగా నోటీసులు జారీ అవుతున్నాయి నల్లగొండతాలూకాలో చందుపట్లగ్రామం ఉన్నది అది 300 ఎకరాలు 14, 15 సంవత్సరాలనుంచి సేద్యం చేస్తున్నారు మట్టూరు అని ఊరు ఉన్నది అది చందుపట్ల శివారులో ఉన్న ఈ భూములు రెండూకలసి రాఘవరెడ్డి అనే పట్వారి లావుని కమిటీలు యిచ్చిన సర్టిఫికెట్లకు నమూనా ఫారాలు తయారు చేయించి తహసీల్ ముద్ర వేయించి సర్టిఫికెట్ యిప్పించుతాను ప్రతివారు certificateకు 100 రూపాయలు యివ్వమని 100 రు లు వసూలుచేసుకొని దొంగసర్టిఫికెట్లను issue చేయించారు ఆ certificate ఆభూమి సేద్యంచేసే వారిదగ్గర ఉండగానే, ఈభూమినుంచి నీవు ఎందుకు తొలగిపోవో చెప్పుకోవలసిందని ప్రభుత్వంనుంచి number six noticeలు జారీ అయినాయి ఇదేమిటి ? 100రు లు వసూలుచేశారు, certificate మాచేతిలో ఉన్నది, తొలగిపోవలసిందని ప్రభుత్వ ఆర్డరు ఏమిటి అని మంత్రిగారిదగ్గరికు, కలెక్టరు దగ్గరకు representation వెడితే దానిని గురించి ఆలోచిస్తున్నాము విచారణ చేయిస్తున్నామని చెప్పి తాసిల్దారుగారికి కలెక్టరుగారు వ్రాయడం ఆతాసిల్దారుగారు ఏదో పైపైవిచారణ చేయడం, దానిమీద ఏమీ action తీసుకోకపోవడం ఆ భూమి యిప్పటివరకు అపరిష్కృతంగానే ఉండిపోవడం జరిగింది వారిని తొలగించడానికి order త్వరగా వస్తుంది మామిడాల గ్రామంలో మూసి ప్రాజెక్టుక్రింద 11ఎకరాలు తరి భూమి గడ్డం శ్రీరాములురెడ్డిగారి ఆధీనంలో ఉన్నది. గత 4సంవత్సరాలనుంచి అక్కడఉన్న హరిజనులు ప్రయత్నంచేసి ఒకసంవత్సరం సేద్యం చేసుకుంటే రెండవసంవత్సరం సేద్యం చేయకుండా తుపాకులు చూపించి బెదరించి ఆభూమినుంచి

తొలగించి తన కబ్జాతో పెట్టుకున్నాడు ఆ హరిజనులు రెవెన్యూమంత్రిగారి దగ్గరకు representation వచ్చి మొమొరాండం పెడితే యంతవరకు పరిష్కరించకుండా యిప్పుడు దానికి ఒక ప్రయత్నం జరుగుతున్నట్లుగా తెలుస్తున్నది సురేంద్రరెడ్డిగారికి వారి పంచ ఉన్న భూమి ఎక్కడో రాళ్ళల్లో గుట్టల్లో ఉన్నదని దానిని తమ కబ్జాలోనుంచి తీసివేసి దానికి బదులుగా ఈభూమిని యిప్పించవలెనని ప్రయత్నం జరుగుతున్నదని వింటున్నాము ఆది ఎంతవరకు సరైనదో కాని ఈవిధంగా భూస్వాములు ఆక్రమించుకున్న భూములనుంచి తొలగించడానికి order రాదు పేదలు ఆక్రమించుకున్న భూములనుంచి తొలగించడానికి త్వరగా order వస్తుంది ఆలాంటి ఆర్డర్లు యింకా కొన్నిఉన్నాయి 4సంవత్సరాలనుంచి మంత్రిగారి దగ్గర represent చేసినాము సాధ్యంకాలేదు నూర్యాపేట తాలూకాలో నాకు తెలసినంతవరకు అసెంబ్లీలో record తీసుకున్నంతవరకు, దాదాపు ఆయిదువేల ఎకరాల బంజరు భూమి సాగుచేశారు అందులో బంచరాయి ఉన్నది పోరంబోకు ఉన్నది గట్ నంబరు ఉన్నది మొత్తం 5వేల ఎకరాలు దానిలో పోరంబోకులకు గట్ నంబర్లకు పట్టాలు యిస్తామని certificate issue చేసినది రెండువేల ఎకరాలు తప్ప మిగతా మూడువేలఎకరాలు యిప్పటికి వారి కబ్జాలో ఉండి సేద్యం చేయబడుతున్నది దానిని తొలగిస్తామని చెపుతూ ఉన్నారు తొలగిస్తూఉన్నారు, ఆరోనంబరు notice జారీచేశారు కొన్నిటిమీద ముద్రలువేశారు హుస్సేన్ బాద్‌లో చెరువువద్దశాము సేద్యం చేసుకున్నటువంటి బంజరు రైతులుమీద 700 రూపాయలు పెనాల్టీవేస్తే కలెక్టరు దగ్గరకు పెడితే దానికి వారు stay order యిచ్చారు దానిని పరిష్కరించలేదు, మళ్ళీ 400రు లు వసూలు చేశారు అన్నారం అనే గ్రామం ఉన్నది అన్నారంలో చేసుకుంటున్నబంజరుభూమిలో చేసుకోశారు, కప్పవేశారు, వారు ఎన్ని కష్టాలకో ఓర్చుకొని పైరువేసుకున్నారు మోటలు తోలుకొని పంటలు పండించుకున్నారు కప్పలువేసినతరువాత పోలీసులువచ్చి ముద్రవేశారు ఆముద్రవేసిన దానినితీసుకొని గవర్నమెంటులో పోసుకున్నారు అదేవిధంగా పిరికొండగ్రామంలో 5 ఎకరాల బంజరుభూమి ఉన్నది ఆ బంజరుభూమిలో హరిజనులు జొన్నచేలువేసే కబ్జా చేసుకున్నారు Government handover చేసుకున్నట్లుగా declare చేశారు బొలెంల గ్రామంలో 110 ఎకరాల భూమి ఉన్నది గవర్నమెంటు rules ప్రకారం 100 కి 10 ఎకరాలు ఉండాలి ఆపరిమితికన్న ఎక్కువ ఉన్నది. ఆవిధంగా ఎక్కువ ఉన్న బంజరుభూమిని సేద్యం చేసుకుంటున్న వారికి పట్టా యివ్వలేదు సరికదా తొలగించడానికి నోటీసులు జారీ చేశారు. కారవాయి నడుపుతూనే ఉన్నారు పైరబీ నడుస్తూనే ఉన్నది.

అలాగే తిమ్మాపురం అనే గ్రామంలో నూటికి పదిఎకరాలకు పైగా ఆ విధంగా వున్నది అక్కడున్నవారిని తొలగించడానికి కూడా నోటీసులు జారీచేశారు ఈసందర్భంలో అయినాపురం సంఘటనకూడా చెప్పాలి 90ఎకరాల ప్లాటువున్నది అందులో 3 ఎకరాలలో మాత్రమే దుర్గయ్య అనే మాల అతను సేద్యం చేసుకుంటున్నాడు ఆమూడు ఎకరాలలో సెనగచేను వేసుకొని, అక్కడనే ఒకగుడిసె వేసుకుని వుంటున్నాడు అక్కడివారు ప్రభుత్వంద్వారా నోటీసులుయిప్పించి, పైనల్ గా ప్రభుత్వంనుండి ఏరకంగా ఆర్డరువస్తుందోకూడా చూడకుండా ఆగుడిసెను తగులబెట్టి అతన్నికొట్టి, అచేనులలో పశువుల్ని మేపారు ఇదిఎంతన్యాయంగా వున్నదో ఆలోచించండి ఇంక అధికోత్పత్తిని మనం ఏవిధంగా సాధించగలమో ఆలోచించండి ప్రభుత్వం చెప్పేమాటలకు ఆచరణలోజరిగేదానికి ఏవిధమైన సంబంధం వుండడంలేదు. ఈవేదికమీదనుండి బంజరు సమస్యను, హరిజనుల సమస్యను వెంటనే పరిష్కరించవలసిందని 11 సంవత్సరాలుగా చెబుతున్నాం నాతాలూకాలోనున్న 3వేలఎకరాల బంజరుభూములలో సేద్యంలో వున్నదానికి పట్టాలుయివ్వమని రిప్రజెంట్ చేస్తే దాని అతీగతిలేదు దీనిపై యింకొక ఆర్డరుమెంటు తీసుకొచ్చినట్లు విన్నాను. ఆభూములను వారికి యిస్తుంటే అమ్ముకుంటున్నారు అన్నారట అమ్ముకోకపోతే వారేమి చేస్తారు ? అసలు ఎందుకు అమ్ముకుంటున్నారు! అటువంటి పరిస్థితులను ప్రభుత్వం ఎందుకు కల్పించాలి ? వారిపై యిష్టంవచ్చినట్లు తావార్లు, అదనపుశిస్తులు విధిస్తుపోతుంటే ఒకపూటకుకూడా తమ పంటరాకపోతే యింక ఆభూములలోవారేమి చేయాలి ? భూములు ఎక్కువయి, సౌకర్యాలు ఎక్కువఅయి, భోజనం, బట్టవసతులున్న ఎక్కువయిపోయి, వారు మహారాజులై ఇంక యీవెధవ భూమిని ఎవడు సాగుచేస్తాడు అని అమ్ముకుంటున్నారని ప్రభుత్వం అనుకుంటున్నదా ఒక ఉదాహరణ చెబుతాను సూర్యాపేట తాలూకాలోని నరసింహాపురంలో 64 కుటుంబాలవారు—

30 మంది హరిజనులు, 34 మంది ముతరాసులు — బంజరుభూములలో సేద్యం చేసుకుంటూ వుంటే వారందరినీ తొలగించి ఏవిధమైన ఖబ్జాలేని ఎప్పుడూ దున్నని ఎక్స్ సర్వీస్ మెన్ అనేపేరుతో రమణ అనేవారికి దానిని యివ్వడం జరిగింది తాలూకా కాంగ్రెసు, జిల్లాకాంగ్రెసు నాయకులద్వారా దానిని ఆయన పైరవీచేసుకున్నాడు 64 కుటుంబాలను తొలగించి అతనికి యిచ్చారు దాన్ని తెల్లారే అతను అమ్మకున్నట్లు, రికార్డులోకూడా వున్నది ఆవిధంగా డబ్బుపెట్టి, డబ్బుసంపాదించాడు ఇటువంటి పరిస్థితులను ప్రభుత్వమే తయారుచేస్తున్నది కూలీలకు సరియైన కూలిరేటు లేదు. ఇంతవరకు దానిని నిర్ణయించలేదు ఎక్కడయినా ఎక్కువకూలి యివ్వమని

అడిగితే గ్రామంలోని పెద్దరైతులు కలసి నిర్బంధాలు కల్పించి పోషకబాయ్‌కాట్ చేయిస్తున్నారు ఇంక వారివన్ని అమ్ముకొని యింకొకచోటికిపోయి బ్రతకవలసి వస్తున్నది ఈసమస్య పరిష్కరించి మన ఆశయాన్ని నెరవేర్చితే నెరవేర్చండి లేకపోతే ఈసమస్యను ప్రభుత్వం పరిష్కరించలేదని చెప్పండి అప్పుడు ప్రజలు ప్రభుత్వంపై అసహ్యంకలిగి, వారిని తమస్థానంనుండి తొలగించడానికి ప్రయత్నించిలే మాత్రం ప్రభుత్వమే అందుకు బాధ్యత వహించాలి ఇప్పటికైనా ఈసమస్యను పరిష్కరించడానికి పూనుకొవనలసిందిగా ప్రభుత్వాన్ని కోరుతూ, ఈ తీర్మానాన్ని ఏకగ్రీవంగా ఆమోదించవలసిందిగా మనవిచేస్తూ సెలవు తీసుకుంటున్నాను

Mr Deputy Speaker The Hon Member Sri Vavilala Gopalakrishnayya has given notice of an amendment to the resolution Are you (Mr Vavliala Gopalakrishnayya) moving it ?

Sri Vavilala Gopalakrishnayya Yes, Sir I beg to move

"In the Non-official Resolutions No 1 and 2 to be moved by Sri S Vemayya and Sri K Satyanarayana for the word 'two years' substitute the words 'one year' "

Mr. Deputy Speaker —Amendment moved

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య —అధ్యక్షా, ఈ ప్రధానతీర్మానమును పూర్తిగా బలపరుస్తున్నాను దీనిలో 'రెండు సంవత్సరాలు' అన్నారు 'ఒక సంవత్సరం'లోగా చేయాలని నేను సవరణ ప్రతిపాదిస్తున్నాను ఈ బంజరుభూముల సమస్యకు సంబంధించినతీర్మానం ఆంధ్రరాష్ట్రం వచ్చినతరువాత, ప్రకాశంగారుముఖ్యమంత్రిగా, సంజీవరెడ్డిగారు ఉపముఖ్యమంత్రిగా వుండగాశాసనసభలో ఏకగ్రీవంగా ఆమోదించబడినది 2½ ఎకరాలు మాగాణి, 5 ఎకరాల మెట్ట బీదవారికి యివ్వాలని అన్నారు అప్పుడు విశ్వనాధంగారు ఆర్థికమంత్రిగా వున్నారు మొట్ట మొదట ఆంధ్ర అసెంబ్లీలో ఏకగ్రీవంగా ఆమోదింపబడిన తీర్మానం ఏదైనావుంటే అది యిదొక్కటే కాని, అమలులోమాత్రం ప్రభుత్వం దానిసెంత సీరసంగా చూడాలో అంత సీరసంగా చూస్తున్నది. ఆరోజునుండి యీరోజు వరకు వచ్చిన జి. ఓ లను చూస్తే ఒకదానినొకటి తలక్రిందులుచేసేవిధంగా వస్తున్నాయితప్ప మరొకటేమీ

కాదు అరితేగాక, యీలోపల రాజకీయబాధితులను తీసుకువచ్చారు రాజకీయ బాధితులు, నిజంగా రాజకీయాలలో బాధితులుకారువారు— వారికి పొలాలుయిచ్చి నందువల్ల రాజకీయ జీవితం బాధితం అయింది తప్ప యింకేమీకాగు! జైళ్ళకువెళ్ళి జీవిత సర్వస్వం సమర్పించి, కటుంబాలన్నీ ఆహుతయిపోయి, భార్యాభర్తలు క్షయ వ్యాధితో చనిపోయినవారున్నారు వారంతా చనిపోయినారుకాబట్టి వారికి సంబంధించి ఎవరికి యివ్వాలో తెలియక పాపం, దయతలచి వదిలేశారు అందుచేత, రాజకీయబాధితులకు యిస్తున్నామనడం అబద్ధం ఆస్థిఉన్న పెద్దవారికి రాజకీయబాధితులపేర యిస్తున్నారు అలా అనేకమందిపెద్దలు వున్నారు పేర్లు చెబితే బాగుండదు ఒకరు 15 ఎకరాలు తీసుకున్నారు మనశాసనసభలోనే ఆ పెద్దలు వున్నారు పేర్లుచెప్పమంటారా? ఇంకా ఎవరో ఏమిటి ఆ సంజీవరెడ్డగారే ఇంక ఆ భూములను అమ్ముకునే విషయం వుంది అమ్ముకుంటే ఎంతో డబ్బువస్తుంది అయితే వ్యవసాయం చేయడానికి ఎవరూ కాదనరు ఇళ్ళ స్థలాలుగా కొంటారు. శ్రీ అల్లూరి సత్యనారాయణరాజుగారు వుండగా ఒకస్థలం యిచ్చారు అది సేద్యానికికాకుండా, వుట్టి అమ్ముకుంటేనే లక్షరూపాయలు సంపాదించి పెట్టింది పెద్దవారివిషయం చెప్పాను ఇంక చిన్నవారు— పాపం, కోటీశ్వరులు లక్షాధికారులు వున్నారు మొట్టమొదట గుంటూరులో పుతుంబాక శ్రీరాములుగారికి యిచ్చారు మద్ది సుదర్శనంగారికి యిచ్చారు అసలేమీలేనివారికి మాత్రం యింత వరకూ యివ్వలేదు పొలిటికల్ సఫరర్స్‌గా వారింకా సఫర్ అవుతూనే వున్నారు కోర్టులకు వెడుతున్నారు, వారు తిప్పుతున్నారు కనుక, ఆపాలసీకూడా అమలు జరపడంలేదని నేను చెబుతున్నాను 'అయితే బీదప్రజానీకానికి మేము యివ్వడం లేదా?' అని అనవచ్చు వారికి యివ్వడానికిమాత్రం కాగితాలు రావు పెద్ద పైతాంగంమాత్రం వీటన్నిటినీ స్వాధీనపరచుకున్నారు అప్పట్నించి లెక్కవేస్తే లక్ష ఎకరాలు యిచ్చామని అంటున్నారు ఆ జీ ఓ లుచూస్తే మీకు యదార్థం ఏమిటో తెలుస్తుంది శ్రీ సంజీవయ్యగారు ముఖ్యమంత్రిగా వుండగా ఆయన్ను పోయి అడిగాము— 'మీరు వచ్చారు, హరిజనులకేమైనా సహాయం చేస్తే బాగుంటుంది' అని ఆప్పుడాయన ప్రక్కనకూర్చున్నవారిని చూపించి వారిని అడగమన్నారు ఆయన శ్రీ కె వి రంగారెడ్డగారు ముఖ్యమంత్రిగా మీరువుండి ఆయన్ను అడగమంటా చేమిటంటే, 'ఆయనచేతిలో రెవిన్యూశాఖ వున్నది, నన్నేమి చేయమంటారు' అన్నారు అయితే ఈ పిటీషన్‌పై మీరుకూడా సంతకం చేస్తారా అని అడిగాము బీదవారికి యివ్వడానికిమాత్రం అభ్యంతరాలు వస్తున్నాయిఅప్ప పెద్ద భూస్వాములు ప్రక్కనున్న ఖిలాయిజమాభూములన్ను ఆక్రమించుకుంటే అందుకు అభ్యంతరమేమీ వుండడం

లేదు ఇప్పుడుతీసుకొస్తున్న పంచాయతీ యాక్టులో గారయెరాను భూములు, బంజరు భూములు, అవన్నీ పంచాయితీలకు అప్పగించాము అన్నారు ఆవి ఎవరికైనా వారు యిచ్చుకొనడానికి వాళ్ళకు రాబోతున్నది ఎవరు వచ్చినా పెద్దరైతాంగాన్ని కదిల్చే దేమీ లేదు చిన్నవారిని వెళ్ళగొడతారనడంలో అనుమానమేమీ లేదు ఇంక ప్రభుత్వవిధానం ఏమిటికి అయితే సిద్ధాంతాన్ని ఒప్పుకుంటున్నాం అంటున్నారు ఏడు సంవత్సరాలు ఆంధ్రరాష్ట్రం అమలుజరిగినతర్వాతి, 15 సంవత్సరాలు స్వరాజ్యం అమలు జరిగినతర్వాత, 12 సంవత్సరాలు రిపబ్లిక్ అమలుజరిగినతర్వాత, ఏమి జరిగింది అని ఆలోచిస్తే బీదవారికిమాత్రం పొలాలు యివ్వడం జరగలేదని తెలుస్తుంది మన సోషలిజంలోగాని, కాంగ్రెసు పాలసీలోగాని బంజరుభూములన్నిటినీకూడా పేదలకు యివ్వాలని వున్నట్లు ప్రతితడవ రిజల్యూషను వస్తుంది అదిచూచి మాలపల్లెలనుంచి మాదిగపల్లెలనుంచి ప్రజలువచ్చి, కాంగ్రెసుపెద్దలంతా కొత్తగా రిజల్యూషను చేశారు, మాకు ఏమైనా పొలం వస్తుందా అంటారు ఆ కాగితం కొనుక్కొని చూచుకోండి అంతేకాని పొలంమాత్రం రాదని వారికి చెప్పవలసివస్తోంది కాంగ్రెసుపెద్దలు రిజల్యూషను చేస్తారు అమలుచేయడంలో అలసత్వంవుంది ఆ అలసత్వాన్ని అధికారులు ఉపయోగించుకొని లంచగొండితనం ఎక్కువచేస్తున్నారు నంబరు యిస్తే అది తేలదు, కోర్టులకుపోయినా తేలదు ఆంధ్రప్రదేశ్ మొత్తంలో ఎంత బంజరుభూమి వున్నదో చూడాలి యుద్ధరంగంలో వున్న జవానులకు బంజరుభూములిస్తామన్నారు. ఆ జవానుల కుటుంబాలు తిండిలేక బాధలుపడుతున్నారు వారు కాళీ స్థలాలు మమ్ములను చేసుకోనిస్తారా అంటే ఇప్పుడుకాదు జవానులు యుద్ధంనుంచి తిరిగివస్తే యిస్తాము అంటారు వారు తిరిగివచ్చేటప్పటికి యింటివారుంటారో లేదో తెలియదు.

అధ్యక్షులు, రామచంద్రారెడ్డిగారు సభలోలేరు శ్రీమతి సదాలక్ష్మిగారువున్నారు కాని నేను దేవుడు భూములసంగతికాదు మాట్లాడుతున్నది

శ్రీమతి టి. ఎన్ సదాలక్ష్మి —Joint responsibilityవున్నది ఎవరైనా వుండవచ్చు.

శ్రీ ఎం రామగోపాలరెడ్డి —On a point of order సర్ గోపాల కృష్ణయ్యగారు యుద్ధానికిపోయిన సైనికులు తిరిగివస్తారోరారో అంటున్నారు వారంతా ఎం ఎల్ ఏల కంటె ఎక్కువకాలం బ్రతుకుతారు, వారిని అట్లా అన మాడదు

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ —ఇందులో point of order లేదు.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య —వారు తిరిగి రారనికాదు వారు వచ్చేటప్పటికి ఇంట్లోవారు తిండికి లేక పోతారు ఆ జవానులు మేము అక్కడెక్కడో వుంటున్నాము, మా కుటుంబాలు తిండిలేక కష్టపడుతున్నారు కాబట్టియిప్పుడు యిస్తే తినడానికి వుంటుందని చెప్పారు అంతేగాని, యుద్ధానికి వెళ్ళినవారు రారని అనుమానంకాదు దేశం బాగుండాలి, అంతాబాగుండాలి, అంతా చిరంజీవులుగా వుండాలనే నా కోరిక ప్రభుత్వంవారు యీ సమస్యలోవున్న గ్రామజీవితాన్ని అర్థం చేసుకోకుండా వదిలేస్తున్నారు వారుపెట్టిన అప్లికేషనులు ఆలోచించాలని కోరుతున్నాను తెలంగాణాలో రాజకీయ బాధితులులేరని సత్యనారాయణగారన్నారు తెలంగాణాలోకూడ వచ్చారు వారు రాజకీయంగా బాధించేవారుకాని రాజకీయాలలో బాధపడ్డవారుమాత్రం రావడంలేదు బ్రహ్మానందరెడ్డిగారు బంజరు భూములకోసం అప్లయిచేసినట్లు లేదు. నోరున్నవారంతా భూములు తీసుకున్నారు లారీలదెబ్బలు తిన్నవారికుటుంబాలు, క్షయవ్యాధితో చనిపోయినవారి కుటుంబాలు— స్త్రీలు యీనాడు మంచినీళ్ళు మోసి బ్రతకడమా, కూలిపనిచేయడమా, అడుక్కోవడమా— ఏదైనా చేసుకోవలసివస్తోంది ఆటువంటివారికి భూములు ఎందుకు యివ్వలేదు? అసలు రాజకీయబాధితులకు భూములివ్వాలనే వుద్దేశం లేదు రాజకీయబాధ తీర్చడానికి వుండే పతందార్లను సుస్థిరంగా ఊళ్ళలో వుండడానికి భూములిచ్చారు తప్ప యదార్థంగా చనిపోయినవారి కుటుంబాలకు, రాజకీయాలలో బాధలు పడ్డవారికి భూములివ్వడం లేదు. పాలసీవున్నది అమలు జరుపుతారా లేదా? అమలు జరిపితే ఏకగ్రీవంగా ఒప్పుకోవాలి రెండు సంవత్సరాలంటే జరగదు ఆరు నెలల్లో చేస్తాం, డెప్యూటీ కలెక్టరులను వేశాము అంటారు వారిదగ్గరకు వెడితే ఆర్డర్లు రాలేదు అంటారు గుమాస్తాలు లేరంటారు భూములు యింకా యివ్వలేదు .. ఇంతలోనే ఫలానతేదీనుంచి ఆపేశాము అంటారు కృష్ణా గుంటూరు జిల్లాలలో వున్న భూమిని వెంటనే ఎసైన్ చేయాలని ఆర్డర్లు యిచ్చారు 6 నెలల్లో పూర్తిగా యిచ్చేయాలన్నారు మేము నిజమే అనుకున్నాము మా జిల్లా కలెక్టరు దగ్గరకు వెడితే స్టాఫ్ రాలేదు, మమ్ములనేమి చేయమంటారు అన్నారు కృష్ణా జిల్లాలో వేపా గారు కలెక్టరుగావున్నారు అప్పుడు ఆయన శ్రద్ధవహించి భూములకు పెంపారరీ పట్టాలు యిచ్చారు ఇంతట్లోకి ప్రభుత్వంనుంచి మేము ఆ భూమిని అమ్మడలచుకున్నాము కనుక పెంపారరీ పట్టాలు రద్దు అవుతాయి, పర్మనెంటుగా యిస్తే వుంచమన్నారు పెద్ద ఆందోళన జరిగింది మేమంతా డెప్యుటేషను వెళ్ళాము రంగారెడ్డిగారిదగ్గరకు, ముఖ్యమంత్రిగారి దగ్గరకు వెడితే ఇప్పటికి పట్టా యిచ్చినవారికి అవి

పెంపోరరీ అయినా, పర్మనెంటు అయినా వుయ్ విల్ మేక్ ఇట్ పర్మనెంట్ అన్నారు గుంటూరు జిల్లాలో సిబ్బంది లేదు ఇంతవరకు ఏమీ చేయలేదు కనుక, సిబ్బందికూడ అనవసరం, యివ్వము అన్నారు అసలు యివ్వడమా, యివ్వకపోవడమా? కాగితాలలో తప్పులు వ్రాస్తున్నారా, అసలు విధానాలలోలేదా? Where there is a will there is a way మనకో will లేదు, willకూడ లేదు 15 సంవత్సరాల పరిపాలన తరువాత వెల్ ఫేర్ స్టేటులో కో-ఆపరేటివ్ ఫార్మింగ్ విఫలం అయింది ఏమైనా వున్నవారికే ఉపయోగపడుతోందికాని బీద వారికి ఏమీలేదు కాబట్టి, మన ప్రభుత్వం ఒక ప్లాను వేసుకొని ఆ ప్రకారంగా ఒక సంవత్సరంలోగా అందరికీ భూములిచ్చే ఏర్పాటు చేయాలి ఇంగులో రెండు సంవత్సరాలకు బదులు ఒక సంవత్సరం వుండాలని కోరుతున్నాను

(శ్రీ వి వి కృష్ణంరాజు (తుని) —అధ్యక్షా, ఈనాడు యీ సభావేదికమీద మనం బంజరుభూముల సమస్యగురించి చర్చిస్తున్నాము కొరటాల సత్యనారాయణగారు దీనిని ప్రతిపాదించుతూ సుదీర్ఘమైన ఉపన్యాసం చేశారు వర్తమానంలో బంజరుభూముల పంపకం గురించి జరిగే కార్యకలాపాలు అన్నీ చెప్పారు మొట్ట మొదట కాంగ్రెస్ పరిపాలనలోకి రాకపూర్వమే కాంగ్రెసు మానిఫెస్టోలో ప్రధానంగా యీ సమస్యను తీసుకున్నారు ఆనాటినుంచి ఇదే ఆశయంతో, ఆతృతతో యీ కార్యక్రమం జరుగుతోంది మహారాజులను, జమిందారులను, యీనాందారులను, తాలూకాదార్లనుకూడ తొలగించి తుదకు భూ సంస్కరణలు తెచ్చి భూస్వాములనుకూడ లేకుండా చేయడం జరిగింది భూస్వాములకు తక్కువ భూములుండేట్లుచేసి తద్వారా భూమిని సేకరించి భారతదేశంలో పేదప్రజానీకానికి భూమి సరఫరా చేయడంద్వారా వారి ఆర్థిక స్తోమతు నభివృద్ధిచేసే కార్యకలాపాలు జరుగుతున్నాయి దీనివల్ల దేశవ్యాప్తంగా ఆహారపదార్థాలు అధికంగా పండించడంద్వారా ఆహారపదార్థాలకొరతకూడ తీతుందనే ఉద్దేశంతోకూడ మొదటినుంచీ కాంగ్రెసు ప్రభుత్వం ప్రయత్నం చేస్తోంది ఇది కాంగ్రెసు ప్రభుత్వ ఆశయం దేశవ్యాప్తంగా అందరికీ తెలిసిన విషయమే నేను మరొకసారి హెచ్చరిక చేయనక్కరలేదు ప్రభుత్వం పరిపాలనకు వచ్చినతరువాత కాంగ్రెసు మానిఫెస్టోలుగాని, దేశచరిత్రగాని యీ విషయమే చెబుతోంది ఈనాడు భూస్వాములవద్ద వందలాది, వేలాది ఎకరాలు వున్నాయని పునరుద్ఘాటించడం సమంజసం కాదని నా వుద్దేశం భూసంస్కరణలు వచ్చిన తరువాత ఎ క్లాసు భూమి అయితే ఫామిలీ హోల్డింగు 6 ఎకరాలు పెట్టితే 4½ ఫామిలీ

హోల్డింగ్స్ భూస్వామికి వుండాలంటే 27 ఎకరాలు మాత్రమే భూస్వామికి వస్తుంది తక్కువ పంటలు పండే భూములైతే పది ఎకరాలుకూడ ఫామిలీ హోల్డింగ్స్‌వుంటుంది ఇదంతా అయిన తర్వాత భూస్వాములదగ్గర వందలాది, వేలాది ఎకరాలున్నాయనేది ఉత్పన్నం కాదు ప్రభుత్వం బీదప్రజానీకానికి బంజరుభూములను, తదితర భూములను అత్యవసరంగా యివ్వాలనే కార్యక్రమంలో వుంది యీ విషయం అందరికీ తెలుసు ఆంధ్ర 11 జిల్లాలలో సుమారు 30 లక్షల బంజరుభూమి వున్నట్లు ఒక సారి లెక్కలలో తేలింది అప్పుడే 20 లక్షల ఎకరాల భూమిని పేదప్రజానీకానికి సరఫరా చేయడం జరిగింది గత సంవత్సరంలోకూడ ప్రత్యేకనిబ్బందిని వేసి అత్యవసరంగా యీ కార్యకలాపాలను పూర్తిచేయాలనే వుద్దేశంతో చేశారు కాని చైనా అగ్రెషన్‌వల్ల ఏర్పడిన ఎమర్జన్సీ దష్ట్యా లక్షలాది, కోట్లాది ప్రజానీకం తమ కార్యకలాపాలను ఎదురొడ్డి దేశాన్ని పరిరక్షించుటకు పూనుకోవడంవల్ల, మన దేశక్షేమం కోసం సమాజ విశాసంకోసం సైనికులకు, తప్పనిసరిగావారి కుటుంబాలకు ప్రధానంగా వసతి కల్పించాలని బంజరుభూములు ఇవ్వాలని ప్రభుత్వానికున్న వుద్దేశం అన్యాయంకాదని, సమంజసమైనదని దేశంలో ఆందరూ ఆనందిస్తారని నేను మీ ద్వారా ఈ సభావేదికమీద మనవిచేస్తున్నాను ఇప్పుడు జవానులు ఎక్కడో వున్నారు, వారి కుటుంబాలు ఆర్థిక దుస్థితిలో వున్నాయికాబట్టి వెంటనే యివ్వాలని వావిలాల గోపాలకృష్ణయ్యగారు చెప్పారు ఎంతమంది కుటుంబాలు పెట్టారు? ఆ విషయం ప్రభుత్వ పరిశీలనలో ఉందా, లేదా, ప్రభుత్వం ఇవ్వము అని చెప్పారా? ఈ ప్రశ్న వర్తమానంలో ఉత్పన్నం కాదని నా ఉద్దేశం ప్రతి విషయం ప్రభుత్వం చూస్తూనే ఉంది రాజకీయబాధితుల విషయంకూడా వచ్చింది దేశం మూడు వందల సంవత్సరాలుగా విదేశపాలనలో ఉన్నప్పుడు ప్రజలను ఉత్తేజపరచి స్వాతంత్ర్యంకోసం పోరాటం జరుపవలసివచ్చింది ఏ ఆయుధంలేకుండా రవి అస్తమించని బ్రిటిష్ సామ్రాజ్యంతో ఆసేతు హిమాచల పర్యంతం పూజ్యబాపూజీ నాయకత్వం క్రింద అనేక త్యాగాలుజేసి స్వాతంత్ర్యం సంపాదించుకొన్నాము ఈనాటి యుద్ధ సైనికులు వేరు, ఆ నాటి స్వాతంత్ర్య పోరాటంలో పాల్గొన్న యోధుల పరిస్థితులు వేరే మన స్వాతంత్ర్యపోరాటం గొప్పతనం మనం చెప్పడమే కాదు; ప్రపంచం యావత్తు గౌరవిస్తోంది గాంధీజీ మనకు వారసునిగా ప్రసాదించిన నెహ్రూగారిని శాంతిదూతగా అన్ని దేశాలవారు గౌరవిస్తున్నారు అలాంటి పరిస్థితులలో రాజకీయబాధితులకు కోరతగ్గభూమి ఇవ్వడంలో విషయంలో అశ్రద్ధ తెలవడం చాలా విచారించవలసినదే విషయం ఆనాటి కాంగ్రెసు ఉద్యమంలో పాల్గొన్న రాజకీయబాధితు

లకు అందరికీ మట్టిందా అనే సమస్యకూడా వచ్చింది వేలాది కుటుంబాలకు ప్రభుత్వమే గుర్తించి ఇవ్వడం జరిగింది కొన్ని సందర్భాలలో ఇవ్వవలసిన అవసరంవున్నా పని పూర్తికాలేదు అందరికీ తెలిసినవిషయమే ఇదివరకే బంజరు భూములను 20 లక్షల ఎకరాలవరకు ఇచ్చారని మనవిచేశాను అయితే ఒక విషయం, 20 లక్షల ఎకరాలు పుచ్చుకున్న పేదరైతాంగం ఆ భూములపై నేటివరకు వ్యవసాయం సాగిస్తున్నారా, లేక ఎవరికైనా తనఖాలు పెట్టారా, లేక ఇచ్చినభూములను అమ్ముకుని landless poor అని చెప్పుకుంటూ మరల భూములను కోరుతున్నారా అనే విషయంకూడా ఆలోచించవలసి ఉన్నది అటువంటి సందర్భాలు ప్రభుత్వదృష్టికి వస్తున్నమాట నిజం వారికి ఆర్థికస్థోమతు చెకూర్చి దేశంలో ఆహారపదార్థాలను ఎక్కువ ఉత్పత్తి చేయాలనే ఉద్దేశంతో భూములు వారికి పట్టాలు ఇచ్చారుకాని ఇచ్చిన మరునాడే తనఖాపెట్టడానికో అమ్ముకోడానికోకాదు ఇటువంటివి జరుగకుండా ప్రభుత్వం తగుచర్యలు తీసుకోవాలి వారికి ఆర్థికంగా సహాయం కావాలంటే ప్రభుత్వం ఇవ్వవచ్చును ఈరోజునైనా వారికి ఇవ్వము అని ప్రభుత్వం చెప్పలేదు వర్తమానంలో వున్న ఫర్మానా ఏమిటంటే—జవానులకు భూమి ఇవ్వవలసిన పరిస్థితి ఉన్నదికనుక కొంత అందుకు రిజర్వు చేయవలసిన అవసరం ఉంది, కాని ఇంతకుముందుగానే కొన్ని సంవత్సరాలుగా పేదప్రజానీకం భూములను occupy చేసి వ్యవసాయం చేసుకుంటూంటే వారిని వెంటనే కాళీ చేయమని చెప్పలేదు, వారికి పట్టాలు ఇవ్వడంమాత్రం ఇప్పుడు జరుగదు అన్నారు ప్రస్తుతానికి వారు భూమిని సాగుచేసుకుని అనుభవించడానికి ఎట్టి ఆటంకం లేదని అన్నారు అయితే మనం ప్రస్తుతం చర్చించవలసినవిషయం ఒక్కటే ఉంది 1905వ సంవత్సరంలో Land Encroachments Act ఒకటి pass చేసుకున్నాము దానిప్రకారం ఇటువంటి బంజరుభూములపై H D R (Highest dry rate) వేస్తున్నారు 'బి' మెమో పెట్టి ఒకటి రెండు సంవత్సరాలైనతర్వాత H. D R ను doubleగావేసి వసూలుచేస్తున్నారు దీనివల్ల ఆ పేదవారికి చాలా కష్టంగా ఉంటున్నది వారు బంజరుభూములను తీసుకుని దానిపై కొంత ఖర్చుచేసి వ్యవసాయం చేస్తున్నారంటే adjoining rate వేస్తే న్యాయంగా ఉంటుందికాని గ్రామంలోని high rate వేస్తే 14, 15 రూపాయలవరకు పోతుంది ఈ విషయం ప్రభుత్వదృష్టికి మేము తీసుకువచ్చాము, ప్రభుత్వ పరిశీలనలోకూడా ఉన్నది ఇదే ప్రస్తుతం జరుగవలసిన విషయం లక్షలాది ఎకరాలు landless poor పట్టాలులేకుండా సాగుచేస్తున్న విషయం అందరికీ తెలిసినదే వారినుంచి H. D R. ద్వారా ఎక్కువ పుచ్చు

ఉంటున్నారు వారు ఎంతో బాధపడుతున్నారు. వారికి న్యాయం చేకూర్చాలని చెబుతున్నాము చాలా భూములు ప్రాజెక్టు ఏరియాలలో వున్నాయికదా, వాటిని ఇవ్వవచ్చునుకదా అన్నారు. కోట్లకొలది ఖర్చుచేసి ప్రాజెక్టులు నిర్మించుకుంటున్నాము ఎంతో అప్పుచేసి తెస్తేనేకాని ప్రాజెక్టులు కావు ప్రతి సంవత్సరం రెండుకోట్లరూపాయలువరకు వడ్డీ చెల్లించవలసి వస్తోంది అని ముఖ్యమంత్రిగారుకూడా చెప్పారు వీటి అన్నింటిని దృష్టిలో పెట్టుకుని ఏ విధంగా చేయాలనేదే ప్రభుత్వం యోచిస్తున్నదేకాని ప్రజలు సాగుచేయకూడదనికాని ఏవో ధరలుపెట్టి అమ్ముదామనికాని ప్రభుత్వఉద్దేశం కాదు చెరువు గర్భాలవిషయం చెప్పారు నాకు తెలిసినంతవరకు, coastal areasలో జమీందారుల హయాంలోకాని ఇతరచోట్లకాని నదులవల్ల, కొన్నిగడ్డలు వంకలువల్ల నీళ్ళు వస్తూంటాయి అనేక చెరువులుకూడా అక్కడ ఉంటున్నాయి ప్రస్తుతం ఆ చెరువులలో చాలాభాగం silt up అయిపోయివున్నాయి ఏడుసార్లు, పదిసార్లు చెరువు నిండినాకూడా సక్రమంగా ఆయకట్టుకు నీరు సరఫరా కావడంలేదు భూములు మెరకపట్టాలుకాబట్టి అడంతా పట్టాలకు ఇవ్వండి అంటే మనము ఎక్కడికి పోతున్నామో ఆలోచించాలి చెరువుల మేటలు తీయించండి, ఎక్కువనీరు పట్టేట్లు చేయించండి, దిగువఆయకట్టును సస్యాను కూలం చెయించండి అని బ్రహ్మాండంగా ఉద్యమం చేస్తున్నాము మేటలు వేసాయి కాబట్టి పట్టాలకు ఇవ్వాలంటే అనాదిసిద్ధంగా ఆయకట్టుక్రిందవుండే భూములు ఏమవు తాయో పరిశీలించాలని మనవిచేస్తున్నాను ఎవరయితే అభ్యంతరంలేని బంజరు భూములను సాగుచేసుకుంటున్నారో వారిని disturb చేయవద్దు, వారికి పట్టాలు మాత్రం ఇవ్వడం ఇప్పుడు జరుగదు—ఇది ప్రస్తుతవిధానం. మనకు ఎమర్జెన్సీ వచ్చే వరకు చాలామందిగా భూములకు పట్టాలయివ్వడం జరిగింది ప్రత్యేకమైన staff వేసి ఆపని సాగిస్తూ వచ్చారు ఇపుడైనా జవానులు వచ్చేవరకు భూములను ఖాళీగా ఉంచాలనే ఉద్దేశం కాదు Landless poorగా వుండి వ్యవసాయం చేస్తున్న వారు ఇకముందుకూడా వ్యవసాయం చేయడానికి ఎట్టి అభ్యంతరంలేదు వారిని తొలగించాలనే ఉద్దేశంలేదని స్వాభిప్రాయంగా చెబుతున్నాను Land encroachment Act Section 3(2) లో—

Page 74 of the Madras Code - Vol I -

If the land is so occupied and assessment on the area occupied calculated for the same period at the rate imposed on a land of a similar quality in the neighbourhood

or at the highest dry rate or wet rate of the village as the case may be or when no such rates exists, in such manner as may be prescribed in rules or orders under Section 8 provided that payment of assessment under this section shall not confer any right of occupancy

అనంతపురం జిల్లాలో H D R లేదు తూర్పుగోదావరి జిల్లాలో అమలులోవుంది తెలంగాణాలో లేదు అలాంటి తేడాలులేకుండా రైతులపైన సమానమైన శిస్తులువేసి కృషిసాగించాలని ప్రభుత్వాన్ని కోరడము సక్రమమే ఈ landsని occupy చెసిన పేదవారికి ఉపకారము జరుగుతుంది కనుక ఆ విధముగా పదేపదే చెప్పడం జరిగింది కాని వర్తమానకాలములో ఈ పేదలను తొలగించి పెద్దభూస్వాములకు ఇచ్చివేస్తున్నారని ఆందోళన చెసే ఉపన్యాసాలు అక్కరలేదు కాంగ్రెసుపార్టీ manifestoలోని ఆశయము అందరికీ తెలుసు కనుక ఈ విషయాన్ని ప్రభుత్వము ఎప్పుడూ దృష్టిలోపెట్టుకొని ఈ సమస్య పరిష్కారము జరగాలని ఆతృతతో ప్రయత్నము చేస్తున్నదికాబట్టి ఈ motionపైన చర్చజరగడం ఆవసరములేదని తమద్వారా మనవిచేస్తూ శలవుతీసుకొంటున్నాను

శ్రీ జి గోపనయ్య — అధ్యక్షా, బంజరుభూములు తక్షణమే వ్యవసాయ కార్మికులకు పంచాలన్న తీర్మానాన్ని బలపరుస్తున్నాను ఈభూమిని పునర్విభజించాలసేసమస్య ఈనాటిదికాదు. పెరిగేజనాభాకు సరిపడే ఆహారధాన్యాలు అందించడం కోసము, పెరిగే పారిశ్రామికాభివృద్ధికి ముడిసరుకులు ఉత్పత్తిచేయడము కోసము, ఎగుమతులు ఎక్కువచేసుకోడానికి ఇప్పుడున్న భూమి విధానాన్ని మార్చాలని పంచవర్ష ప్రణాళికలో చెప్పబడినది ఇట్లా వ్యవసాయ సంస్కరణలను తీసుకొని రావడమువల్ల వచ్చేభూమిని ఎవరికి ఇవ్వాలనే విషయము చెప్పబడినది బంజర్లు భేదఖలు చేయబడ్డ కాలుదారులకు, భూమిలేని వ్యవసాయ కార్మికులకు పంచాలని, వీరిలో షెడ్యూలు కులాలకు, షెడ్యూలు జాతులకు ప్రాధాన్యము ఇవ్వాలని రెండవపంచవర్ష ప్రణాళికలో చెప్పారు కాంగ్రెసు ప్రభుత్వమువచ్చి 16 సంవత్సరాలు గడచింది ఈ చెప్పిన విషయాలను ఏమైనా అమలు జరిపారా లేదా అనేది అలోచించాలి. మనమందరము మంచి చెప్పవచ్చు ఐక్యముగాఉండాలని, అబద్ధమాడకూడదని, దొంగతనము చేయకూడదని చెప్పవచ్చు ఏదయితే చెబుతున్నారో దానికి వ్యతిరేకముగా ఆచరణలో జరుగుతోంది సోషలిజమ్ స్థాపించబడాలని చెబుతున్నారు. దానికి సరిపోయిన

ప్రాతిపదిక జరుగుతున్నదా ? ఈప్రభుత్వ విధానమువల్ల ధనవంతులు ధనవంతులుగాను, పేదవారు పేదవారుగాను ఆయ్యే ధోరణిలోవున్నదా అనేది పరిశీలించాలి ఇప్పుడున్న విధానమువల్ల వ్యవసాయ కార్మికులకు, అట్టడుగునవున్న హరిజనులకు ఏమిలాభము జరగలేదని మనవి చేస్తున్నాను భూసంస్కరణలను ప్రవేశపెట్టారు ఎవరికీ ఇంత కంటె ఎక్కువభూమి వుండకూడదన్నారు అంటే ఏమైనా భూమి మిగిలినదా ? మాకు తెలియదు మంత్రిగారుసమాధానము చెప్పవలసి వుంటుంది సీలింగు ఆక్ట్ ప్రకారము ఒక్క ఎకరముకూడ మిగలలేదు బేదఖలు చేయబడిన కౌలుదారులకు గాని, వ్యవసాయ కార్మికులకుగాని పంచలేదు అది పోతేపోయింది, ఇక కౌలుదారుల సమస్యవుంది వారురక్షింపబడ్డారా ? ఆంధ్రప్రాంతములలో నూటికి 13గా వున్న కౌలుదారులు బేదఖలు చేయబడ్డారు, ఆక్కడి కౌలుదారులు ఎవ్వరూ రికార్డ్సులో లేరు ఈరకముగా ఈరెండు సమస్యలు తీరిపోయినవి మూడవ సమస్య బంజరు సమస్య వీటిని పంచాలనేది ఈనాటిదికాదు 1942లో Grow More Food Campaign క్రింద ఆంధ్రదేశములో సాగుకులాయకీఅయిన భూమిని ఆక్రమించుకొని సాగుచేసుకొంటున్నారు ఆట్లాగే తెలంగాణాలోకూడ సాగుచేసు కొంటున్నారు ఈరెండువిధాలా సాగులోవున్న భూమిని ఏ రకముగా స్థిరీకరించి ఆసాగుదారులకు ఇవ్వాలనే సమస్యతప్ప మరొకటిలేదు ఇది ఇట్లా ఆలోచనలో వుండగా 1406 జి ఓ వచ్చింది దానిప్రకారము ఏభూమి ఎవరికి ఇవ్వాలనికాదు, ఏభూమి ఎవరికిఇవ్వకూడదనేది దాని ప్రాతిపదిక తుని రాజాగారు చెప్పినట్లు చెరువు లోతట్టుభూములు ఇవ్వకూడదు పోరంబోకులు, డొంకలు, గైరానులు ఇవ్వకూడదు నదికి ఆనకట్ట కడతామని ప్రకటించిన, ప్రకటిస్తామన్న ప్రాంతములోని భూములు ఇవ్వకూడదు అని ఒక పెద్ద జాబితాను తయారుచేశారు ఇక ఇవ్వవలసిన భూములు ఏమిటి ? Assessed waste, non assessed waste మొదలైనవి ఇవ్వాలని చెప్పారు ప్రభుత్వము ఇదివరకు చెప్పిన లెక్కల ప్రకారము 40లక్షల ఎకరాలభూమి వుండాలి కాని ఇప్పుడు చాల తక్కువ చెబుతున్నారు దీర్ఘకాలపు కౌలుకు కొంతమందికి భూమిని ఇచ్చారు పేదవారికి ఇవ్వకుండా 200, 300 ఎకరాలు 40 సంవత్సరాలు 90సంవత్సరాలు కౌలుకు పెద్దభూస్వాములకు ఎందుకు ఇస్తున్నారని అడుగుతున్నాము గుంటూరు జిల్లాలో ఈరకముగా 20వేల ఎకరాలు ఇచ్చారు ? ఆట్లాగే గోదావరి జిల్లాలోను, కృష్ణాజిల్లాలోను దీర్ఘకాలపు కౌలుకు ఎందుకు ఇస్తున్నారు? వారికి తినడానికి తిండి లేదా భూమిలేదా ? ఎందుకు ఇచ్చారు అంటే పేదవారు కొంతమంది సాగుచేసుకోలేక ఆభూములను అమ్ముతున్నారని చెబుతున్నారు అదికూడ ఆ జి ఓ లోనేవుంది

Isolated landsని అమ్మ మన్నారు ఆరకముగా వున్న భూములను అమ్ము కొంటున్నారు కృష్ణాజిల్లాలో కృష్ణాబారేజిక్రింద 20వేల ఎకరాల assessed waste వుంది సాగుకు లాయకీ అయిన భూమిని మాగాణి అయితే 2½ ఎకరాలు మెట్టఅయితే 5ఎకరాలు పేదవారికి ఇవ్వాలని ఆర్డరు జారీచేశారు పంచుతున్న కాలములో ఇంకొక జి ఓ వచ్చింది గవర్నమెంటుకు డబ్బు కావాలికనుక వేలము పెట్టి పంచవచ్చు, ఆపుచేయాలని ఆర్డరు ఇచ్చారు కొంతమంది సాగుచేస్తున్నారు, ఇచ్చిన పట్టాలనుకూడ రద్దుచేశారు ఆభూమిని సాగుచేసుకొంటున్నవారి విషయ మేమిటని మేము ముఖ్యమంత్రిగారి వద్దకు, రెవెన్యూమంత్రిగారి వద్దకు deputation వెడితే వేలము పెట్టమన్నమాట నిజమే కాని వేలముపెట్టకుండా stay order ఇస్తాము అని చెప్పారు ఏమిచేస్తారో ఇంతవరకు తెలుపబడలేదు చెరువు గర్భాలు గురించి తునిరాజాగారు చెప్పారు నీటిలోను, అందని నీరువున్న చెరువు లోతట్టు భూములను వూడ్చుకొంటారు కనుక అవి ఇవ్వమని అడగడములేదు వూర్వం ఇరిగేషన్ చెరువులుగావుండి ఇప్పుడు పనికిరానివి చాలావున్నవి రెవెన్యూ లెక్కలలో irrigated tanks గానే వుంటాయి భూమితో సమానముగా చదునుగా వుంటాయి అటువంటి చెరువు లోతట్టుభూములను పేదవారికి ఇవ్వాలని కోరుతున్నాము నెల్లూరు జిల్లాలోని నెల్లూరు తాలూకాలో ఇటువంటి చెరువులున్నవి, ఇదివరకు పెన్నానది ఆనకట్ట కట్టకపూర్వము ఆచెరువులద్వారా సాగుచేసుకొంటూ వుండేవారు ఇప్పుడు ఆనకట్ట కట్టారు ఈచెరువులన్నీ వృధాగా పడివున్నవి ఆ చెరువు భూములనుఇవ్వాలని అంటే ఆచెరువులలోకి నీరుపెట్టుకొని రిజర్వాయరుగా ఉపయోగించుకొంటాము ఎవ్వరికీ ఇవ్వకూడదని అంటున్నారు అటువంటి పనికిరాని చెరువు గర్భాలను పేదవారికి ఇవ్వాలని మనవి చేస్తున్నాను ఏజన్సీప్రాంతాలలో పోడుకొట్టి గిరిజనులు, గోండులు, సవరులు భూమిని సాగుచేసుకొంటున్నారు అవి గవర్నమెంటు క్లాసిఫికేషన్‌లో 2-A భూములనివుంది వాటికికూడ పట్టాలు ఇవ్వడములేదు సహకారవ్యవసాయము అని చాలచోట్ల అంటున్నారు ఎట్లా సాగుచేసుకొంటున్నారంటే భూములుకలిగివున్న వారు, ఎడ్లు కలిగివున్నవారుకలిసి ఉమ్మడిగా సాగుచేసుకొని పెట్టుబడి తీసివేసి మిగిలినది సమానముగా పంచుకొంటున్నారు ఇటువంటి భూములకుకూడా ఈరోజువరకు పట్టాలు ఇవ్వకుండా అనేకరకాల ఇబ్బందులు పెడుతున్నారు పోడుకొట్టి సాగుచేసినతరువాత ఇంకో ప్రాంతంనుంచి వచ్చి కొనుక్కొంటున్నారు అట్లా కొనుక్కోకూడదని, అమ్మకూడదని నిషేధం వుంది అయినా దానిని అమలు జరపటం లేదు వారికి ఎలాంటి రక్షణ కలగటం లేదు అంతేకాదు, తెలంగాణాలో గ్రామంలో వున్న భూమిలో నూటికి పదివంతుల భూమి పశుగ్రాసంకొరకు మినహాయించాలని

అన్నారు మేమునెచెప్పేది పశువులకు మేతవేసే మనిషికి ముందు తిండిలేనప్పుడు ముందుగా మనిషిసంగతి ఆలోచించాలని సాగుచేసుకొంటున్న పేదవారినుండి పది పర్సంటు పేరుతో ఆంధ్రలోవున్న లాండ్ ఎన్కోచ్‌మెంట్ యాక్టు తీసుకువచ్చి అమలుజరుపుతున్నారు 1957 సంవత్సరంకు పూర్వం సైరానుభూములను ఆక్రమించుకొన్నవారికి పట్టాలు ఇవ్వాలని తెలంగాణాయాక్టులో వుంది ఈనాడు దానిని రద్దుచేసి ఎది పర్సంటు భూమి మినహాయించాలన్న పేరుతో ఆ భూమినుండి వారిని తొలగిస్తున్నారు అలాకాకుండా ఆ భూములకు వారిపేర పట్టాలు ఇవ్వాలని నేను కోరుతున్నాను

కోఆపరేటివ్ ఫార్మింగ్ పెడుతున్నాము, దానికి 250 ఎకరాలను కేటాయించామని చెబుతున్నారు ఆవిధంగా ఇప్పుడుచేస్తున్నదానినిబట్టి చూస్తుంటే అది ఫైల్ అయినట్లు తెలుస్తున్నది అందువల్ల మేము చెప్పేది ఏమిటంటే ఒక్కొక్కవ్యక్తికి రెండున్నర ఎకరాల చొప్పున ఇచ్చి వారందరినూ సహకారంలో పెడుతూ ఆ రెండున్నర ఎకరాలను నువ్వు సాగుచేసుకో అనిచెప్పి కొంత పెట్టుబడి పెడితే వారు భూమిని అభివృద్ధిలోనికి తీసుకువస్తారుకాని ఏదో అందరిని కలిపి కామన్‌గా పెట్టటంవల్ల మంచి ఫలితాలు కల్గవని మనవిచెస్తున్నాను వారికి భూములుఇస్తుంటే వారు అమ్ముకొంటున్నారని మంత్రిగారు చెబుతున్నారు పొలిటికల్ సఫరర్స్‌కుకూడ అమ్ముకోకూడదని చెప్పి పట్టాలు ఇచ్చారు కాని తరువాత అమ్ముకోవచ్చని ఇంకో జి వో ఇచ్చారు. వారువుండే ప్రాంతానికి 20, 30 మైళ్ళదూరంలో వారికిచ్చిన బంజరుభూములుండటంవల్ల వారు యాబ్సెంట్ లాండ్ లార్డ్‌గావుంటూ వుండటంవల్ల వారుతమకిచ్చిన భూములనుఅమ్ముకొంటున్నారు పేదవారు అమ్ముకొంటున్నారంటే దానికి అనేక కారణాలు వున్నాయి అతనికి స్వంతభూమి లేదుకనుక అతనికి తక్కావి లోన్ ఇవ్వరు అతనికి స్వంతభూమి లేదుకనుక కో-ఆపరేటివ్ సొసైటీనుండి లోన్ రాదు. అతనికి స్వంత భూమి లేదుకనుక బావి సబ్సిడీకిగాను ఇచ్చే 750 రూపాయలు ఇవ్వరు ఆతనికి స్వంతభూమి లేదు కనుక భూస్వామి అప్పు ఇవ్వడు ఈ విధంగా అనేకవిధాల అష్ట దిగ్బంధనచేసి నువ్వు అమ్ముకొంటేకాని వీలులేదు అనే పరిస్థితి వారికి కలుగచేస్తున్నారు వారు కూలి చేసుకోవాలన్నా తక్కువకూలీ దొరుకుతుంది డబ్బు తెచ్చుకోవాలంటే న్యాయమైన మార్కెటు రేటుకంటె రెండు మూడు బస్తాలు తక్కువ ఇస్తూ రూపాయలకు రూపాయలు వడ్డీ వ్రాయించుకొంటూ వారి భూములను కొంటున్నారు ఇటువంటి పరిస్థితులను మార్చవలసిన అవసరం వుంది. వ్యవసాయం చేసుకొంటున్న పేదవారిని బేదఖలు చేయకుండా చూసి, వారిపేర వెంటనే పట్టాలు ఇవ్వాలని కోరుతున్నాను గోదావరి కృష్ణ లంకలను మూడోవంతు పాట పెట్టకుండా

తగ్గించాలని మనవిచేస్తున్నాను. రాయలసీమ ప్రాంతంలో భూములకు పట్టాలు ఇచ్చారు అక్కడ విస్తారంగా భూములు వుండటంవల్ల 20, 30 ఎకరాలు వున్న భూస్వాములే ఆక్రమించుకొన్న భూములకు పేదవారిపేర పట్టాలు ఇచ్చారు పేద వారు తమ భూమిలోకి వెళ్ళాలంటే భూస్వామి అడుగుపెట్టనివ్వటంలేదు భూస్వామిని ఆ భూమినుండి ఖాళీచేయించి పట్టాపేర ప్రవాసిన పేదవారికి ఆ భూమి దక్కేటట్లు చర్యలు తీసుకోవాలి సిపాయిలకు భూములు ఇవ్వటానికి మేము వ్యతిరేకం కాదు వారికి తప్పకుండా భూములు ఇవ్వవలసిందే వారిలో ఎక్కువమంది పేద వారే ఆంధ్రలో లెక్కలు చూసుకొంటే 6 లక్షల ఎకరాల బంజరును భూస్వాములు ఆక్రమణ చేసుకొన్నారు ఆ భూములను విడగొట్టి పేదవారికి, సిపాయిలకు రెండున్నర ఎకరాల మాగాణి అయిదు ఎకరాల మెట్ట ఇచ్చే విధానాన్ని అంగీకరిస్తూ ప్రభుత్వం ఈ తీర్మానాన్ని అంగీకరించాలని సెలవు తీసికొంటున్నాను

శ్రీ వై. పెద్దయ్య (దేవరకొండ) —అధ్యక్షా, బంజరుభూముల సమస్య వచ్చినప్పుడు ప్రభుత్వం కరవమైన చర్యలు పేదవారిపై తీసుకొంటున్నదని నేను చెబుతున్నాను గ్రామాలలో బంజరుభూములను ఇచ్చేటప్పుడు పటేల్ పట్వారి ఒకరుదున్నుకొంటుంటే మరొకరి పేరుమీద పట్టాలు ఇవ్వటం జరుగుతున్నది ఈ విషయాలగురించి అనేకసార్లు ప్రభుత్వానికి మెమొరాండములు ఇవ్వటం జరిగింది కలెక్టర్లద్వారా, తహశీల్దార్లద్వారా దాదాపు 15 సంవత్సరాలనుండి ప్రభుత్వదృష్టికి తీసుకురావటం జరుగుతున్నది కాని ఇంతవరకు ప్రభుత్వం ఈ సమస్య పరిష్కారం కాకుండా మనముందు ఇట్లాగే వుంది రెండు మూడు సంవత్సరాలక్రితం లావోని కమిటీని వేశారు గిర్దావర్లు, తహసిల్దార్లు, దానికి సంబంధించిన డిపార్టుమెంటువారు గ్రామాలలో తిరిగి భూస్వాముల భూములకు ప్రక్కనున్న భూములను పేదవారు సాగు చేసుకొంటున్నా వారిపేర్లను మార్పించి భూస్వాముల పేర పట్టాలు చేసిన సంఘటనలు అనేకం వున్నాయి వేలకొలది ఎకరాలను పంచామని ప్రభుత్వం చెబుతున్నది పంచినమాట వాస్తవమే కాని ఎవరికి పంచాలో వారికి పంచకుండా భూస్వాములకే ఇవ్వటం జరిగింది ఆ భూములను దున్నుకొనే పేదవారికి, హరిజనులకు, లంబాడీలకు పట్టాలు కాలేదు ఆ గ్రామంలోని పట్వారి మనుమడి పేరనో, భూస్వామి మునిమనుమడి పేరనో పట్టాలు అయ్యాయి. ప్రభుత్వం విచారణచేయిస్తే మేము రుజువు చేయగలము లావోని కమిటీ ఈ సమస్యను పరిష్కరించలేదు అందువల్ల లావోని కమిటీని గుర్తించక మళ్ళీ ఇంకో స్పెషల్ కమిటీనివేసి పేదవారికి ఎంతమందికి ఎంత భూమి పట్టా అయిందీ, భూస్వాముల పేర ఎంత భూమి పట్టా అయిందీ విచారణ చేయించాలని కోరుతూన్నాను.

ఇక, పేదవారు ఖారీజ్ ఖాతాలు, పోరంబోకులు సాగుచేసుకొంటూ శిస్తు కట్టి నప్పుడు ఫలానా నెంబర్‌గల భూమిని సాగుచేసుకొంటున్నాడు కనుక దానికి కట్టిన శిస్తు అని రసీదు ఇవ్వటం లేదు వారికి భూమిమీద తాబీదు వున్నట్లుకూడా వ్రాసి ఇవ్వరు అందువల్ల వారికి తమభూమి ఎప్పుడు తమదికాకుండా పోతుందోననే భయంతో వుంటున్నారు ఈమధ్య దేవరకొండ తాలూకాలోని దెండిగుండ్లపల్లి గ్రామస్థులు, అచ్చంపల్లి తాలూకాకు సంబంధించినవారు, కల్వకుర్తి తాలూకాకు సంబంధించినవారు 300 ఎకరాల చెరువు లోతట్టు భూమిని దున్నుకొంటున్నారు ఆ పటేలు పట్వారీలు ఒక్కొక్కరి దగ్గిఱ 35 రూపాయలు వసూలుచేసి యీడు రూపాయల ఇసాబు చేశారు ఒకరిదగ్గఱ పది రూపాయలు వసూలుచేసి పది నయా పైసల ఇసాబు చేశారు ఇలాంటి రసీదులన్నీ సేకరించి దేవరకొండ తహశీల్‌దారు దృష్టికి తీసుకువస్తే ఆ రశీదులను తీసుకొని, వారిని కేవలం suspend చేశారు కాని డబ్బు వాపసు ఇప్పించడంగాని స్థిరమైన తాఖీదు ఉంచడంగాని చేయించలేదు పటేలు పట్వారీలను ఒక గ్రామములో suspend చేసి మరో గ్రామములో వారిచేత పని తీసుకుంటున్నారు పోయిన వేసంగిలో పంట పండకపోతే ఆ భూములకు శిస్తు మాఫీ ఇచ్చారు అధ్యక్షా- పంట పోయిందని రైతులు దరఖాస్తులు పెట్టుకుంటే ప్రభుత్వం శిస్తు మాఫీ ఇచ్చినప్పటికి రైతులవద్ద ఆశిస్తును వసూలుచేశారు ఇది కూడా Tahsildar దృష్టికి తీసుకవస్తే వారు డబ్బు వాపసు ఇప్పించడానికి ఏమి చర్యలూ తీసుకొనలేదు

అధ్యక్షా! భూములులేని పేదవారు గ్రామాలలో చాలా బాధపడుతున్నారు ఈ విషయం మీ దృష్టికి అనేకసార్లు తీసుకువచ్చినా ఏమి చర్య తీసుకొనబడలేదు పట్టాలు ఇచ్చామంటారు ఎక్కడ ఇచ్చారు? ప్రాజక్టురూల్స్ ప్రకారం చాలా మంది ఎకరానికి రు 30/-ల చొప్పున డబ్బు దాఖలుచేశారు వాటి రసీదులుకూడా ఉన్నాయి Minister గారు దిండికి వచ్చినప్పుడు, ఆ రసీదులను, రైతులను అక్కడికి తీసుకపోతే, నల్లగొండ కలక్టరుగారు మిర్యాలగూడ డిప్యూటీ కలక్టరుగారు, ఆ బాధ్యత మాకు వుంది ఈ చిన్న సమస్యను మినిస్టరుగారిదృష్టికి తీసుకపోవద్దన్నారు డబ్బు దాఖలుచేసి దాదాపు అయిదారు ఏండ్లు అయినా పట్టాలు మాత్రం కాలేదు- రైతులపేర్లు మా దగ్గఱ వున్నాయి- దొనెలపల్లి, చొకలపురం, చెరుకపల్లి, గొరారం మొదలగు ఇలాంటిగ్రామాలు దిండి area క్రింద వున్నాయి అక్కడి రైతులు డబ్బు దాఖలుచేసి దాదాపు అయిదు సంవత్సరాలు అయినా పట్టాలు కాకుండా పోవడం, ఇంతలో ఏదో సరిహద్దు తగాదా వచ్చిందని జవాన్లకు ఇవ్వాలని

ఆర్డరు వచ్చేసరికి ఆ భూములనుండి బేదఖలు చేయడానికి భూస్వాములు పూనుకుంటున్నారు దీని విషయంలో చర్య తీసుకోవలసిందిగా మీ దృష్టికి తీసుకవస్తున్నాను భీమనపల్లి గ్రామం వుంది అక్కడ హరిజనులు భూములను దున్నుకుంటున్నారు అక్కడవుండే పోలీసుపటేలు పట్వారీలు గొత్తెలను, మేకలను గొల్లవారివద్ద లంచం తీసుకొని, వారిని బేదఖలు చేయాలనే ఉద్దేశ్యంతో దేవరకొండ తహసిల్ చుట్టూ త్రిప్పుతూ చాలా బాధలు పెడుతున్నారు ఆ విషయాలు తహసిల్ దారు దృష్టికి తీసుకవస్తే ఏమన్నారంటే G O వుంది, పోలీసులకు వ్రాస్తాను ఆ భూమి మీదికి పోకుండా చేస్తాను అన్నారు

అదేప్రకారం దోనేవల్లి పల్లిగ్రామం వుంది దిండి ప్రాజెక్టుక్రిందవున్న మనూరను పేదలు దున్నుకుంటున్నారు జంగ్లాతువారు, వారు పండించిన 9 పుట్ల పంటను జప్తు చేసుకున్నారు వాసుదేవరావు అనే జమిందారు వున్నాడు ఆయనకు 40 ఎకరాల భూమి వుంది జంగ్లాతువారువచ్చినప్పుడు పోరంబోకు భూమి అని చెబుతాడు రెవిన్యూవారికి మనూరా అని చెబుతాడు అలాంటివారిమీద ఎవరూ చర్య తీసుకోరు పేదప్రజలు మనూరా దున్నుకుంటుంటే వారి ధాన్యాన్ని జప్తుచేసుకుంటే పోలీసు పటేలు కొనేసినాడు ఇలాంటి విషయాలపై చర్య తీసుకోలేదు ఇక బంజరు భూములసమస్య– పేదవారు 25 ఏండ్లుగా, నిజాం కాలమునుండి దున్నుకుంటున్నారు వారిని కనికరించి, వారికి భూములు ఇచ్చామని ధైర్యం కలుగ చేసుకోవలసినదిగా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాను

శ్రీ ఎ వాసుదేవరావు —అధ్యక్షా, చాలా ప్రధానమైన సమస్యపైన ఈ సభముందు చర్చ జరుగుతుంది చర్చలధోరణి చూస్తూవుంటే అసలు ఈ బంజరు భూములను, ప్రభుత్వ ఆధీనములో ఉన్నటువంటి భూములను పేదవారికి ఇచ్చి, వారి స్థితిగతులను మెరుగుపరచాలనే ఉద్దేశ్యం, శ్రద్ధ ప్రభుత్వానికి ఏ మాత్రం లేనట్లుగా చేసే విమర్శలు చాలా అన్యాయంగా కనబడుతున్నాయి ఇప్పటికి, ఈ 15 సంవత్సరాలకాలంలో ప్రభుత్వ ఆధీనములో ఉన్నటువంటి భూములను, ఇంతవరకు సభముందు జరిగిన చర్చలదృష్ట్యా, ప్రశ్నోత్తరాల సమయములో వచ్చిన జవాబులను ఆధారము చేసుకున్నట్లయితే కొన్ని వేల, లక్షల ఎకరాల భూమి పంపిణి జరిగిన విషయం మనందరికి తెలిసినదే అయితే ఇప్పటికి ఈ బంజరు భూముల సమస్య పరిష్కారం కాలేదనే ఆందోళన అసలు ఎందుకు జరుగుతుంది ఈ ఆందోళనయొక్క ముఖ్యమైన కార్యక్రమం ఏమిటి? అంటే ఈ బంజరు భూముల సమస్యను కేవలం భూములులేని పేదవారికి సహాయం చేసే ఉద్దేశ్యం ప్రధానంగా పెట్టుకొని రాజకీయాలతో సంబంధం లేకుండా ఆ సమస్యయొక్క ప్రాధాన్యతను గుర్తించి దానికి పరి

స్కారం చేయడానికి అందరూ పూనుకోవలసిన అవసరం వుందనే ఉద్దేశ్యం కాకుండా దానిలో ఎక్కువగా రాజకీయప్రయోజనాలు కలసివున్నాయేమో అని అనుమాన పడవలసివస్తుంది తెలంగాణాకు సంబంధించినంతవరకు ఈ బంజరుభూముల వ్యవహారాన్ని పూర్వపు హైదరాబాదు ప్రభుత్వం చాలావరకు పరిష్కారం చేసింది బంజరు భూములను పేదవారికి పంచి ఇవ్వడానికి వారికి పట్టాలు ఇచ్చేదానికి ప్రతి తాలూకా స్థాయిలో 'లావూని కమిటీలను' ఏర్పరచారు ఆ 'లావూని కమిటిలు' Inspection చేసి ఆ భూములను న్యాయంగా ఎవరైతే పేదవారు ఆక్రమించుకొని ఉన్నారో, వారికి పట్టాలు ఇవ్వాలని సిఫారసు చేశారు ఆ సిఫారసుల మేరకు చాలా మందికి పట్టాలుకూడా ఇవ్వడం జరిగింది తెలంగాణాలో ప్రతి గ్రామములోను బంచరాయి భూములున్నాయి ప్రభుత్వ ఆధీనంలోఉన్న పోరంబోకులు న్నాయి ఈ పోరంబోకు భూములకు పట్టాలు ఇవ్వకుండా ఉన్నవి చాలా తక్కువ అని నా ఉద్దేశ్యం బంచరాయి భూములకు సంబంధించినంత వరకు, ఇవి గ్రామాలలో ఉండేటటువంటి మనము ఏదైతే పేదవారికోసం భూములుకావాలనిచెబుతున్నామో-పేదవారందరికీ సంబంధించినవని మనవిచేస్తున్నాను గ్రామాలలో భూములు ఉన్నవారు వారి పశువులను తమస్వంత బీడులలో మేపుకుంటున్నారు గ్రామాలలో అందరికీ భూములుండవనే విషయము అంగీకరిస్తూ, భూమి లేని వారందరికికూడా పాడిబఱ్ఱె, మేక, ఆవు మొదలగు పశువులు ఉంటాయి ఈ పశువులను మేపుకొనడానికి సాముదాయకంగా పనికివచ్చే ఈ బంచరాయి భూములను ఉంచడం చాలా ప్రధానమైన విషయం అయినా ప్రభుత్వము చాలా తీవ్రముగా ఆలోచించి 100కి 10 వంతులకు ఎక్కువవున్న బంచరాయి భూమిని పేదవారికి పట్టాలు ఇవ్వాలని నిర్ణయం తీసుకుంది ఇది చాలా సముచితమైన నిర్ణయం ఆ విధంగానే పట్టాలు ఇవ్వడం జరిగింది, అంతేగాదు– తరి భూములు అయినట్లయితే 10% తక్కువ ఉన్నప్పటికికూడా, వారు కొన్ని సంవత్సరాలుగా సేద్యం చేసుకున్నట్లయితే వారికికూడా పట్టాలు ఇవ్వాలని ఆదేశించారు. అయితే ఒకసారి పట్టాలు ఇవ్వడంతో ఈ కార్యక్రమం ఆగిపోయిందా ? ఆగిపోలేదు అది ఎట్లా జరుగుతుందోఒకటి రెండు budget సమావేశాలలోకూడా మనవిచేశారు అది ఒక పెద్ద అపరిష్కృతసమస్యగా ఉండిపోయినట్లు ఎప్పటికప్పుడు ప్రజలముందు ప్రభుత్వంముందు కనబడుతుంది. ఇది ఎట్లాగంటే ఇప్పుడు కొంతమందికి పట్టాలుఇవ్వడం జరిగింది అలా జరిగినతర్వాత ప్రజలలో ఒక విధమైన psychology develop అయింది. అసలు ఈ భూములను పేదవారికి ఎకరు పంచి ఇచ్చారనేది చాలా ప్రధానమైనటువంటి విషయం. ఈ పంచి ఇచ్చేదానికి ప్రభుత్వం ప్రత్యేకమైన నిబంధనలు చేసిందా ? ఆ

నిబంధనలను ఆధారము చేసుకునే ఈ భూములను పంచారా ? ఈ పంచేప్పుడు న్యాయంగా భూమిలేని పేదవారికే భూములు ఇచ్చారా ? అట్లా జరుగలేదు Police Action తరువాత మొత్తంమీద శాంతి భద్రతలకు సరైన పరిస్థితులు లేనప్పుడు చాలామందిని ఇష్టమువచ్చినట్లు రున్నుకోమన్నారు అప్పుడు పేదవారే కాదు, భూములున్నవారుకూడా, ఆక్రమించుకున్నారు 40 ఎకరాల భూమి ఉన్న ఆసామికూడా 20, 26 ఎకరాల బోరంబోకు భూమిని పట్టాచేసుకోవడం జరిగింది మొట్టమొదట ఆక్రమించుకున్న వారందరికి, పేదవారి భూమినుండి బే–దఖలు చేసే సమస్య మంచిదికాదని, వారికి భూములు ఇవ్వాలనే ఉద్దేశ్యంతో పట్టాలు చేయడం జరిగింది ఇక బంచరాయి వుంది ప్రతిసంవత్సరం జరిగే కార్యక్రమం ఏమిటి అంటే ముఖ్యంగా రాజకీయ పక్షాలకు సంబంధించినంతవరకు ఒక విషయాన్ని స్పష్టంగా మనవి చేయదలచుకున్నాను కాంగ్రెస్ వారు పేదవారివద్దకు పోయినప్పుడు– అయ్యా, మాకు భూములు ఏవి అంటే మేమేమో Rules చెబుతాం 10% కంటే మీ గ్రామములో బంచరాయి తక్కువ వుంది కాబట్టి ప్రభుత్వం పట్టాలు ఇవ్వదు అందుకని, డబ్బు వ్యయం చేసి నష్టపోతే బాగుండదు అంటే మా వారు ఏమి చెబుతారంటే మీరు చేసుకోండి, చేసుకున్నట్లయితే ఇదివరకు పట్టాలు ఇచ్చినట్లుగానే ఇప్పుడుకూడా ఇస్తారని చెబుతారు

శ్రీ వి. వి. కృష్ణంరాజు —మావారు అంటే ?

శ్రీ వాసుదేవరావు —మావారుఅంటే కమ్యూనిస్టుసోదరులు.అధ్యక్షా బుల్లిబాబుగారికి అర్థం కాలేదేమో ! ఇట్లా చెబుతున్నారు అధ్యక్షా ! రాను రాను ఏమైందంటే మేము unpopular అవుతామేమో అనిచెప్పి మేముకూడా మీరు చేసుకోండి మీకు పట్టాలు ఇస్తారు అని చెప్పే స్థితికి వచ్చాము అసలు నేను మనవిచేసే దేమిటంటె ఈ సమస్యమీద ఏదో ఒకమేరకు ప్రభుత్వం శ్రద్ధగా ఆలోచించి శాశ్వత మైన పరిష్కారాన్ని చేయాలి 10% ఉండాలా ? లేకపోతే ప్రజలలో ఉన్నటు వంటి ఆకాంక్షను ఆకలిబాధను తీర్చేదానికి కనీసం 5%కు దించి, దానికంటే ఎక్కువున్న భూమిని పట్టాలు ఇవ్వడానికి ప్రభుత్వం పూనుకుంటే చాలా సమంజసముగా వుంటుంది ఒకతప్పు చేయడం అంటే illegal గా encroachment జరిగిన తర్వాత దానిని సమర్థించుకొనడానికి దానిని regularise చేసి, వారికి ఆ పద్ధతులలో భూములుదక్కే విధానం ఏదైతే ఉందో, ఇది చట్టాన్ని ఉల్లంఘించిన వారికే న్యాయం కలుగుతుందనే అభిప్రాయం ఏదైతే ప్రజలకు వ్యాపిస్తుందో, అది సరైనది కాదు– పేదవారికి భూములు ఇవ్వాలనే దానికి opposition వారితోపాటు మేము

కూడా అంగీకరిస్తున్నవిషయం- ఇందాక శ్రీ బాపనయ్యగారు చెప్పారు మన పంచ వర్ష ప్రణాళికలలో ప్రధానంగా ఈ విషయాన్ని క్రోడీకరించడం జరిగి ప్రభుత్వ ఆధీనంలోవున్న భూములను పీలైనంత సాధ్యమైనంత మేరకు పేదవారికి న్యాయం చేకూర్చాలనేదే కాంగ్రెస్ ప్రభుత్వాలయొక్క ఉద్దేశ్యం ఆ మేరకు దానిని పరిష్కారంచేయడం చాలా అవసరం. విశాలాంధ్ర ఏర్పడినతర్వాత రెవిన్యూ మినిస్టరుగా కళా వెంకట్రావుగారు ఉన్నారు వారికాలములో దీనిని పునఃపరిశీలన చేశారు ప్రతిగ్రామములోను సాముదాయక ప్రయోజనాలకోసం కావలసినటువంటి భూముల జాబితా ఒకటి తీశారు వాటన్నిటినికూడా Prohibitory Recordలో చేర్చి వాటిని అధీనపరుచుకోకూడదనే విషయాన్ని సృష్టపరిచారు, కాని అధ్యక్షా! వాస్తవ పరిస్థితి ఏమంటే నడిచే దారులు ఈరోజు దారులుగా లేవు వాటినికూడా ఆక్రమించుకొని దున్నేస్తున్నారు స్మశానవాటికలనుకూడా దున్నేస్తున్నారు ఈ విధంగా చట్టాన్ని చేతులలోకి తీసుకుని వ్యవహరించేటటువంటి పద్ధతులు చాలా సాగుచ్చుగా ప్రతి గ్రామములో జరుగుతున్నాయి దానికి ఒకరు ముందు ఒకరు వెనుకతప్ప అందరుకూడా తప్పుచేస్తున్న వాళ్ళకు– విధిలేక– యదార్థ విషయాలు చెబుతున్నాను అధ్యక్షా! దీనిని ప్రభుత్వం seriousగా తీసుకోవలసిన అవసరం వుంది ప్రతి సారికూడా ప్రభుత్వం పేదవారికి భూములు ఇచ్చే విషయములో అసలు ఏమి చేయలేదనే విమర్శ చాలా దారుణమైన విమర్శ ప్రభుత్వం ఈ మేరకు ఈ భూమిని ఈ విధంగా ఉంచదలచుకున్నామని, ఎవరైనా ఆక్రమించుకుంటే ఖచ్చితంగా శిక్షలు చేయబడుతారని, సాముదాయక అవసరాలకు స్థిరీకరించబడిందని స్పష్టమైన అవగాహన జనంలో కలుగజేయకపోయినట్లయితే ఇది అరాచక సమస్యకు దారితీస్తుంది రెండు మూడు ముఖ్యవిషయాలు తమకు మనవిచేయదలచుకున్నాను రాజకీయ బాధితులున్నారు అధ్యక్షా! గోపాలకృష్ణయ్యగారు మనవిచేశారు తెలంగాణాలో రాజకీయ బాధితులు ఉన్నారు రాజకీయ బాధితులకు భూములు ఇచ్చే సమస్య ఏదైతే ఉందో— ఇంతకుముందు Revenue Ministerగారికి ప్రశ్న వేసిన సందర్భములో వారుచెప్పిన ఉత్తర్వునుబట్టి, ఈ రోజువరకు తెలంగాణాలో చాలా తక్కువమందికి భూములు లభించాయని తెలుస్తుంది కనీసం 5% మందికైనా లభించాయో లేదో! అదికూడా అనుమానాస్పదమైన విషయమే అధ్యక్షా! ప్రభుత్వభూములు హెచ్చుగా వుండి, ప్రభుత్వం ఒక శాసనంచేసి రాజకీయ బాధితులకు భూములు ఇవ్వవలయునని ప్రొవిజన్ ఇచ్చినప్పటికినికూడా భూమి సరియైన అనుకూలమైన చోటు లభించక ఈరోజు వరకు ఆ సమస్య అట్లాగే అపరిష్కృతంగానే యుంది ఈ సమస్యను చాల తీవ్రంగా ఆలోచించవలసిన అవసరము వుంది రాజకీయ బాధితులుగాని వారికి భూములు

ఇవ్వడం సబబుగా వుండదేమోగాని త్యాగాలుచేసినవారికి ఈ సమాజములో కృతజ్ఞత తెలిపే అవకాశము పోతుందని ప్రజలలో అభిప్రాయం కలిగితే, ఇకముందు త్యాగాలు చేయడానికి చాలమంది వెనుకంజ వేయవచ్చును త్యాగాలుచేసినందుకు ఇది ప్రతిఫలమని నేను అనను, గాని అనేక కుటుంబాలు కాస్తా ఈ రోజులలో తమ పిల్లలను చదివించుకొనుటకుగాని వారికి సరియైన ఏర్పాట్లు చేసుకొనుటకుగాని ఏ మాత్రమ అవకాశం లేకుండా వుంటుంది కనుక జైళ్ళకువెళ్ళి త్యాగాలుచేసి విశేషమైన దేశభక్తిని రుజువు చేసినవారికి భూములు ఇస్తే మన సోదరులుకూడ కాదనరు కనుక ఈ విషయం ప్రభుత్వం సత్వరంగా పరిష్కరించి తగిన శ్రద్ధతీసుకొని ఎంతమందికి దొరకలేదో ఎందుకు దొరకలేదో సంగతి తెలుసుకొని ఆట్టివారికి భూములు ఇప్పించవలసిందిగా మనవిచేస్తున్నాను అన్నిటికంటె విశేషమైన సంగతి ఏమనగా అత్యవసర పరిస్థితిఏర్పడినవెంటనే మనప్రభుత్వం మిలిట్రివారికి అంటే యుద్ధములోపనిచేయుచున్న సైనికులకు వారి కుటుంబాలకు భూములు ఇవ్వలేదని తీసుకున్న నిర్ణయం ఒకటి వుంది ఆ నిర్ణయాన్ని సర్వదాసర్వత్రా అందరూకూడ హర్షించవలసిన విషయం. కనుక ఈ సమస్యనుకూడ జాగుచేయక వారు బార్డర్సు సర్వీస్‌లో వున్నప్పటికి కూడ వారికుటుంబాలు ఇక్కడ వుంటున్నాయిగనుక వారి దరఖాస్తులను తక్షణమే తీసుకొని వారికి వెంటనే భూముల పట్టాలు ఇవ్వాలి భూములు వారికి స్వాధీనముచేసి వారికి తగిన ప్రోత్సాహము కలిగించవలసిన అవసరము వుంది కాని ముఖ్యవిషయంలో ప్రభుత్వం చాల లీనియంట్ యాటిట్యూడు తీసుకుంది అటువంటి యాటిట్యూడువల్ల చాల అవకతవకలు జరుగుతున్నవి ఇటువంటి యాటిట్యూడువల్ల ఇప్పుడు ప్రభుత్వానికివున్న మంచి అభిప్రాయానికి దెబ్బతగిలే పరిస్థితి గలుగుతుంది కనుక స్పష్టముగా ప్రభుత్వం ఒక హైలెవల్ కమిటీని ఏర్పాటుచేసి ఈ సమస్యను క్షుణంగా పరిశీలించి త్వరగా ఈ సమస్యను పరిష్కారము చేయడానికి పూనుకోవలసిన అవసరము వుంది సత్యనారాయణగారు తాను ప్రవేశపెట్టిన తీర్మానాన్ని క్లోజ్ చేయకుండ వుంటే బాగుంటుందని మనవిచేస్తున్నాను

శ్రీ యం పిచ్చయ్య —అధ్యక్షా, శ్రీ సత్యనారాయణ ప్రవేశపెట్టిన తీర్మానం రెండు సంవత్సరాలలో మన రాష్ట్రములోవున్న బంజరు భూములన్నిటినికూడ పేదవారికి పంచి ఇవ్వవలెనని కోరుతుంది ఆ తీర్మానముమీద మాట్లాడమన్నప్పుడు కొందరు పెద్దలు ఏవో రాజకీయ ప్రయోజనాలున్నవనే మోటివును అంటి పెట్టుకోవడం చాల విచారకరమైన విషయం మన డెల్టా ప్రాంతాలలో 100కి 50 నుండి 60 వరకుకూడ వ్యవసాయ కార్మికులకు సెంటు, గుంట, కూడ లేనివారు వున్నారు.

ఆలాగే మెట్టప్రాంతాలలోకూడ 100కి 40 నుండి 50 వరకుకూడ ఈ వ్యవసాయ కార్మికులు వున్నారు వారికి సంఘంలో ఎనిమిది నెలలు పనివుండదని పనిదొరికిన నాలుగు నెలలలోకూడ రోజుకు రూపాయి కూలి మించివుండదని ప్రభుత్వం వేస్తున్న లెక్కలే చూపిస్తున్నవి ఈ విషయం మా పార్టీ నాయకుడు శ్రీ సుందరయ్య చెప్పితే దీనిని ప్రచారముక్రిందికి తీసుకొనవచ్చు అయితే ఎవరు చెప్పుతున్నారు కేంద్రప్రభుత్వం నియమించినటువంటి ప్రణాళికా సంఘంగాని, లేక వ్యవసాయ కార్మికులయొక్క స్థితి గతులను విచారించినటువంటి కమిటీలుగాని ఈ సమస్యగురించి చెప్పి ఉన్నారు సమాజములో నూటికి అరవైమందిగా ఉన్నటువంటి వాళ్ళు ఏడాదిలో 8 నెలలు పని లేకుండా ఉన్నటువంటిది ఎంత తీవ్రమైన విషయమో ప్రభుత్వం ఆలోచిస్తున్నదా లేదా అని నేను ప్రశ్నిస్తున్నాను 16 సంవత్సరాలు గడచినది ఈ ప్రభుత్వం అధికారంలోకివచ్చి ఇక 2 సంవత్సరములలో మిగతా భూమినంతా పంచివ్వమని అడుగుతూఉంటే దానికి రాజకీయాలు లేక motivesను attribute చేయడంలో ఏమైనా న్యాయము ఉన్నదా అని అడుగుతున్నాను వారు అధికారంలోకివచ్చి ఎన్ని శాసనములు చేయలేదు. భూసంస్కరణ చట్టము ఉన్నది భూసంస్కరణ చట్టము ఎందుకు ఉద్దేశింపబడినది నూటికి 50, 60 మందిగా ఉన్నటువంటి వ్యవసాయ కార్మికులకు భూవసతి కావించడానికి ఆ చట్టము ఉద్దేశింపబడినది. అటువంటి చట్టాన్ని ఆఘమేఘాలమీద వారిలోవారు పంచుకోటానికి, వ్యవసాయ కార్మికులకు సెంటు, కుంట దక్కటానికి వీలులేకుండా సంజీవరెడ్డిగారు, సంజీవయ్యగారు అధికారంలో ఉన్నప్పుడు త్వరగా పాస్ చేయడం జరుగలేదా? ఆరకంగా వ్యవసాయ కార్మికులకు ఏదో ఒక ఉపయోగకరమైనటువంటి తీర్మానమును తీసుకొనివస్తే దీనికి రాజకీయప్రయోజనాలను attribute చేయడం న్యాయముకాదని అంటున్నాను ఈ 16 సంవత్సరాలలో 15, 16 లక్షల ఎకరాలను పంచామని చెబుతున్నారు పంచవచ్చు వాదనకోసం దానిని అంగీకరిస్తున్నాను 3½ కోట్ల జనాభా కలిగినటువంటి ఈరాష్ట్రములో నూటికి 50, 60 మందిగా ఉన్నటువంటి వ్యవసాయ కార్మికులయొక్క స్థితిగతులను మెరుగుపరచడానికి 16, 17 లక్షల ఎకరాలు చాలుతాయా అని అడుగుతున్నాను ఈపంచినటువంటి బంజరుభూములలోకూడ దాదాపు కొన్నిలక్షల ఎకరాలు రాజకీయ బాధితులకు పోతే, ఎంత భూవసతి కలిగినవాళ్ళు పొందాడో అనేదికూడ చాల వాస్తవమైన విషయం అంతేకాదు ఇంకా కొన్ని వాస్తవాలు తమదృష్టికి తీసుకొని వస్తున్నాను. కృష్ణలంక భూములున్నాయి వాటిలో 100 ఎకరాలకుమించి ఉన్నటువంటి భూములలో 3వ వంతు వేలం వేస్తున్నారు ఇవి గ్రామాలలో ఉన్నటువంటి రైతాంగానికి పంచిపెట్టబడుతున్నట్లుకింద ఉపయోగ పడుతున్న

దని ప్రభుత్వం సాకు చెప్పుతున్నది తాడిచెట్టు ఎందుకు ఎక్కుతున్నావు అంటే దూడమేతకు అనేటటువంటి సమాధానానికి ఏమి చేయగలిగినది లేదు వాస్తవం ఏమిటి ఈవాళ చల్లపల్లి జమిందారుగారు ప్రక్కన ఉన్నటువంటి ఒక గ్రామములో 8 ఎకరాలు ఒక సొసైటీక్రింద ఉంటే దానిలో 3వవంతు వేలము వేసుకొని సొమ్ము చేసుకుంటున్నారు అయితే చల్లపల్లి జమిందారుగారు కొన్ని వందల ఎకరాలు ఈ లంకభూములై నటువంటివాటిని చాల illegalగా అమ్ముకొని వేలు, లక్షలు సంపాదించి షుగర్ ఫ్యాక్టరీలకు పెట్టుబడి పెట్టుకుంటే వారిజోలికి పోవడానికి ఈ ప్రభుత్వానికి ఏ రకంగాను ధైర్యము చాలదు ఇంకా ఈ బంజరుభూములవిషయంలో అనేక నిషేధ ఆజ్ఞలు పెడుతున్నారు ప్రాజెక్టు భూముల విషయంలోను, చెరువు పోరంబోకు భూముల విషయంలోను సమస్యను ఏ రకంగా ఆలోచించాలంటే ఈనాడు ఉన్నటువంటి వ్యవసాయ కార్మికులకు ఏదో ఒకరకంగా జీవనోపాధి కలిగించాలి వాళ్ళ స్థితిగతులను మెరుగుపరచాలి అనేటటువంటి సహృదయంతో ఉంటేనే తప్ప ఈ సమస్యను పరిష్కరింపలేమని మరొకపర్యాయము విజ్ఞప్తి చేస్తున్నాను

కృష్ణలంకలలో 3వవంతు వేలము వేస్తున్నారు వారుచెప్పే వాదనలో నిజముగా పస ఉన్నదా అంటే, 17వందల ఎకరాల స్వంత కమతము ఉన్నటువంటి చల్లపల్లి రాజావారియొక్క స్వంతనేద్యంలో భూసంస్కరణ చట్టమువల్ల కనీసం 3వ భాగమైనా మిగిల్చి పేదవాళ్ళకు పంచినతర్వాతనే ఈ బంజరుభూములమీద కొన్ని పరిమితులుపెట్టి ఫలానా పనికోసం ఈ పంచకమునుంచి మినహాయించుచున్నా మంటే ప్రజలుకాని ప్రతిపక్షముకాని అర్థము చేసుకోగలరుతప్ప ఒకవైపున కలిగినటువంటి వాళ్ళ సౌకర్యాలు పెంచుకోడానికి వాళ్ళను రక్షించటానికి విపరీతంగా పూనుకొంటూ రెండోవైపున ఎదోఒక రకంగా రెండుపూటలు తిండితింటానికి ప్రయత్నం చేసేటటువంటివారియొక్క పొట్టను కొట్టడానికి సాహసమైనటువంటి చర్యలకు ప్రభుత్వం పూనుకోవద్దని వినయపూర్వకంగా మనవిచేస్తున్నాను. ప్రశ్నోత్తరాల సందర్భంలో ప్రభుత్వదృష్టికి రాష్ట్రంలో కొన్నిలక్షల ఎకరాల బంజరుభూమి భూస్వాముల స్వాధీనంలో ఉన్నది ఖాళీచేయించాలని మేము విజ్ఞప్తి చేయడం జరిగింది గౌ రెవిన్యూ మంత్రిగారు వివరాలు వారిదృష్టికి తీసుకొనివస్తే వాటినిపరిశీలిస్తామని చెప్పారు అయితే అది మమ్ములను ఎందుకుఅడగాలి? ఈవాళ గుంటూరుజిల్లాలో వ్యవసాయ కార్మిక సంఘమతరపున గుంటూరుజిల్లాలో ఉన్న భూస్వాములక్రింద 10వేల ఎకరాల సారవంతమైనటువంటి భూమి కొన్ని లక్షల విలువచేసేది వారి ఆధీనంలో ఉన్నది. వారిని తొలగించి పేదవారికి ఇవ్వమని కోరాము ఆ విషయాన్ని ప్రభుత్వ అధికారుల ద్వారా

పరిశీలించడానికి, వారిని ఆ భూమినుంచి వెళ్ళగొట్టి వేదవాళ్ళకు ఇవ్వడానికిగాని, లేదా ప్రభుత్వపరముగానే ఆ భూములను అట్టేపెట్టడానికి ఉన్న అభ్యంతరాలు ఏమిటి అని అడుగుతున్నాను చీమకుర్తిలో 1000 ఎకరాలు, చందనూరులో 300 ఎకరాలు, నాయుడుపాలెంలో 500 ఎకరాలు, ఈ రకంగా కొన్ని భూములు ఒంగోలుతాలూకాలో ఉన్నాయి వాటినుంచి వారిని వెకేట్ చేసి భూములను స్వాధీనపరచుకోమని ప్రభుత్వాన్ని కోరుతున్నాను

Sri N Ramachandra Reddy –Are they encroachments or leases?

శ్రీ ఎమ్ పిచ్చయ్య —ఎన్‌క్రోచ్‌మెంట్సు ఆ విషయాన్నిగురించి కూడా వ్రాతమూలకంగా మంత్రిగారికి తెలియజేశాము కలెక్టరుగారికి తెలియజేశాము స్థానిక అధికారులకుకూడ తెలియజేశాము కాని ఒక్క భూస్వామిని ఒక్క ఎకరంనుంచి వెకేట్ చేయించడానికి ప్రభుత్వం పూనుకోవడం లేదు ఇది ఏమి తెలియజేస్తుంది వేదవాళ్ళగురించి ఎన్ని ఉపన్యాసాలు చెప్పినా ఎంత సానుభూతిగా మాట్లాడినా భూస్వాములను ఎదిరించి ఏ పనులుకూడ చేయలేరు ప్రభుత్వ చర్యలు ఏ విధముగా వేదవారికి సహాయపడతాయో ప్రజలకు అర్థము కాదా అని అడుగుతున్నాను అలాగే ఈ ఫారెస్టుభూములున్నాయి ఈ ఫారెస్టు భూముల విషయంలో ముఖ్యంగా ఏజన్సీప్రాంతాన్ని దృష్టిలో పెట్టుకుని కొన్ని సౌకర్యాలు కలుగజేయాలని నేను కోరుతున్నాను ఏజన్సీలోఉన్నటువంటి కొండజాతివారియొక్క జీవితాలు చాల నికృష్టముగా ఉన్నవని ప్రభుత్వానికికూడ తెలుసు అయితే వారియొక్క సమస్యను పరిష్కరించడానికి భూములివ్వడమేతప్ప రెండవది లేదు సారవంతమైన భూములున్నప్పటికికూడ, వ్యవసాయానికి పనికివచ్చేటటువంటి భూములున్నాకూడా అక్కడ ఉన్నటువంట సవరలకు ఇతర కొండజాతి ప్రజలకు కుటుంబమునకు 4 ఎకరాలో, 5 ఎకరాలో ఇస్తే వారు ఆ భూములను సాగులోకి తీసుకొని రావడం జరుగుతున్నది సాగులోకి తీసుకొనివచ్చినతరువాత అక్కడ ఉన్నటువంటి ఫారెస్టు డిపార్టుమెంటువారు ఆ భూములనుంచి వాళ్ళను వెకేట్ చేయించి, ఏదో ఒక రూపంగా సావధానంగా స్వాధీనపరచుకోవడం జరుగుతున్నది ఆట్లా కాకుండా ఈ ఏజన్సీప్రాంతములో ఒక్కొక్క గ్రామములో ఉన్నటువంటివారికి భూవసతి కల్పించడానికి తీసుకోవలసిన చర్య లేమిటని ఒక సక్రమమైనటువంటి పథకాన్ని ప్రభుత్వం రూపొందించుకొని ఆ చుట్టుప్రక్కల ఉన్నటువంటి సారవంతమైన భూములను, వ్యవసాయానికి పనికివచ్చే భూములను సర్వేచేయించి ఒక కుటుంబానికి 8 ఎకరాలో,

4 ఎకరాలో ఇవ్వడం చాల న్యాయమైనటువంటి విషయం ఆ విధముగా చేసిననాడే కొండజాతిప్రజల సమస్యలను సంతృప్తికరంగా పరిష్కరించడానికి అవకాశం ఉంటుంది అందువల్ల ఆ సమస్యను ప్రభుత్వం తీవ్రంగా ఆలోచించాలని కోరుతున్నాను

కృష్ణాబేసేజ్ బంజరుభూమి లున్నాయి ఆ బంజరుభూములు నామినల్ రేటుకు, 10 సంవత్సరాలో 15 సంవత్సరాలో సాగుదార్లు ప్రభుత్వానికి డబ్బు ఇచ్చి లాగా డిస్పోజ్ చేయవలసిన అవసరం ఉన్నది నామినల్ రేట్ కు ఇవ్వమని రెవిన్యూ అధికారులకు చెప్పామని ప్రశ్నోత్తరాల సందర్భంలో చెబుతున్నారు కాని మేము తాలూకాలలోను, ఫిర్కాలలోను ఉన్న అధికారులను ప్రభుత్వం ఈ విధముగా చెబుతున్నదే అని అడిగితే, 'అది ఫార్మల్‌గా ఉన్నదితప్ప మాకు స్పష్టముగా పట్టా లివ్వమనిగాని, లేక ధరకట్టి వాటిని డిస్పోజ్ చేయమనిగాని ఏమీ లేదని వాళ్లు చెబుతున్నారు ఈ విషయంలోకూడ ఈ ప్రభుత్వంయొక్క వైఖరిని స్పష్టం చేయాలి జూలై వస్తూ ఉన్నది 5, 6 నెలలుమంచి టైమ్ ఉన్నది ఈ అయిదారు నెలలలోనైనా కనీసం కృష్ణాబాసేజ్ వరకు 23 వేలఎకరాలభూమి ఏదోఒక నామినల్ రేటుకు సాగుదార్లకు ఇచ్చేకార్యక్రమానికి ప్రభుత్వం పూనుకొని వాటిని వెంటనే dispose చేయడానికి పూనుకోవాలని కోరుతున్నాను

(*Mr Speaker in the Chair*)

ఆలాగే ఈ రాజకీయబాధితుల సమస్య కూడా ఉన్నది ఈ విషయంలో నేను controvercyలోకి పోదలచుకోలేదు కాని నేను ప్రభుత్వానికి ఒక విజ్ఞప్తి చేస్తున్నాను ఈ applicationsకు ఒక అంతు అంటూ లేకుండా పోతున్నది ఎన్ని వచ్చినప్పటికి రాజకీయబాధితులకు సహాయం చేయండి కాని సాగుదారుని తొలగించి రాజకీయబాధితునికి ఇచ్చేటటువంటి ఆ పనిమాత్రం మానివేయవలసిందని కోరుతున్నాను ఇతరుల ఆధీనంలో లేనటువంటి భూములనుగాని, లేక ఈ భూస్వాముల ఆధీనములో ఉన్నటువంటి భూములనుగాని తీసుకొని వారికి ఇవ్వడం న్యాయం తప్ప ఇక రాబోయేటటువంటి రాజకీయబాధితులకు సాగుదారుని తొలగించి, ఆ భూములను ఇచ్చేటటువంటి ఈ కార్యక్రమం సాగుదారునికి అన్యాయం చేసేటటువంటి ఈ పద్ధతి మంచిది కాదని ఆ విధంగా ఇవ్వకూడదని నేను మనవిచేస్తున్నాను

ఇంకొక ముఖ్యమైన విషయం ఉన్నది కొందరు బూటకపు సొసైటీలను సృష్టించి, ఆ సొసైటీలద్వారా 20, 30 సంవత్సరాలనుంచి సాగుచేసుకొంటున్నటువంటి బంజరు సాగుదార్లను తొలగించి, ఆ భూములను ఆక్రమించుకోవాలని ప్రయ

త్నాలు చేస్తున్నారు ఉదాహరణకు బాపట్ల తాలూకాలో కంకటిపాలెం దగ్గర, దాదాపు 15, 20 సంవత్సరాలుగా చాలా హీనమైనటువంటి భూమిని బాగుచేసుకొని ఇప్పుడు 15, 16 బస్తాలు పండేటటువంటి స్థితికి తీసుకొనివస్తే అక్కడ మాజీశాసన సభ్యుడు అయిన ప్రగడ కోటయ్యగారు ఆయనకు సంబంధించినటువంటి కొంతమంది బంధువులు ఆ భూములను ఆక్రమించుకోడానికి, ఆ సాగుదారులను వాటిలోనుంచి తొలగించటానికి ఒక సొసైటీని పెట్టి, దానిద్వారా ప్రయత్నం చేస్తున్నారు కనుక ఇటువంటి బూటకపు సొసైటీలకు ఆవకాశాలు ఇవ్వకుండా చూడాలని నా మనవి అయితే అసలు సొసైటీలకు ఇవ్వకూడదని కాదు Localగా ఉండేటటువంటి landless poorను సొసైటీలలో చేర్పించి, వారికి ఇవ్వడం న్యాయం తప్ప, చాలా డబ్బు గలిగిన వాళ్ళకు, లేక జీవించడానికి అనేక అవకాశాలు ఉన్నటువంటివారికి, అటువంటి వారి సొసైటీలు ఏ రూపములో వచ్చినా సరే, వాటికి బంజరు భూములను ఇవ్వకూడదని విజ్ఞప్తి చేస్తున్నాను ఈ రెండు సంవత్సరములలో బంజరుభూములు 15, 16 లక్షల ఎకరాలు పంచామని అంటున్నారు కాని, మన ఆంధ్రదేశములో, వ్యవసాయ కార్మికుల స్థితిగతులు, వాళ్ళ దీన పరిస్థితులను దృష్టిలో పెట్టుకొన్నప్పుడు, అది చాల స్వల్పమని, అది చెప్పుకోదగిన పంపకం క్రిందికి రాదని చెప్పవలసియున్నది. ఇంకా మిగిలిన 50, 60 లక్షలు ఎకరాలు ఈ వ్యవసాయ కార్మికులకు పంచాలని కోరుతున్నాను ఆలాగే projects క్రింద ఉన్న భూములను ఈ మధ్య వేలంపాటలో అమ్మి, ఆ విధంగా కొంతధనం చేకూర్చుకోటానికి ప్రయత్నిస్తున్నాము అందుకనే వాటిమీద నిషేధం పెట్టామని చెప్పుతున్నారు In the name of humanity, I am requesting the Chief Minister not to resort to such things. కారణం ఏమంటే, అసలు Planning Commissionవారుకూడా స్పష్టంగా చెప్పారు— ఈవేళ వ్యవసాయ కార్మికుల స్థితిగతులను బాగుచేయాలంటే, irrigation వసతులు ఏర్పరచాలని, ప్రాజెక్టుల క్రింద ఉన్నటువంటి బంజరుభూములను పంచాలని, ఈ విధంగా మావారుకూడా స్పష్టంగా చెప్పారు అటువంటప్పుడు, ఆ భూములను ఒక వ్యాపార మనస్తత్వంతో, వాటిని అమ్మాలని ప్రభుత్వము ఆలోచించడం చాలా దారుణమైన విషయం అందువల్ల, ఆ భూములను వేలంపాట వేసేటటువంటి ప్రయత్నం విరమించుకొని స్థానికంగా ఉన్న local labourersకు వాటిని distribute చేసి, వారికి పట్టాలు ఇవ్వాలని విజ్ఞప్తి చేస్తున్నాను.

ఆలాగే penalties ఉన్నాయి ఈవేళ వాను, జొంక, థరంకా అనేక రకాలైన పోరంబోకులు ఉన్నాయి ఇదివరలో ప్రపంచయుద్ధం వచ్చినప్పుడు బ్రిటిష్

వారు, అధికాహారోత్పత్తిని దృష్టిలో పెట్టుకొని పీటన్నింటిని మీరు ఆక్రమించుకొని వాటిలో పంటపండించి అధికాహారోత్పత్తి చేయండని ప్రత్యేకంగా అక్కడకూడ ఉన్నటువంటి landless poorకు ఆంతా encouragement ఇచ్చి కొన్నివేల ఎకరాలు ఆ రకంగా బ్రిటిష్‌వారు సాగులోకి తెచ్చినారు ఆ భూములలో ఆ బీద వారు కష్టపడి వాటిని బాగుచేసుకొని కొన్నివేల టన్నులు ఆహార ధాన్యాన్ని పండిస్తున్నారు అటువంటప్పుడు, వాటిమీద వేసినటువంటి penaltiesగనుక చూస్తే, పండిన పంటవల్ల వచ్చేటటువంటిది, ఈ penaltiesకు పోగా, నిగిలేది ఏమీ లేదనే టటువంటి పరిస్థితి కన్పడుతున్నది కొన్ని ప్రాంతాలలో ఈ పంట పండినతరువాత, ఆ పంటను గొడ్లచేత మేయించడంగాని, లేక వాటిని కోసి పాచేయించడంగాని జరిగిన ఘటనలుకూడా ఉన్నాయి అవి మంత్రిగారి దృష్టికి తెచ్చినప్పుడు, అవి జరగకుండా చేస్తామని చెప్పారు ఈ సంవత్సరం ఎక్కడాకూడా జరిగినట్లు మాకేమీ భోగట్టా లేదు

శ్రీ గోపిడి గంగారెడ్డి (మధోల్) — అధ్యక్ష మహాశయా, ఈ చర్చలో బీదవాళ్ళకు పట్టాలు ఇవ్వాలనే వాదన జరుగుతున్నది ఆ వాదన నాకు అర్థం కావడం లేదు ఎందుకంటే, వారికి పట్టాలు ఇచ్చినంతమాత్రాన, ఏదో సర్కారు ఉద్యోగుల మాదిరి, గిర్దావారితనమో, తాశీల్దారు తనమో, లేక పేష్కారు తనమో ఇచ్చినట్లు అనుకొంటున్నారో ఏమో నాకు అర్థం కావడంలేదు మరి, ఈ 5, 10 ఎకరాలు ఇచ్చినంతమాత్రాన ఏమైపోతున్నది ఏదో గిర్దావారు ఉద్యోగము ఇస్తే లేకుంటె తాశీల్దారు ఉద్యోగము ఇస్తే ఇన్ని రూపాయలు ఖచ్చితంగా వస్తుంద న్నట్లు దీన్నిగురించికూడా అనుకొంటున్నారేమో సభ్యులు నాకు అర్థం కాదు కాని, ఇంకా కొంతమంది వ్యవసాయ కార్మికులు అని వాదిస్తూ వ్యవసాయకార్మికులను భూస్వాములను చేసే పద్ధతి చేస్తున్నారు ఆ పద్ధతి చూస్తే అసలు వ్యవసాయ కార్మికుడు అంటే ఏమిటో దాని అర్థమే లేకుండా పోతుంది భారతదేశములో వ్యవసాయ కార్మికుడు అంటే దానికి ఉన్న అర్థం నిఘంటువునుంచి తీసివేసే పరిస్థితి వస్తుంది నిజంగా వ్యవసాయ కార్మికుడు అనే దానియొక్క అర్థమే శూన్యమై పోతుంది ఆవిధంగా అయితే వ్యవసాయదారునికి, వ్యవసాయ కార్మికునికి ఈ రెండింటికి తేడా ఏమిటో నాకు కన్పడడం లేదు ఈ పద్ధతి వాదించేవారికి ఇది అర్థం అవుతున్నదో లేదో మరి! నా నియోజక వర్గములో కొందరికి భూములు పట్టాలు ఇచ్చారు. 5 ఎకరాలో, 10 ఎకరాలో ఇచ్చినారు. అది ఇచ్చినందువల్ల, వాళ్ళు ఏమైపోతున్నారంటే, వ్యవసాయ కార్మికునికంటె బీదలు అయిపోతున్నారు.

ఎందుకంటె, వరినాట్లు వేసేటప్పుడుగాని, వరి కోత కోసేటప్పుడుగాని, దినానికి రెండు రూపాయలు వ్యవసాయ కార్మికునికి కూలి గిట్టుతుంది. కాని ఈ భూమి ఉండి వ్యవసాయం చేసుకొనేవాళ్ళ పరిస్థితి చూచినట్లయితే, దాంట్లో ఏమీ లాభము లేదని ఏదో రైతుకు దానిని కౌలుకు ఇవ్వడంగాని లేక ఇదిగో దానిని మీకు పట్టాకి ఇస్తున్నాము అనేటటువంటి పరిస్థితులు ఉన్నాయి అటువంటప్పుడు ఈ విధంగా పట్టాలు ఇవ్వడంవల్ల పేదప్రజలను మరింత పేదవారిని చేయడంతప్ప మరేమీ కన్పడడం లేదు అందువలన ప్రతి ఒక్కరికి పట్టాలు ఇచ్చే పద్ధతి తీసివేసి సహకార వ్యవసాయానికి తోడ్పడేవిధంగా భూములు లేనటువంటివారు కొందరు కలిసి సహకార వ్యవసాయము చేస్తామ అన్నట్లయితే అటువంటివారికి ఒక 50, 60 ఎకరాలు భూమి ఇచ్చి, వారికి ప్రభుత్వం తరపున వ్యవసాయానికి కావలసిన అన్ని సౌకర్యాలు ఇచ్చినట్లయితే చాలా ఉపయోగంగా ఉంటుంది 300 మందికి కలిసి ఒకే పాయ్యిపెట్టి వంట వండడం ఏ విధంగా ఉంటుంది, 300 మందికి ఒక్కొక్కరికి ఒక పాయ్యి వేరువేరుగా పెట్టి వండడం ఏ విధంగా ఉంటుంది? 300 మందికి కలిసి వండేటప్పుడు అయ్యేఖర్చు, ఒక్కొక్కరికి వేరు వేరుగా వండితే, వాళ్ళ పాయ్యిలకు అయ్యే కట్టెల ఖర్చుకే సరిపోదు, అదేవిధముగా ప్రతిఒకరికి, ఒక 4,5 ఎకరాలుభూమిసౌకర్యాలు ఇచ్చే పరిస్థితి లేనప్పుడు, వారిని సహకార వ్యవసాయానికి ప్రోత్సహించి, ఆ విధంగా వారికి సహాయం చేయవలెనని నేను సూచన చేస్తున్నాను ఆవిధంగా అయితేనే, వారి బీద తనము దూరమవుతుంది లేకపోతే, వారికి కేవలం పట్టాలిచ్చి వారిని పట్ట భద్రులను చేసినంతమాత్రాన, ఏమీ ప్రయోజనం లేదు నేతిబీరకాయ మాదిరి ఉంటుంది వారి పరిస్థితి పేరుకుఏమో నేతిబీరకాయగాని దాంట్లోనెయ్యి అనేది వుండదు

తరువాత గైరానుభూముల విషయంలో ఒక 10 per cent పశువుల మేతకై ఉండాలనే సందర్భంలో, అసలు మనుష్యులకే భూమిలేనప్పుడు, ఇక పశువులకు ఎక్కడ అనే విధంగా కొందరు వాదిస్తున్నారు మరి ఈనాడు చూచినట్లయితే, భూస్వాములు అయితే వారి పశువులను గైరానులో మేపడానికి తీసుకపోరు వాటిని వారే మేపుకొనిహాయిగా ఉంచుకొంటారు కాని, వ్యవసాయ కూలీలుగా ఉన్నవారు ఏదో రెండు గేదెలుగాని, రెండు ఆవులుగాని, పెంచుకొన్నటువంటివారు ఉంటే, మరి వారి పశువులను ఎక్కడ మేపుకోవాలో అర్థం కావడంలేదు. బీదవాళ్ళు తమ బ్రతుకు తెరువుకొరకు రెండే పశువులు పెంచుకొంటారు దానివల్ల వాళ్ళకు మంచి ఆదాయం వస్తుంది ఆ పెంట అమ్ముకొంటారు, పాలు అమ్ముకొంటారు ఆ పుట్టిన దూడలుకూడా ఇతరులకు అమ్ము

కొని ఆవిధంగా జీవిస్తూ ఉంటారు అటువంటప్పుడు వారి పశువులను ఎక్కడ మేపుకోవాలో అర్థంకావడంలేదు వ్యవసాయం బాగా అభివృద్ధి చెందాలంటే, మంచి ఎరువులు కావాలని అంటున్నారు అటువంటప్పుడు, భూమిని బాగా సారవంతంచేయగల ఎరువును ఇచ్చేటటువంటి గొఱ్ఱెలను, మేకలను పెంచుకొన్నవారు వాటిని ఎక్కడ మేపుకోవాలో తెలియడంలేదు మరి గొఱ్ఱెలు కాసేవారికి ఏమి సౌకర్యము చూపిస్తున్నారు ? కాలపరిస్థితిని చూడడంలేదు. ఆవిధంగానే మరి అన్ని చోట్ల పట్టాలు ఇవ్వాలనే అభిప్రాయంకూడా మన నాయకులు చెప్పుతున్నారు ఆ సందర్భంలో మైసూరు ప్రాంతములో అడవిప్రాంతాన్ని అంతా నరికివేశారు అయితే వాళ్ళే ఒప్పుకొంటున్నారు అడవులులేనిది వర్షాలు రావు అని అందుచేత ప్రతి చోట దున్నుకొమ్మని చెప్పడంలో లాభము ఉండదు అనే విషయం వారు మరచిపోయారు అక్కడ ప్రజలు అయ్యా, మమ్ములను బేదఖలు చేస్తున్నారని, వారినుంచి ఆందోళన, అలజడి బయలుదేరేటప్పటికి, వారి బారినుండి తప్పుకోడానికి ఇక్కడేదో విషయాలు చెప్పి, మేము చేయవలసినదంతా చేశాము, అయితే ఒప్పుకోలేదు అని చెప్పేటటువంటి పద్ధతి అవలంబిస్తున్నారంటే, ఇది ఒక రాజకీయ ఎత్తో ఏమో నాకు అర్థం కావడంలేదు పోచంపాడు ప్రాజెక్టు కట్టేటటువంటిది ఉన్నది దానివలన 64 గ్రామాలు మునిగిపోయే పరిస్థితి ఉన్నది అటువంటప్పుడు, మరి అక్కడ ఉన్నవారికి భూములు లేకుండాచేసి వారిని ఎక్కడికైనా పోమంటారా ? మరి వారి కొరకు ఏమైనా reservation ఉండవలసిన అవసరం లేదా ? ఈ విషయాన్ని ఆలోచించి ఉండినట్లయితే, ఈ బిల్లు తెచ్చిఉండేవారు కాదు కాని, ఎక్కడైనా చెరువు పేటలలో దున్నుకొనేవారిని బేదఖలు చేస్తున్నారని తమద్వారా చెప్పుతున్నారు అయితే మనము కొద్దిగా విచారించితే తెలుస్తుంది, శికిమిభూమి అనేటటువంటిది ఉంటే, చెరువులో దున్నకపోతే మాత్రం అది పూడిపోతుందా లేదా ? మరి అది తెలుసుకవంటే, శికిమి భూములకు పట్టాలు ఇవ్వాలనేటటువంటి వాదన, తనను తాను మరచిపోయి చేసినటువంటిదని నేను అనుకొంటున్నాను చెరువు పిక్మీ భూములుచేసుకునేదుంటే, ఆ చెరువులు నిండినప్పుడు తన పంట నునిగి పోతుంది, నష్టమైపోతుందని ఆ చెరువును తెంపడానికి ఆయన వెనుదీయడు అటువంటి భూములు కూడా పంచిపెట్టాలని ఏ విధంగా చెపుతున్నారో నాకు అర్థం కావడంలేదు. ఈ ఎమర్జెన్సీలో, సైనికులకు భూములివ్వాలనేది ఉన్నప్పుడు, వారి విషయం ఏమిటో అర్థం కావడంలేదు కనుక వెంటనే భూములు పంపకం చేయాలంటే, ఇవన్నీ ఆలోచించాలి దానికొరకు ఆలోచించుకొని ఈ తీర్మానం వారు వాపసు తీసుకోవాలని మనవిచేస్తూ ఇంతటితో విరమిస్తున్నాను

శ్రీ యమ్ రాంగోపాల్ రెడ్డి (మైదారం) —అధ్యక్షా, ఇంతకుపూర్వం ఒక శాసనసభ్యుడు మాట్లాడుతూ, సైనికులు తిరిగి వస్తారో, రారో, అని అనుమానాస్పదంగా, అశుభంగా మాట్లాడారు దానికి నేను అప్పుడే ఆక్షేపణ తెలిపాను సైనికుడు తిరిగిరాడు— అనేటటువంటి పిరికితనం మనదేశంలో ఏ మనిషికీ రాకూడదు ముఖ్యంగా శాసనసభ్యులకు రాకూడదు మన సైనికులు 10 లక్షలమంది ఉన్నారు వారిలో ప్రతి ఒక్కరూ పూర్ణాయుష్మంతులై ఉంటారని క్షేమంగా వస్తారని నమ్మి తాను రెండవయుద్ధంతర్వాత General Macarthur అమెరికాలో జనరల్‌కు ఏఘనస్వాగతం దొరికిందో, మార్షల్ మాంట్‌గమరీకి ఇంగ్లండ్‌లో ఏ ఘనస్వాగతం ఇచ్చారో, పోలీస్ యాక్షన్ తర్వాత సర్దార్ వల్లభాయి పటేల్‌కు హైదరాబాద్‌లో ఏ ఘనస్వాగతం ఇచ్చారో, అటేవిధంగా మన సైనికులలోని ప్రతి ఒక్కరికి ఘన స్వాగతం ఇస్తామనే దృఢ సంకల్పం మన ప్రజానీకంలో ఉంది

ఈ బంజరుభూముల పంపకం సమస్య ఉన్నది పృథ్వీలో మన పొజిషన్ ఏమి ఉన్నదో చూడాలి మొత్తం పృథ్వీలోపల భూమినిభాగిస్తే భారతదేశానికి 2½% వచ్చింది ఈ భూమిలోఎల 15% జనాభా, 25% జంతుసంఖ్య ఉన్నది తలసరి 30 గుంటలభూమి, లేక 60 సెంట్స్ భూమి వస్తుంది. అమెరికాలో ఒక మనిషికి 6 ఎకరాలు, రష్యాలో 5 ఎకరాల చొప్పునవస్తుంది భారతదేశంలో 60 సెంట్సుఅంటే- ఇందులో వ్యవసాయానికి, ఇండ్లకు, పశువుల మేతకు, చెరువులకు, forestsకు, స్మశానాలకు, గోరీలకు, ఇన్నింటికి భూమి అక్కర ఉన్నది తరువాత కూరగాయలకోసం, గింజలకోసం, మందిరాలకోసం అక్కర ఉన్నది దేనిక్రింద ఎంతభూమి ఉండాలనేదికూడ నిర్ణయించవలసి ఉన్నది అది రాజకీయవాదులు తేల్చే సమస్య కాదు Agricultural Experts, Veterinary Experts, Soil-erosion Experts, Soil-conservancy Experts— వీరందరితో కమిటీనివేసి plan చేయాలిగాని, అనుభవంలేనివారు ఇచ్చే సలహాలతో ప్రయోజనం ఉండదు భూమి ఇప్పిస్తే రెండు ఓట్లువస్తాయని, ఆ పిరికితనం కాంగ్రెస్‌లోకూడ వచ్చింది ఏ కాంగ్రెస్ మెంబర్స్‌యితే సంజీవరెడ్డిగారటువంటి ధీమంతుని అండలో పనిచేస్తున్నారో, వారికి ఈ political timidity ఎక్కడనుంచి వచ్చింది ? ఒక మనిషి ఓడిపోతే దేశం పోతుందా ? గాంధిగారి వారసులైయుండి యదార్థం మాట్లాడేస్థితి అలవరచుకొనకపోతే విచారకరం. ఇప్పుడు దేనిక్రింద ఎంతభూమి కేటాయించాలో గమనించాలి 30% అడవులక్రింద ఉండాలని, డెక్కన్ ప్లాటో, హిమాలయన్ రేంజిలో 60% అడవులక్రింద ఉండాలని, ఇతర డెల్టా ఏరియాస్‌లో

సమానమైన భూమి ఉండిదానుక కనీసం 20% ఉండాలని ఉన్నది మొత్తం భారతదేశంలో 30% అడవులక్రింద ఉండాలి ఏ దేశంలో ప్రపంచజనాభాలో 15% జనాభా ఉన్నదో అక్కడ 25% cattle population ఉన్నది భూమిని సక్రమంగా వాడవలసి ఉన్నది భూమి దున్నితే పండుతుందని అనుకొంటున్నారు భూమి నిస్సత్తువై, నిర్జీవమై పాడై పోతుంది దానిని ఎట్లా కాపాడాలో తెలుసుకోవాలి ఈ ఉపదేశాలు చేసేవారు ఎన్నడైనా భూములు దున్నిరారో బక్కగాఉన్న భూమి అంతకంటె బక్కచిక్కినిషికి ఇస్తే ఏమి ఎండుతుంది? ప్రభుత్వం అనవచ్చును, భూమిని ఇచ్చేశాము— problem solved అనవచ్చును దానితోనే మనిషి బ్రతుకుతాడా? మొట్టమొదట భూమిని సారవంతం చేయాలి ఆర్థిక స్తోమతు కల్పించాలి పశువులు ఉండాలి, విత్తనాలు, ఎరువులు, ఆన్నీ సమయానికి చేతుల్లో ఉండాలి భూమిదున్ని విత్తు వేయగానే పండుతుందా? గ్రామంలో ఒక దుర్గుణం ఉన్నది విత్తువేస్తే మొలక మొలుస్తుంది, గాని పంట పండదు. భూమికి పంట విషయంలో ఏమి వస్తువులు కావాలో అన్నీ సమకూరాలి భూమిని ఎంత నేద్యానికి వాడుకోవాలో వాడుకొని తక్కినది waste landగా ఉంచి అరణ్యాలు పెంచాలి Tree Plantation అంటున్నారు, వన మహోత్సవం అంటున్నారు ఎక్కడా కనపడదు భూమిలో పంట ఉత్పత్తిగాక పశుగ్రాసం విషయంగూడా కావాలి ఆవులుపాలు యివ్వాలి ఇస్తేమంచి ఆహారమే పాలు— గృహస్థులకు కాక పోయినా బ్రహ్మచారులకు మంచి ఆహారం వారైనా పశువులు వృద్ధికావాలని చూడాలి కోళ్లు, కోడిగుడ్లు, చేపలు, ఆహారం కాదా? గొర్రెలు ఆహారంకాదా? గొర్రెలపెంట సంపదకాదా? వీటన్నిటికి పచ్చిక గ్రాసం అవసరం మొన్న ఒక రిపోర్టు వచ్చింది— 1 చెయ్యి ఎకరాల భూమిలోపల 751 cattle population ఉన్నదని చెప్పారు అయితే వాటికి నోరులేదు, represent చేయజాలవు, అసెంబ్లీకి రాజాలవు, వాటిని రక్షించేది ఎవరు? ఇప్పుడు దున్నే ఎడ్లసంఖ్య తగ్గుతోంది 1 చెయ్యి ఎకరాలలో 34 మాత్రమే దున్నే ఎడ్లు ఉన్నవి. పశువులకు తగినంత మేత ఉండాలంటే ఇప్పుడున్న భూమి సరిపోదు హరిజనులమీద ద్వేషమని కాదు, ఉపన్యాసాలద్వారా వారి పరిస్థితి బాగుపడదు జరుగుతున్నవి ప్లానింగ్ కమీషన్ డిసైడ్ చేసింది, పార్లమెంట్ డిసైడ్ చేసింది, స్టేట్ గవర్నమెంటు decide చేసింది—ఏమంటే— మూడవ ప్రణాళిక అంతానికి భూమిమీద నేద్యం చేసేవారు 60% కంటె ఎక్కువ population ఉండకూడదని అమెరికాలో 12%, రష్యాలో 20%, ఉన్నప్పుడు మనదేశంలో 80%, 90% వరకఉంటే మిగతా 10%మధురిశ్రమలు, వ్యాపారం, వాణిజ్యం, వప్పుకెప్పుతారా? ఒక హరిజనుని దగ్గ

రకు పోయి నీకు ఐదెకరాల ఆక్కడకడకాని భూమి కావాలా, లేక, నెలకు 80 రు ల జీతం వచ్చే ఉద్యోగం కావాలా అని అడగండి ఆప్పుడే తెలిసిపోతుంది ఆ సంగతి ఈ సమస్య వేరే విధంగా పరిష్కారం కావాలి రెవిన్యూమినిస్టర్ గారు సీనియర్ మినిస్టర్, అనుభవమున్న మినిస్టర్ గారు కనుక, వారికి నేను మనవి చేస్తున్నాను ఇంత వరకు ఆ భూములు తను స్వాధీనంలో అట్టేపెట్టుకొని సేద్యం చేసుకొంటున్న సేద్య గాళ్ళనుమాత్రం భూములనుండి తొలగించకండి వాళ్ళకు అన్ని సౌకర్యాలు ఇవ్వండి భూమిలో ఎంతశక్తి ఉన్నదో, ఆ శక్తినంతా తీసుకొని దాంతో మనం లాభపడక పోతే లాభం లేదు శాసనసభ్యులలో ఎవరైనా తెలివికలవారు ఉంటే, వారినే ఎక్కువసార్లు మాట్లాడనిస్తాము. ఆయన తెలివితేటలు, ఆయన అమూల్యమైన సల హాలు మనకు తెలియాలని అలాగే భూమిలోపల ఉన్న శక్తినంతా మనం వశపరుచుకొని లాభపడాలి ఇవాళ భూమిలో ఎకరానికి వన్ ఫోర్త్ టన్ పంట మనకు పండుతోంది, భారతదేశంలో 32 కోట్ల ఎకరాలలో 8 కోట్లటన్నుల పంట పండుతున్నది అదే నిష్పత్తిలో ఆంధ్రదేశంలో 80 లక్షల టన్నుల ధాన్యం ఉత్పత్తి అవుతున్నది అదేవిధంగా మనం కృషిచేసి 32 కోట్ల ఎకరాలకు 32కోట్ల టన్నుల ధాన్యం పండించవచ్చును అమెరికాలో ధాన్యం, బియ్యం సముద్రంలో పార పోస్తే— మనం ఇసుకలో గంగలో, గోదావరిలో కలపవచ్చును మనం అంత ఉత్పత్తి చేయవచ్చును కనుక, మనం ఇంటెన్సివ్ కల్టివేషన్ చేసి, ఉన్న భూమిలో ఎంత పంట రాగలుగుతుందో, అంత పంట తీసే ప్రయత్నం చేయాలిగాని— భూములు పంచండి, భూములు పంచండి అని ఏదో నినాదం తీసుకొని, ఆ నినాదంతో ఒకరిపైన ఒకరు ఓవర్‌టేకింగ్ చేసుకొంటూపోతే, అది దేశానికి శుభసూచకం కాదు మన ప్రభుత్వం జనరల్‌గా ఒక డిసిషన్ తీసుకోవాలి ఫారెస్టు ఎక్స్‌పర్ట్స్, ఎగ్రికల్చరల్ ఎక్స్‌ఫర్ట్స్, వెటరినరీ ఎక్స్‌పర్ట్స్— మొదలైన ఎక్స్‌పర్ట్స్ అందరితో ప్రభుత్వం ఒక కమిటీని వేసి, ఆలోచించి, పూర్తిగా యీ సమస్యను పరిష్కారం చెయాలి ప్రతినిత్యం ఎవరోఒకరు ప్రశ్న వేయటం, రిజల్యూషన్ తేవటం, స్పీచ్ ఇవ్వటం— పేపర్స్‌లో పెద్ద ఎడ్వర్‌టయిజ్‌మెంట్స్— ఏమి టిదంతా ? మనం అంతా పో చేస్తున్నామా— అనిపిస్తుంది మనం ఒకరినొకరు మోసం చేసుకొంటున్నామా ? దేశాన్ని మోసం చేస్తున్నామా? అందువల్ల ప్రభుత్వం దయచేసి ఎక్స్‌పర్ట్స్ కమి టీని వేసినట్లయితే యీ దేశంలోని మూలసమస్యలు పరిష్కారమవుతాయని ఆశిస్తూ, విరమిస్తున్నాను.

శ్రీ పి. సుందరయ్య —అధ్యక్షా, వారికి కడుపునిండా తినటానికి ఉంది అందుచేత ఇతరులగురించి చాలా తేలిగ్గా మాట్లాడటానికి వీలవుతుంది

మిస్టర్ స్పీకర్ —మీరు తీర్మానమును బలపరుస్తున్నట్లూ? లేక వ్యతిరేకిస్తున్నట్లూ?

శ్రీ ఎం. రాంగోపాల్ రెడ్డి — నా ఉపన్యాసంలోని భాగాలు యీ రిజల్యూషన్ మూవ్ చేసినవారికి అనుకూలంగా ఉంటే, వారు తీసుకోవచ్చును నాకేమీ అభ్యంతరం లేదు

శ్రీ కె. పున్నయ్య (పాండూరు) —అధ్యక్షా, ఇవాళ చాలా పెద్ద పెద్ద విషయాలు చర్చించటం చాలా సంతోషమే అయితే మనం ప్రస్తుతం చర్చిస్తున్నటువంటి విషయం కేవలం బంజరుభూముల విషయం మాత్రమేనని నేను అనుకొంటున్నాను నిజానికి యీ విషయం పరిశీలన చేయవలసిన విషయమే ఈ మధ్య పండిట్ జవహర్‌లాల్ నెహ్రూగారు మనదేశంలో ఎంత జనాభా అయితే ఉన్నదో అన్ని సమస్యలు ఉన్నవని చెప్పారు మనదేశంలో సంపదగురించి ఆలోచిస్తే సంపద బ్రహ్మాండంగా ఉంది మన దేశంయొక్క నాగరికతగురించి ఆలోచిస్తే, ప్రపంచంలోని అన్ని దేశాలకంటే మించిన నాగరికత మనం ఒకప్పుడు అనుభవించిన సంగతి మనకు తెలుసు ఈ విధంగా మాట్లాడుకొంటే మనం ఎక్కడెక్కడకో పోతాము అవన్నీ ఎక్కడమికోగా చాలా సంతోషంగా ఉంటాయి అవి చర్చకుతగ్గ విషయాలే కాని ప్రస్తుతం మన ముందు ఉన్నది చాలా చిన్న సమస్య అని నేను అనుకొంటున్నాను బంజరుభూముల విషయం మనఎదుట ఉన్నది ఈ బంజరుభూముల విషయమై ప్రభుత్వం ఏమీ పని చేయటం లేదా? అని ఒక ప్రశ్న బంజరుభూముల గురించి ప్రభుత్వం ఒక ప్రత్యేక సిబ్బందినివేసి, ఆ కార్యక్రమమంతా ఒక సంవత్సరంలో చేయాలని నిర్ణయం చేయటం జరిగింది అసలు ప్రభుత్వం ఈ బంజరుభూముల పంపకానికి ప్రత్యేక సిబ్బందిని ఏర్పాటుచేసి, ఆ కార్యక్రమం ఒక సంవత్సరంలోపల పూర్తిచేయాలని నిబంధన పెట్టటం తప్పు అని నేను అనుకొంటున్నాను ప్రభుత్వం ఈ విధంగా ఖచ్చితమైన కాలనిర్ణయం చేయటంబట్టి సమస్యలు ఎక్కువైనాయి. సెటిల్‌మెంట్ డిపార్ట్‌మెంట్ కూడా ఈ ఎస్టేట్సు ఎబాలిషన్ అయినతర్వాత — ఈ సెటిల్‌మెంట్ జరగటానికి 4, 5 సంవత్సరాలు పైము ఏర్పాటుచేయటంవల్ల అసలు సెటిల్‌మెంట్ వ్యవహారం ఎటుప్రక్క తేలకుండా ఉంది ఇంకా చాలా విషయాలు పరిష్కారం కావుండా ఉన్నాయి. అలాగే బంజరుభూముల సమస్యనుకూడా ఒక సంవత్సరంలో పరిష్కారం చేయాలని చెప్పటం జరిగింది అందువల్ల అవి పరిష్కృతం కావుండా ఉండిపోవటం జరిగింది దీనికి కొన్ని సిద్ధాంతాలు ఉన్నాయి. అబ్‌జక్షనబుల్

అయినవాటికి విచారణజరిపించాలని, అబ్‌జక్షనబుల్‌గా లేనటువంటివాటికి ఎసైన్‌మెంట్ జరిపించాలని సిద్ధాంతం ఉంది అబ్‌జక్షనబుల్ అయిన కేసులను ఒక్కొక్కటి పరిష్కారం చేయాలంటే కనీసం 4, 5 మాసాలైనా పడుతుంది ఒక్కొక్క కేసు పరిశీలించి అబ్‌జక్షన్స్ ఆన్నీ వెరిఫైచెసి, ఎంక్వయిరీచేసి తుదినిర్ణయం చేయాలంటే కనీసం ఆరుమాసాలు పడుతుంది అటువంటప్పుడు ఒక సంవత్సరం లోపల మీరంతా ఈ సమస్య పరిష్కారం చేయాలని నిర్ణయం చేయబట్టి ఈ ఎసైన్‌మెంట్ సందర్భంలో చాలా అవకతవకలు జరుగుతున్నాయి మా జిల్లాలో ఉన్న అనుభవం బట్టి చెబుతున్నాను బంజరుభూముల సమస్య కేవలం హరిజనులకు సంబంధించిన సమస్యగానే ఆలోచించటం జరుగుతున్నది శ్రీకాకుళం జిల్లాకు సంబంధించినంతవరకు – అక్కడ ఉన్న హరిజనులకు బంజరుభూములు ఇప్పించి ఉంటే, అసలు సమస్య ఉండనే ఉండదు ఆ జిల్లాలో, హరిజనులలో నాలుగోవంతు మందికైనా బంజరుభూములు లభించినవా అన్న సందేహం నాకు ఉన్నది అక్కడ ఉన్నవారంతా పేదవారు ఆ జిల్లాకు సంబంధించినవారు అన్ని కులాలకు సంబంధించిన landless labour గానే ఉన్నారు కాబట్టి బంజరుభూముల సమస్యను కేవలం హరిజనులకు సంబంధించిన సమస్యగా భావించుకొని, దానికి విపరీతమైన అభిప్రాయాలు తెలియజేయటం సరైంది కాదు కొందరు సభ్యులు ఈసిపాయిలు, జవాన్లకోసం ప్రభుత్వం ఎసైన్‌మెంట్ అంతా ఆపేశారనే అభిప్రాయం నెలిబుచ్చటం జరిగింది కాని ప్రభుత్వం fresh applications తీసుకోకూడదనే తాఖీదు ఇచ్చింది "old cases ఆపకూడదు, old cases dispose off చేయండి, fresh applications తీసుకోవద్దు" అని ప్రభుత్వం G O ల ద్వారా కలెక్టర్స్‌కు instructions ఇవ్వటం జరిగింది fresh applications తీసుకోకూడదనే సిద్ధాంతం అందరూ అంగీకరిస్తున్నటువంటిదే బ్రహ్మాండమైన త్యాగాలుచేస్తూ దేశరక్షణకు పాటుపడుతున్న జవాన్లకు భూమి ఇవ్వకూడదనటానికి ఎవరికీ తాహతు, అర్హత లేదు ప్రభుత్వం అన్ని విషయాలు ఆలోచించి fresh applications తీసుకోకూడదని ఖచ్చితంగా తాఖీదులివ్వటం జరిగింది "old cases dispose-off చేయండి" అని చెప్పటంలో కొన్ని లొసుగులు ఉన్నవి "old cases" నిర్వచనంలో ఉన్న చిక్కులవల్ల, స్థానికాధికారులు అసలు ఎసైన్‌మెంట్ అంతా stop చేయటం జరిగింది. "old cases" అన్న G O మన మంత్రిగారి దగ్గర ఉండే ఉంటుంది–వారు తమ జవాబులో చెబుతారని ఆశిస్తున్నాను. ఆ G. Oలో కొన్ని కేటగిరీస్ ఏర్పాటుచేశారు–"వీటిని ఎసైన్‌మెంట్ చేస్తారు" అన్నది కూడా లేకపోయింది ఎంక్వయిరీ జరిపించిన తర్వాత

కొన్ని objections వస్తాయి ఆ objections విచారణ కొరకు కొంతకాలం జరిగిపోతుంది ఆదంతా జరిగి విచారణ అంతా పూర్తయి డిస్పోజ్-ఆఫ్ చేస్తున్న పరిస్థితిలో ఈ "ban" అన్నది రావటం జరిగింది ఇక ఎసైన్‌మెంట్ stop అన్న అభిప్రాయంతో స్థానికాధికారులు ఒక విపరీతమైన వాదన తీస్తున్నారు కొన్నికేసులు గురించి చెబుతాను-మా జిల్లాకు సంబంధించి ఒక పర్టిక్యులర్ కేస్‌లో "conversion of porambokes into ayacuts" గురించి తహశీల్‌దార్ కలెక్టర్ గారికి వ్రాశారు-అది R D O ద్వారా వెళ్ళాలి-R D O దగ్గర మూడు నాలుగు మాసాలు పట్టింది చివరకు కలెక్టర్ దగ్గరకు వెళ్ళింది కలెక్టర్ గారు "conversion of porambokes into ayacuts" అని ఆర్డర్స్ పాస్ చేసి, ఆ కాగితం తహశీల్‌దార్ దగ్గరకు వెళ్ళినపుడు ఈ "ban" అన్నది వచ్చింది ఆఆర్డర్ ఒక నెల క్రిందటనే వచ్చిఉంటే ఎసైన్‌మెంట్ జరిగిపోయి ఉండును కాని దురదృష్టవశాత్తు మన ban వల్ల ఆ case ఆగిపోయింది "అది old case క్రింద-ఎలా అవుతుంది? ప్రస్తుతం ఉన్న G O ప్రకారం దానిని fresh case క్రింద తీసుకొన్నాము కాబట్టి, ఇవ్వటానికి వీలులేదు" అని అంటున్నారు ఇంకో కేసు సంగతి చెబుతాను-P W D వారి abandoned tank ఉన్నది దాని ప్రక్కన నాగావళిచానల్ వెడుతున్నది దానిద్వారా అక్కడ నీరు తీసుకోవటం జరుగుతున్నది అది abandoned tank అని ఇదివరకే declare అయి ఉంది. P W D. వారు ఇక "no objection" సర్టిఫికేట్ ఇస్తే ఎసైన్‌మెంట్ ఇస్తామని తహశీల్‌దార్ అన్నారు "no objection" సర్టిఫికేట్ కోసం P W D ఎగ్జిక్యుటివ్ ఇంజనీర్ క్రింది ఆఫీసర్స్ దగ్గరకు వెడితే, అక్కడ సర్టిఫికేట్ రావటానికి కొంతకాలం పట్టింది చివరకు "no objection" సర్టిఫికేట్ "obtain" చేసిన తర్వాత-ఎసైన్‌మెంట్ ఆగిపోయింది అది old case క్రిందకు వస్తుందా? రాదా? పాల కొండ తాలూకాలో ఇలాంటివి 15 కేసులు ఉంటాయి ఆ 15 కేసులు dispose-off చేస్తే సరిపోతుంది వాటన్నింటికి "no objection" సర్టిఫికేట్స్ obtain చేయటం జరిగింది objection లేనప్పుడు అలాంటివన్నీ dispose-off చేయవచ్చును కాని ban అని చెప్పి క్రింది అధికారులు చెబుతున్న అభిప్రాయాలు, ప్రభుత్వం యొక్క ప్రతిష్ఠకు భంగం కలుగజేసే రీతిగా ప్రచారానికి వస్తున్నాయి కాబట్టి ప్రభుత్వమువారు "fresh applications తీసుకోకూడదని, పాత కేసులు ఏసైతే ఇదివరకు విచారణచేసి ఎసైన్‌మెంట్ చేసే స్టేజ్‌లో ఆగిపోయాయో, అలాంటికేసులను వెంటనే dispose-off చేయవచ్చునని" తాఖీదు ఇస్తే ఈ సమస్య పరిష్కారం అవుతుందని నా అభిప్రాయం రాజకీయ బాధితులను గురించిమాడా గౌ సభ్యులు కొన్ని

అభిప్రాయాలు చెప్పారు అట్లాంటి అభిప్రాయాలు చెప్పటం శోచనీయమైన పరిస్థితి అని నేను అనుకొంటున్నాను వారికి రాజకీయ బాధితుల ఎడల ఇంత అక్కసు ఏమిటి? వారు దేశానికి సేవచేయటం లేదా? వారు దేశ స్వాతంత్ర్యపోరాటములో పాల్గొనలేదా? దేశసేవచేసి, స్వాతంత్ర్యపోరాటంలో పాల్గొన్నవారికి భూములు ఇవ్వకూడదని చెప్పటం శోచనీయమైన పరిస్థితి అది హరిజనుల పేరుతో జరగడమన్నది చాలా బాధాకరమైన విషయము అది మేము అంగీకరించలేక పోతున్నామని స్పష్టంగా తెలియజేస్తున్నాను హరిజనుడు రాజకీయ బాధితులకు భూములివ్వకూడదని చెబుతున్నాడు అన్న భావం మాత్రం తీసుకోకూడదు

శ్రీ జి. బాపనయ్య —హరిజనులు చేస్తున్న భూములు రాజకీయ బాధితులకు ఇవ్వవద్దని చెబుతున్నాము

శ్రీ కె పున్నయ్య —Rulesలోనే, Harijan encrocherగాని landless encroacherగాని ఉంటే అలాంటివాళ్ళను తొలగించి రాజకీయ బాధితులకు యివ్వాలని చెప్పిన సిద్ధాంతం ఎక్కడా లేదు ఖచ్చితమైన తాఖీదులు యిదివరకు యివ్వబడినాయి అలాంటిది ఏదైనా ఉంటే ప్రభుత్వదృష్టికి తీసుకురావచ్చును వాటిని పరిష్కారంచేసేందుకు వీలు అవుతుంది.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య —గవర్నమెంటు లెక్కలలో, హరిజనులుగాని, మరెవరైనగాని occupy చేసి ఉంటే— కాంట్రాక్టువాడు నేను జైలుకు వెళ్ళివచ్చాను అని apply చేస్తాడు అప్పుడు జైలుకు వెళ్ళివచ్చినవారికి యివ్వమంటారా లేక అంతకుముందు ఉన్నవాడికి యివ్వమంటారా?

శ్రీ ఎన్ సంజీవరెడ్డి —Theoretical questions ప్రభుత్వానికే answer చేయడం కష్టం పున్నయ్యగారు ఎట్లాచేస్తారు? Specific instructions ఉంటాయి. ఎవరైనా occupationలో ఉంటే- అలాంటివి political sufferersకు యివ్వకూడదు అదే యివ్వాలని ఏమి ఉన్నది, విశాలమైన భూమి ఉన్నది అతనినే తొలగించి యివ్వాలని ఎక్కడ ఉన్నది? Specific instructions యిచ్చాము. సాగులోఉంటే చాలు Rare cases లక్షలో ఒకటిఉంటే అదిపట్టుకు చెపితే ఏమి లాభం?

శ్రీ కె పున్నయ్య —రెండవది, హరిజనులకు బంజరు భూములు యిచ్చి నప్పటికీ వారు సాగుచేసుకోలేరు వ్యవసాయం అంటే యిది ఒక పెద్ద industry సామాన్యమైనది కాదు ఈ industryని నిర్వహించడం సాధ్యం కాదు పేద వారు చేసుకోలేరు అని ఒక అభిప్రాయం ఉన్నది చేసుకోలేరుకాబట్టి వారికి యివ్వ కూడదనే సిద్ధాంతం వచ్చినది మొట్టమొదట అందరు యిలాంటి పరిస్థితిలో ఉన్న వారేనని నేను అనుకుంటున్నాను ఎక్కడో కొంతమంది landlords తప్ప చిన్న చిన్న రైతులు, పేదవాళ్ళు అంతా సెమ్మది సెమ్మదిగా భూములు ఆక్రమించుకొని, పట్టాలు సంపాదించారు లేకపోతే Land Encroachment Act రానేరాదు ఈ విధంగా occupy చేసినవాళ్ళ rightsను protect చేసేదానికొరకే Land Encroachment Act సృష్టించబడింది పెద్ద రైతులు అనబడేవారు చాల మంది అవిధంగా భూములు ఆక్రమించుకొన్నవారే వారికి rights protect చేశారు Protect చేసినతరువాత పట్టాలు యివ్వడం జరిగింది దానికి తగినటు వంటి సలహాలు చెపితే బాగా ఉంటుంది. వ్యవసాయం చేసేటటువంటి పరిస్థితిలో ఉన్నారు అంటే — వారికి land improvement loans ఉన్నాయి తక్కావి loans ఉన్నాయి Subsidy Well Schemes ఉన్నాయి ఈ సౌకర్యాలు వారికికూడ యివ్వవచ్చునని సలహాలు యిచ్చి ఉంటే బాగుంటుంది (Interruption) విరికికూడ అవకాశం ఉన్నదని మంత్రిగారు చెపుతున్నారు నేను తాసిల్దారుతో మాట్లాడినాను Collectorతో మాట్లాడినాను అలాంటి అవకాశములేదని వారు చెపుతున్నారు D ఫారమ్ పట్టాలు యిచ్చారు అవి permanent pattasగా పరిగణించడానికి వీలులేదు కాబట్టి అటువంటి సౌకర్యాలు కలిగించడానికి వీలులేదని వారు చెపుతున్నారు మంత్రిగారు యిప్పుడు చెప్పిన అభిప్రాయం చాల సమంజస మైనది వారు ఖచ్చితమైన instructions క్రింది అధికారులకు యిస్తే బాగా ఉంటుంది' చాలమంది హరిజనులు ఈ assignment scheme క్రింద భూములు సంపాదించుకోవడం జరిగింది వాటన్నిటికి D Form Pattas యివ్వడం జరిగింది అవన్నీ cultivation చేయడం జరిగింది వారు వ్యవసాయం చేయకపోతే బుల్లి శాబుగారిలాంటివారో లేక పెద్దపెద్ద రైతులు వారిదగ్గరకు వెళ్ళి మీరు వ్యవ సాయం చేసుకోలేరు కాబట్టి మాకు యిచ్చే యండి అని nominal rates యిప్పించి వారి భూములు తీసుకోవచ్చును అందుచేత వారికి యిచ్చిన 2 ఎకరాలు మూడు ఎకరాలు వ్యవసాయం చేసుకోడానికి తగిన సౌకర్యాలు కలుగజేస్తే సంతో షంగా ఉంటుంది ఈ విషయంలో పెద్ద తర్జనభర్జన చేయవలసిన అవసరం లేదు ప్రభుత్వం చేయవలసినదంతా చేస్తూ ఉన్నది కొన్ని కారణాలచేత assignment

stop అయింది పెద్ద సిబ్బందిని ఏర్పాటు చేసుకున్నప్పుడు ఒక నెలలో కావలసిన enquiries నాలుగుమాసములు ఎందుకు తీసుకోవాలి రెవెన్యూ ఇనస్పెక్టర్లపైన తాసిల్దారులపైన ఎందుకు action తీసుకోకూడదు? Action తీసుకొనేదానికి ప్రభుత్వం పూనుకుంటుందా ? వారియొక్క delay వల్లనే Assignment scheme అంతా ఆగింది కాని వీరు దరఖాస్తు పెట్టలేదు అనే సిద్ధాంతానికి ఏమీ అవకాశం లేదు అలాంటి కేసులు అన్నీ బాగా ఆలోచనచేసి, ఒక్కొక్క జిల్లాకు ఎన్ని కేసులు ఉన్నాయో చూసి Every case can be decided on merits Fresh cases cannot be received Old cases can be disposed of on merits అని generalగా instructions యిచ్చి G Os పంపించితే ఈ సంవత్సరం పరిష్కారం అవుతుందని నేను ఆనుకుంటున్నాను మొత్తంమీద ప్రభుత్వం చేయవలసినదంతా చేస్తున్నది చేయకూడదనే సిద్ధాంతంలో ప్రభుత్వం లేదు చేయడానికి పూనుకుంటున్నది చేయగలుగుతున్నది Assignment scheme యింకా పూర్తికాలేదు కాబట్టి ప్రతిపక్ష సభ్యులను తీర్మానాన్ని ఉపసంహరించుకోవలసిందని ప్రార్థిస్తున్నాను

శ్రీ ఎస్. ఆర్ దాట్ల —అధ్యక్షా, మిత్రులు వేమయ్యగారు, సత్యనారాయణగారు ప్రవేశపెట్టిన తీర్మానాన్ని బలపరుస్తూ మా జిల్లాకు సంబంధించినంతవరకు కొన్ని విషయాలు తమద్వారా ప్రభుత్వదృష్టికి తీసుకురాదలచుకున్నాను మా జిల్లాలో ఉన్న రకరకాల విషయాలలో కొన్నిమట్టుకుమాత్రమే చెప్పడానికి ఉన్న వ్యవధి సరిపోతుంది కాబట్టి కొద్దిమాత్రమే ప్రభుత్వదృష్టికి తీసుకురాదలచుకున్నాను పోలవరం తాలూకాలో జీలుగుమిల్లి ఫిర్కాలో 12వేలు, జంగారెడ్డి కవ్వాపురం మొదలైన ప్రాంతాలలో యించుమించుగా రెండువేల ఎకరాల భూములు ఉన్నాయి అందులో కాలనీలు ఏర్పాటుచేస్తాము అంటారు ప్రభుత్వం యింతవరకు ఏమీ చేయలేదు చుట్టుపట్ల గ్రామాలలోఉన్న ప్రజలు ఆక్రమించుకొని తాత్కాలికంగా దున్నుకొంటారు అంటే అది చేయనీయరు. అందుచేత ఆ భూములు అలాగే ఉండిపోయినాయి అలాగే ఉండిపోవడంవల్ల రికార్డులు ఎలాగ తయారు అవుతున్నాయి అంటే— ఒక ఉదాహరణ చెపుతాను లక్ష్మణగూడెంలో సర్వే నంబరు 105 ఉన్నది అది assessed waste నోయఉన్న పెద్దగైతు ఇది నా భుక్తంలో ఉన్నదని ఇంకొకరికి అమ్మివేశారు దస్తావేజు అయిపోయింది అది waste land గదా అని 1500 మంది హరిజనులు దానిలో ప్రవేశిస్తే, ఆయన నా క్రియ దస్తావేజు ఉన్నదని కోర్టులో దావాలుచేస్తే కోర్టుకూడ ఆ దస్తావేజు చూసి 1500 మంది హరిజనులను తొలగించివేసినది తీరాచూస్తే ఆ నంబరు పూర్తిగా

గవర్నమెంటుయొక్క waste land ఆయనకు అమ్మకోడానికి హక్కులేదు 20 వేలు 30 వేల ఎకరాలు ఉన్నది కాలనీలు ఏర్పాటు చేయరు పేదలకు యివ్వరు అసలు చేయలేదని మిత్రులు ప్రసాదరావుగారు అన్నారు అసలు చేయ లేదని కాదు, చేయవలసింది చేయలేదు 20 వేల ఎకరాలు ప్రభుత్వము పట్టించు కోక పోవడమువల్ల ఈ విధంగా బంజరుభూములు ఖాళీగా ఉండిపోవడం అనేది కళ్ళారా చూస్తున్నవిషయం Taken over గ్రామాలు ఉన్నాయి ఉదాహ రణకు పోలవరంతాలూకాలో ఉజ్జాయింపుగా 20వేల ఎకరాలు బంజరు భూమి ఉన్నది దానిని యింతవరకు సర్వే చేయించరు చేస్తున్నవారికి పట్టాలుయివ్వరు కొన్నిగ్రామాలలోమాత్రమే సర్వే జరిగింది అక్కడ ఏమి జరుగుతున్నది అంటే చిరకాలంగా సాగుచేసుకుంటున్నవారిని తొలగించి నోరుఉన్నవారు తమ పేరమంజూరు చేసుకుంటున్నారు పోలవరంతాలూకాలో తాలూకా headquarters అయిన పోలారం townలోనే 20 సంవత్సరాలనుంచి గొల్ల కులస్థుడు ముసలయ్య అనే అతను సాగుచేసుకుంటూ ఉంటే — సర్వేచేసినవారు గ్రామమునసబు ఏకమై గ్రామమునసబు పేర పట్టా చేశారు అది కలెక్టరుగారికి report చేయడం, స్థానిక M L A గారు చెప్పడం యివన్నీ చేసినందువల్ల pending లో ఉన్నది అది గవర్నమెంటు level వరకు వస్తుంది అటువంటి అక్రమ్ధ చేయబట్టే యిటువంటి అన్యాయాలు జరగడానికి అవకాశం కలుగు తోందని తమద్వారా ప్రభుత్వానికి చెప్పదలచుకున్నాను ఉప్పుటేరు బంజరు ఉన్నది ముఖ్యంగా గొల్లపాలెం ప్రాంతంలో ఉన్న భూముల సంగతి యిదివరకు నేను చెప్పడం, ఒకసారి గౌరవనీయులైన రెవెన్యూ మంత్రిగారు స్వయంగా C A D కంపెనీవారి దగ్గరకు వెళ్ళి చూసిరావడం జరిగింది కొన్ని వేల ఎకరాలు దానికి ప్రభుత్వం లక్షల రూపాయలు ఖర్చుపెట్టి ఇరిగేషన్ కాలవలు, drainage system ఏర్పాటుచేశారు అది పేదలకుయిచ్చి ఎకరం ఒకటికి 8 బస్తాలు మొదలు కొని 12 బస్తాలవరకు మక్తా తీసుకుంటున్నారు సొసైటీ పేరుతో, ఇదివరకు పెద్ద పెద్ద అగ్రహారీకులై లక్షలు కలిగి ఉన్నవారు పూర్వం పెద్ద అగ్రహారీకులు, ఈనాం దారులు అయినవారు సొసైటీ పేరుతో పెద్ద పెద్ద రైతులకు అంటకట్టడం జరుగుతున్న దనేసంగతి అందరకు తెలిసినదే అటువంటి పెద్ద పెద్ద భూఖండాలను ప్రభుత్వమే లక్షలకొలది ఖర్చుపెట్టి Irrigation, Drainage ఏర్పాటు చేసినదానిని పేద రైతు కు యివ్వడం యిష్టంలేకపోయినా సిపాయిలకు యివ్వడంకోసం ఎందుకు నిర్ణ యించలేదు? మళ్ళీ మొన్ననే leaseను పొడిగించడం జరిగింది ఇది చాల విచార కరమైనసంగతి అని తమద్వారా ప్రభుత్వానికి చెప్పదలచుకున్నాను

ఆలాగే, ఆటుప్రక్కన వందలాది ఎకరాల బంజరుభూమివుంటే దానికి ప్రభుత్వం కాల్వలు త్రవ్వించి, అయిదారు కంపెనీలకు యిచ్చింది ఆ కంపెనీలవారు ఏమి చేస్తున్నారు ? ఎవరో నోరు వున్నవారు ప్రభుత్వాన్ని ఆశ్రయించి కంపెనీలు ఏర్పాటు చేయడం, మామూలుగా షేర్ ధనమేగానుండా, రైతులనుండి లంచాలు తీసుకుని ఆ సంవత్సరం వారికుండనివ్వడం, మరుసటి సంవత్సరం వారిని వెళ్ళగొట్టి యింకొకరి నుండి షేర్ ధనం సంపాదించడం, లంచాలు తీసుకొనడం యీ విధంగా జరుగుతున్నది. అందుచేత అక్కడ ఏ రైతులైతే సేద్యం చేస్తున్నారో వారికి ఒక్కొక్కరికి రెండున్నర ఎకరాలచొప్పున పట్టాలుయిచ్చి, ఆ విధంగా పట్టాలు పొందినవారితో సొసైటీగా ఏర్పాటుచేసినట్లయితే, వారు కొంతవరకు ఆ ఫలితాన్ని పొందడానికి అవకాశ ముంటుంది లేకపోతే, యీ బంజరు భూములను కంపెనీలు, సొసైటీల పేరుతో నోరుగలవారు మాత్రమే వుపయోగించుకుంటారని మనవిచేస్తున్నాను, గొల్ల పాలెమునకు సంబంధించినవారు ప్రభుత్వానికి ఒక పిటిషన్ పెట్టుకున్నారు ఆది పరిశీలనలో వున్నదనుకుంటాను అక్కడ యించుమించు రెండువందల ఎకరాలు deforest చేసి రాజకీయబాధితులకు యివ్వడం జరిగింది అక్కడ ఒక్క తుప్పలేదు మొత్తం రమారమి రెండువేల ఎకరాల చక్క చిన్న చెట్లుకూడా ఏమీ లేవు ప్రభుత్వానికిగాని, ఫారెస్టు డిపార్టుమెంటుకుగాని దమ్మిడీకూడా రాబడి లేదు అక్కడి పేదప్రజలు గత నాలుగైదేళ్ళుగా పట్టాలు యివ్వమని ఆందోళన చేస్తున్నప్పటికి ప్రభుత్వం వారిదేమీ పట్టించుకొనినుండా deforest చేసి రాజకీయబాధితులకు యిచ్చివేశారు ఎక్కడెక్కడయితే ఫారెస్టుప్రాంతంగా లెక్కలలో వుండి, ఫారెస్టు డిపార్టుమెంటుకు ఏమాత్రం ఆదాయం రాకుండా వుంటుందో, ఆ ప్రాంతాన్ని వెంటనే deforest చేసి పేదప్రజలకు పట్టాలుయిస్తే అధికోత్పత్తికి చక్కని అవకాశం కలుగుతుందని, ఈ విషయాన్ని ప్రభుత్వం దృష్టిలోకి తీసుకోవాలని మనవిచేస్తున్నాను దానివలన అధికోత్పత్తికి దోహదం చేసినట్లవుతుంది, ప్రభుత్వానికికూడా ఎంతో ఆదాయం వస్తుంది కనుక యీ విషయంలో వెంటనే శ్రద్ధ తీసుకొనవలసిందిగా మరొకసారి ప్రభుత్వాన్ని కోరుతున్నాను

ఇకపోతే, కొల్లేరు భూముల విషయమున్నది. కొల్లేరు భూములగూర్చి తమకందరకూ తెలుసు అందులో రెండు రకాలున్నాయి స్థిరంగావున్న భూములలోని రైతులయి యింజనులు పెట్టుకోవడంచేత, కొంతమంది పలుకుబడి, డబ్బుగల వారు మేము కొలుస్తాం అని ఎకరానికి 8 బస్తాలవరకు తీసుకుంటూ కొల్లేరు భూముల లోను, సొసైటీలలోవున్న రైతులును, ఏక్ సాల్ కు లీజుకు తీసుకున్నవారిని exploit చేస్తున్నారు కనుక అక్కడ మనిషి ఒక్కింటికి రెండున్నర ఎకరాలు చొప్పున

పట్టాలుయిచ్చి, వారు యింజనులు కొనుక్కొనడానికిగాను తగు ఆర్థికసహాయము ప్రభుత్వం కలుగజేసినట్లయితే నోరుగల భూస్వాములనుండి యీ పేదరైతులను రక్షించినట్లు అవుతుందని తమద్వారా ప్రభుత్వమునకు మనవిజేసుకుంటున్నాను

ఇంక, ఏక్ సాల్ భూములున్నాయి ఇవి ఎప్పుడు మునిగిపోతాయో, ఎప్పుడు తేలతాయో తెలియదు కాని, ప్రతి సంవత్సరము పండుతాయి చాలా సారవంత మైనభూములు 25 బస్తాలవరకుకూడా పండుతాయి పట్టాలు యివ్వవలసిందిగా అక్కడివారు శరతరాలుగా అడుగుతుంటే యిస్తామని చెప్పడంతప్ప యివ్వడం మాత్రం జరగడంలేదు ఈ సంవత్సరం నేను భూస్వాములను, కాంగ్రెసు పెద్దలను ఆశ్రయిస్తే నాకు వస్తుంది ఆ తరువాతసంవత్సరం మళ్ళీ రాదు అందువలన ఒక సంవత్సరం చేపినతర్వాత వారు తిరిగి పొందడానికి అవకాశం లేకపోతున్నది ఎవరైనా తిరిగి వారికి తెప్పించియిస్తామని అంటే వారికి ఎకరానికి 4, 5 బస్తాలవరకు యివ్వవలసి వస్తున్నది చిరకాలంగా అక్కడ సాగుచేస్తున్నట్లుగా కరణంగారి లెక్కలలో, మునసబుగారి లెక్కలలో, కలెక్టరు లెక్కలలో వారు వుంటున్నప్పటికి తగుఫలితం పోతుందేమోనని స్థిరంగా వీరికి పట్టాలు యిప్పించే ప్రయత్నాలేమీ చేయడంలేదు సొసైటీలకు అప్పులు యివ్వడంలేదు, సొసైటీ మెంబర్సుకు అప్పులు యివ్వడంలేదు కాని, సొసైటీలో పెత్తనంచేసేవారి స్వార్థానికి మాత్రం యివి వుపయోగపడుతున్నాయని మనవిజేస్తున్నాను కనుక అక్కడ చిరకాలంగా సాగుచేస్తున్నవారికి పట్టాలుయిచ్చి, పట్టాలు పొందినవారిని సొసైటీలుగా ఆర్గనైజ్ చేసి, వారికి అవసరమైన పెట్టుబడి పెట్టి అగ్రికల్చర్ డిపార్టుమెంటుద్వారాగాని, కో ఆపరేటివ్ డిపార్టుమెంటుద్వారాగాని డైరెక్టుగా యీ పనులు చేయించి వారియొక్క టెక్నికల్ అడ్వయిజ్‌తో వ్యవసాయం చేయిస్తే కొంతవరకు ఉపయోగం జరుగుతుందన్నది నా ఉద్దేశం

ఇంకొక చిన్న విషయం. రాజకీయబాధితులకు తప్పనిసరిగా భూములివ్వాలనే వారిలో నేనుకూడా ఒకడిని మా సోదరులయొక్క బాధ ఏమిటంటే- డబ్బున్నవారికి, పలుకుబడి వున్నవారికి యివి దక్కుతున్నాయితప్ప, నిజంగా కష్టపడినవారికి దక్కడంలేదని దీనిని అపార్థంచేసుకోవద్దని మనవిజేస్తున్నాను పేదవారి స్వాధీనంలోనున్న భూమిని మేమేమీ చేయమని ముఖ్యమంత్రిగారే చెప్పారు పశ్చిమ గోదావరి, తణుకు తాలూకా పెరవలి అనేగ్రామంలో 20 సంవత్సరాలనుండి సాగ చేసుకుంటున్న పేదవారిని వెళ్ళగొట్టి గ్రామ మునసబుకు యిచ్చారు కంతేరు అనే గ్రామంలో 16 సంవత్సరాలనుండి సాగుచేసుకుంటూ, పన్నులు, పెనాల్టీలు కట్టు

ఉంటున్నారు అది రికార్డులలోకూడా వున్నది ఆక్కడ కరణంగారు కాంగ్రెసు ముద్రతో వాటిని తీసుకున్నారు తమకందరికీ యీ విషయాలు తెలుసు భీమవరం తాలూకాలో దొడ్డనపూడి అనే గ్రామం వుంది 20 మంది హేదరైతులు 22 సంవత్సరాలనుండి అక్కడ సాగుచేసుకుంటున్నారు, వారినుండి కొత్తపల్లి చంద్రరాజు అనేవారికి యిచ్చేశారు ఆయన ఆవూరివాడుకూడా కాదు జువ్వలపాలెంవారు ఆయన మిత్రులు రంగరాజుగారికికూడా ఆవిషయం తెలుసు 'బాబూ మేముఎప్పటినుండో చేసుకుంటున్నాం'అని, ఆ 20నుంది సత్యాగ్రహం చేస్తే వారినిజైల్లోపడేశారు జైలునుండి తిరిగివచ్చినతరువాత అడిగితే మూడు సంవత్సరాలు ప్రభుత్వంఅక్కడ పోలీసులను పెట్టారు ఆ మూడుసంవత్సరాలు పోలీసులకు, ఆ భూములపై ఆదాయంకంటె రెట్టింపు ఖర్చు అయినది కాంగ్రెసు యం ఎల్ ఎ, అయిన రంగరాజుగారే ఆ విషయాన్ని ప్రభుత్వదృష్టికి తీసుకురావడం జరిగింది కాని, దురదృష్టవశాత్తు ఆ 20 మంది హేదరైతులుమాత్రం పోలీసువారి దౌర్జన్యంతో బయటనే వుండిపోవడం జరిగింది అసలు యీ కొత్తపల్లి చంద్రరాజు అసలైన కాంగ్రెసువాడా, ఫార్వర్డిస్టా, అనే విషయం నాకు తెలియదుగాని, ఆయన కాంగ్రెసువాడికాదు, ఏమీ త్యాగం చేయలేదు, పోలీసుబలంతో యిలా చేస్తున్నాడు అని పశ్చిమగోదావరి జిల్లా అంతా చెప్పుకుంటున్నారు ఈ విషయంపై వెంటనే దర్యాప్తు చేయవలసిందిగా కోరుతున్నాను, ఏళ్ళతరబడి సాగుచేస్తున్న హేదవారిని వెళ్ళగొట్టి ఎవరికో యివ్వడం న్యాయంకాదని, సరియైన ఆర్థికతగల రాజకీయబాధితులకు, వారు ఏ పార్టీవారయినా సరే, యివ్వమని మా వుద్దేశం

ప్లానింగ్ కమిషన్ చెబుతున్నది, మన వెంకటప్పగారు చెబుతున్నారు,—మన దేశానికి పునాది భూసంస్కరణలు అని "మనకాళ్ళు బలంగా లేకపోతే వాళ్ళు ఎంత బలం సంపాదించినా, మెదడు ఎంతబలంగా తయారై వాలాభంలేదు కాళ్ళు బలంగా లేకపోతే పడిపోవడం జరుగుతుంది" అని వారే చెప్పారు అందుచేత ప్లానింగ్ కమిషన్‌యొక్క సలహాను, వెంకటప్పగారి సలహాను పాటించడం కొరకు హేద వారికి బంజరుభూములలో పట్టాలుయిచ్చి యీ సమస్యను పరిష్కరించి, అధికోత్పత్తికి దోహదం చేయమని కోరుతున్నాను మీరు ఏమి చేస్తామని చెబుతున్నారో దానిని వారికోసం, దేశంకోసం ఆచరణలో పెట్టమని ప్రార్థిస్తూ యింతటితో సెలవు తీసుకుంటున్నాను

శ్రీ జి వెంకటేశ్వరులు (గుడ్లవల్లేరు) — అధ్యక్షా, నందిగామ తాలూకాలో సత్యవరం గ్రామంలో గుట్ట పోరంబోకులో దాదాపు 15 సంవత్సరాలనుంచి

తిమ్మసెట్టి వెంకమ్మ, కావాటి వీరయ్య అనువారలు ఆ భూమును పల్లంభూమిగా మార్చుకొని సేద్యం చేసుకుంటూ 10-11 బస్తాల ఫలసాయం తీసుకుంటూ జీవిస్తున్నారు పెసరమిల్లి కాంతయ్య, ఆయనభార్య—వారుభయులుకూడ న్యాయులు మాస్టరులు పెసరమిల్లి కాంతయ్యగారి తల్లి కృష్ణవేణమ్మగారి పేరుతో మూడవవంతు రాఘవపురం గ్రామాధికారికి కట్టుకొని బి ఫారం 1372 ఫసలీలో పుట్టించారు షెడ్యూల్డు ట్రయిబ్స్‌వారు 60–70 సంవత్సరాల వయస్సుగల వృద్ధుడు ఎకరం మాగాణికి 270 రూపాయల పెనాల్టీతోసహా విధించడం, ఆ దరిమిలా జమాబందీలో కూడ వారికి తెలియకుండా వుండడం, తరువాత షెడ్యూల్డు ట్రయిబ్స్‌వారికి ఆధికారులిచ్చే డబ్బు గ్రామాధికారులు అడగకపోవడం, రెవిన్యూ ఇన్‌స్పెక్టరువెళ్ళి గొడ్లు వగైరా జప్తుచేయడం జరిగింది ఆసైములో పెసరమిల్లి కాంతయ్యగారి తల్లి పేరుతో మూడవవంతు భూమికి 90 రూపాయలు వసూలుచేసే ప్రయత్నం భీభత్సంగా జరుగుతోంది ఈ సమయంలో పిల్లలమర్రి వెంకటేశ్వర్లుగారు, గౌరవ ఎం ఎల్ ఎ గారు గిరిజనులైన తిమ్మసెట్టి వెంకమ్మ, కావాటి వీరయ్యలను తీసుకువెళ్ళి నమస్కారము పెట్టించి మూడవవంతు అన్యాయంగా పెసరమిల్లి కాంతయ్యగారి తల్లి పేరుతో పెట్టించినారు ఆ భాగ్యాభర్తలిరువురు ఉద్యోగస్థులు కాగితాలలో ఎట్లా ఉంటే అట్లా చూచుకోవలసిందేతప్ప యింకేమీ మాట్లాడడానికి లేదంటున్నారు పిల్లలమర్రి వెంకటేశ్వర్లుగారు పేదలపార్టీ షెడ్యూల్డు ట్రయిబ్స్‌వారు 15 సంవత్సరాలనుంచీ చేసుకొంటున్న భూమిలో 3వ వంతు 1372వ ఫసలీలో కృష్ణవేణమ్మ పేరుతో పెట్టడం న్యాయంకాదు 1371వ ఫసలీ బి ఫారం చూడమనిచెబితే అదేమీ వీలులేదు అని. మేము ఉభయులము తహశీల్దారు దగ్గరకు వెడితే మాకు యీవిధంగా సంభాషణ జరిగింది [redacted] జిల్లా కలెక్టరుకు అపీలు చేసుకున్నాము నేను అపీలు చేయించాను వారు పెనాల్టీ రద్దుచేయిస్తామని చెప్పారు, అది జరుగవచ్చు ఇకమీదట నైనా ప్రభుత్వంవారు ఆ సైలు తెప్పించుకొని విచారించి బి కృష్ణవేణమ్మ పేరుతో బుక్ చేయకుండా, అన్యాయం జరగకుండా చేస్తారని ఆశిస్తూ నేను విరమిస్తున్నాను

శ్రీ ఎ వెంకటేశ్వరరావు —అధ్యక్షా, ఈ సమస్యమీద చాలకాలం నుంచీ చర్చ జరుగుతున్నది బంజరుభూములను పేదలకు పంచిపెట్టాలనేది వున్నది. ఆంధ్రప్రదేశ్‌లో మొత్తం బంజరుభూమి ఎన్నిఎకరాలు వుందనేవిషయంలో ప్రభుత్వం వారుకూడ లెక్కలలో పొరపాటు ప్రకటించడం జరుగుతోంది. 1962లో మంత్రిగారు రెవిన్యూపద్దు ప్రతిపాదిస్తూ 7 లక్షల ఎకరాల బంజరుభూములున్నాయని ప్రకటిం

చారు 1958లో అసైన్‌మెంట్ రూల్స్ చర్చ సందర్భంలో కళా వెంకటరావు గారు రెవిన్యూ మంత్రిగా వుండగా తెలంగాణాలో 30 లక్షల ఎకరాలున్నాయని ఆంధ్రలో 12 లక్షల ఎకరాలున్నాయని— మొత్తం 42 లక్షల ఎకరాల బంజరు భూములు పంపకానికి వున్నాయని ప్రకటించారు, 1961-62 రెవిన్యూ అడ్మినిస్టేషను రిపోర్టులో యిచ్చిన లెక్కల ప్రకారం 10 లక్షల ఎకరాలు పంచిపెట్టటం జరిగిందనికూడా వ్రాశారు ప్రభుత్వం 10వేలనుండి 20 వేలవరకు అదనంగా పంపక చేసినట్లు వ్రాసుకోవడం జరిగింది ఇప్పుడు అత్యవసరపరిస్థితి రావడం, పంపకాల ఆపుచేయడం అందరికీ తెలిసిన విషయమే రెవిన్యూ డిమాండు ప్రతిపాదించినప్పుడు 7 లక్షల ఎకరాలు వున్నాయని చెబితే యీనాడు 25 లక్షల ఎకరాలు యింకా అదనంగా వున్నట్లుగా తోస్తున్నది ఈ 25 లక్షల ఎకరాలగురించి ప్రభుత్వం ఏమి చెబుతుందో బోధపడడంలేదు వారిచ్చిన రికార్డును, మెటీరియలునుబట్టి యీ అంచనాకు రావలసివస్తున్నది అసలు ఎంతభూమి వుంది ? ఇప్పటికైనా పరిశీలించాలి కల్టివబుల్ లాండ్ ఎంత, ఆక్యుపేషనులో ఎంత, ఇప్పుడు పంపకానికి లాయకీ అయిన భూమి ఎంత అనేది సరిగా పరిశీలించి సభ్యులకు తెలియజేయాలని మనవి చేస్తున్నాను వరంగల్ జిల్లా వర్ధన్నపేట తాలూకాగురించి చెప్పవలసి యున్నది అక్కడ ఫారెస్టు ఏరియా వున్నది చాలాకాలంనుంచి కోయలు దున్నుకొనే భూములు వున్నాయి అది రిజర్వ్‌ఫారెస్టు కాదు ఖారిజ్ కాతాలు గట్ నంబర్స్, పోరంబోకులు— మున్నగు భూములు చాలకాలంనుంచి వారు దున్నుకుంటున్నారు ఎవరు ఎన్ని ఎకరాలు దున్నుతున్నారో రికార్డులేదు ప్రతి సంవత్సరంకూడా కోయలు ఆందోళన చేయడం, వీరు రికార్డులు తయారు చేస్తామని చెప్పడం ఎంతభూమి ఉద్యోగం చేస్తుంటే అంతభూమికే శిస్తులు వసూలు చేస్తామని చెప్పడం జరుగుతోందేకాని పని జరగడంలేదు ఇంతవరకు వారికి పట్టాలు ఇవ్వలేదు ఎకరం దున్నుకొనేవారికి 2, 3 ఎకరాలకవేసే శిస్తులుకూడ వేసి వసూలుచేసిన సందర్భాలున్నాయి ఏజన్సీ ప్రాంతం—కోయలునివసించే అడవిప్రాంతంలోకి మైదానంప్రాంతం ప్రజలు వెళ్ళి ఆక్రమించుకోవడం, కోయలను బేదఖల్లు చేయడం, పట్టాలకొరకు ప్రయత్నం చేయడం జరుగుతోంది ప్రభుత్వంవారు అటువంటి ప్రాంతాలలోకి బయటివారిని రానీయం, బయటివారికి పట్టాలు యివ్వం అని ప్రకటిస్తూ జి. ఓ. యిచ్చారు అటువంటివారికి కూడ మళ్ళీ పట్టాలు యివ్వడం జరుగుతోంది. ఇటువంటివి చాల వున్నాయి. వీటిని గురించి ఆలోచించాలి పాపయ్యపేట అనేగ్రామం ఉన్నది అక్కడ ప్రభుత్వ

భూమి వేయి ఎకరాలు వున్నది 20 సంవత్సరాలక్రిందట కొంతమంది పట్టేదార్లకు వారిభూములు మైనూరులో తీసుకున్నామని కాంపెన్సేషనుక్రింద ఆభూమి యిచ్చామని ప్రభుత్వంవారు ప్రకటించారు. ఇదే ఫ్లోర్ మీదనుంచి ఒక ప్రశ్న సందర్భంలో ముఖ్యమంత్రిగారు ఆ పట్టాదార్లనుంచి మేము భూములు లీసుకోలేదు వారికి కాంపెన్సేషన్ సమస్య లేదు అని స్పష్టంగా చెప్పారు ఆ వేయి ఎకరాలలో దున్నుకుంటూ వున్న వందలాది కుటుంబాలకు 145 ప్రొసీడింగ్స్ పెట్టి – వారికి పోసిండా చేయడం జరిగింది 145 ప్రొసీడింగ్స్ డ్రాప్ అయినాయి ఆ భూములు పడవాయి పడి వున్నాయి కాంపెన్సేషనుగా పొందినవారికి ఆక్రమించుకోడానికీ, వెనుకనుంచి దున్నుకొంటున్నవారు ఆక్రమించుకోడానికీ అక్కడకు ఎప్పటికైనా పోతాగు ఏ సందర్భంలోనైనా అక్కడ తగాదాలు రావచ్చు ఇది ప్రభుత్వదృష్టికి తెచ్చాము ఇంతవరకుకూడా పరిష్కారం కాలేదు It has been said that it was not given as reserve forest, but it was given as compensation It should be rectified రాజకీయబాధితుల విషయమై ముఖ్యమంత్రిగారు చెబుతూ ఎవరైనా సాగుచేస్తున్న భూమిని రాజకీయబాధితులకు ఇవ్వడానికి వీలులేదు, సాగులోలేని భూములను మాత్రమే ఇస్తాము అన్నారు నరసన్నపేట తాలూకాలో నరసన్నపేట గ్రామంలో హరిజనులు సేద్యంచేస్తున్నభూమిని రాజకీయబాధితులకు ఇచ్చారు హరిజనులు దున్నుకుంటున్నట్లు రికార్డులో ఉంది మంత్రిగారికికూడా తెలుసు వారి possessionలోనే ఉందని అయినా ఇంతవరకు ఆర్డర్లు ఇవ్వలేదు. పోలీసు సహాయంతో వారిని తొలగించారు వారిమీద కేసులు పెట్టారు, జరిమానా వేయించారు విచారణలో ఆర్ డి వో పట్టా కాన్సిల్ చేయడానికి ప్రాసినట్లు తెలుస్తోంది ఎంతవరకు నిజమో తెలియదు, కలక్టరీ, గిరిజనవారులు అందరూ వారి possession ఉందని ఒప్పుకున్నారు ఒప్పుకున్నప్పటికి అట్లా జరిగింది అది ప్రభుత్వం ఇచ్చిన జి వో కూడా విరుద్ధమని మనవిచేస్తున్నాను బంజరుభూములను పేదలకు ఇవ్వాలని అంటున్నాము వాస్తవానికి పెద్దభూస్వాములు వాటిని అమ్ముకోవడం జరుగుతోంది ఇదివరకు ఎన్నోసార్లు అమ్ముకున్నట్లు ప్రభుత్వదృష్టికి వచ్చింది పిటీషన్లుకూడా ఇవ్వడం జరిగింది అయినా ఇన్ క్వయిరీచేయడం జరగలేదు ఇప్పటికికూడా వారి స్వాధీనంలోవున్న భూములు ఎన్నో వున్నాయి వాటిని ఎప్పుడు కేకరిస్తారు ? ఎప్పుడు పేదలకు పంచుతారు ? ఇది ఆలోచించవలసిన విషయం ప్రతిపక్షాలవారు దీనిని రాజకీయప్రయోజనాలకోసం తెస్తున్నారంటున్నారు కాని అది వాస్తవంకాదు. కాంగ్రెసు ప్రణాళికకు వ్యతిరేకంగా గోపిడి గంగారెడ్డిగారు మాట్లాడారు పేదవారికి భూములిస్తే భూస్వాములై పోతారని ఆయన ఆనడం ఎంత

వరకు సత్యమో ఆలోచించాలని మనవిచేస్తున్నాను కో-ఆపరేటివ్ ఫార్మింగ్ సొసైటీలు పెట్టి పంట ఉత్పత్తికి అన్ని సౌకర్యాలు కలిగిస్తామంటున్నారు కో-ఆపరేటివ్ ఫార్మింగ్ సొసైటీలు పెట్టేముందు ఆ భూములు పేదలందరికి పంచిపెట్టాలి వారినే సభ్యులుగా చేర్చి కో-ఆపరేటివ్ ఫార్మింగ్ సొసైటీలు పెడితే వారికి భూమి దక్కుతుంది తప్ప లేకపోతే ఇతర భూస్వాములే ఏ షేరుహోల్డర్ల రూపంలోనో చొరబడి వారిచేతి క్రిందకు తెచ్చుకుంటారు భూములులేని పేదలకు భూములు దొరుకుతాయని నమ్మకం లేదు ఎన్నో ఉదాహరణలున్నాయి నరసన్నపేట తాలూకాలో దాదాపు 10, 15వేల ఎకరాలుభూమి ఇంకా పంపకం చేయడానికి లాయకీ అయినది ఉన్నది ఊట్ల మధ్యవాడలో కోయవారు 20 సంవత్సరాలుగా సాగుచేసుకుంటున్నారు అది రిజర్వ్ forestలో చేరడానికి ఆర్డర్లు ఇచ్చారు Outside the reserve forest ఉన్నదానిని కలిపి క్రొత్తగా ఏర్పాటుచేసి ~~వీటిలో~~ పోకుండా చేయడానికి ఏర్పాట్లు జరుగుతున్నాయి ఈ విషయం D F O గారి దృష్టికి తెచ్చాము మేము ఏమీ చేయలేము అంటున్నారు మధిర (?) తాలూకాలో శావేటి పుల్లయ్య అనేవారితను 15 సంవత్సరాలనుంచి సాగుచేసుకుంటున్నభూమినుంచి తొలగించారు ఈ విషయం స్వయంగా సుందరయ్యగారికి పిటీషన్ ఇచ్చారు జప్తు అయినపంటను ఇచ్చారేకాని ఇంతవరకు భూమి ఇవ్వడం కాలేదు కమలాదేవిగారు యాక్టింగ్ అపోజిషన్ లీడరుగా ఉంటున్నప్పుడు అగ్రికల్చర్ మంత్రిగారికి పిటీషన్ ఇవ్వడం జరిగింది ఆలోచిస్తామన్నారు ఇంకా ఆలోచించలేదు వాటిని సత్వర పరిష్కారం చేయడం అవసరం దాని ఆవశ్యకతనుగురించి రెండువైపులనుంచి సభ్యులు చెబుతూనే ఉన్నారు ఈ సమస్యను ఏదోరకంగా తేల్చాలి రావణాసురుని కొస్తంగా ఉంచవద్దు

ఇట్లాగే ఉంచితే రాజకీయప్రయోజనాలకోసం అందరూ ఉపయోగించుకుంటున్నారు ఇందుకే ఈ తీర్మానం తీసుకురావడం జరిగింది దానిని withdraw చేసుకోవాలంటున్నారు. అందరముకలిసి unanimousగా pass చేసుకుందాము ఎన్ని సంవత్సరాలలో పూర్తిచేయగలరో చెప్పండి జవాబులకు రిజర్వ్ చేయదలచుకుంటే కొంత చేయవచ్చును కళా వెంకట్రావుగారు మంత్రిగా ఉన్నప్పుడు ఒక్క సంవత్సరంలో పూర్తిచేస్తాము అన్నారు సంజీవయ్యగారు 1961లో జనరల్ ఎన్నికలకుపూర్వమే సమస్య పరిష్కారం చేస్తామన్నారు అయినా ఇంతవరకు పరిష్కారం కాకుండానే ఉంటున్నది సంవత్సరమా, రెండు సంవత్సరాలా— ఎప్పుడు పరిష్కారం చేస్తారు ? తాలూకావారీగా, గ్రామాలవారీగా ఎంతెంత భూమి ఉన్నది?

ప్రతిసంవత్సరం ఇటువంటి భూములమీద వేలాది రూపాయలు పెనాల్టీగా కట్టుకుంటున్నారు ప్రతి సంవత్సరం ఇది రైతులకు ఆందోళన కలిగించే సమస్యగా తయారైనది ఈ సమస్యను ప్రభుత్వం తొందరగా పరిష్కారం చేయకపోతే ప్రజలపైన నుంచి ఆందోళనకు కారణమవుతుందని ప్రభుత్వం గ్రహించాలి దీనిని press చేయకుండా వదలిపెట్టాలనికాకుండా ఏకగ్రీవంగా పాస్ చేయాలని మనవిచేస్తూ ముగిస్తున్నాను

శ్రీ కె బుచ్చయ్య (బూర్గంపాడు) — అధ్యక్షా, గౌరవసభ్యులు శ్రీ కొరిటాల సత్యనారాయణగారు ప్రవేశపెట్టిన తీర్మానాన్ని నేను సంపూర్ణంగా బలపరుస్తున్నాను ప్రభుత్వపక్ష సభ్యులమాటలు విన్నదగ్గరనుంచి నాకు ఒక చిన్న సందేహం కలిగింది రాజకీయబాధితులకు బంజరుభూములు పంచిపెట్టాలని వారు అంటున్నారు. నిజంగా రాజకీయబాధితులకు పంచిపెడుతున్నారా అంటే చాలా అనుమానం ఖమ్మం జిల్లాలోకూడా కొన్ని గ్రామాలలో ఉప్పుదొంగతనంచేసి జైలుకు పోయివచ్చినవారు, పెల్లంమద్దలు ఎత్తుకునిపోయి జైలుకు పోయినవారు రాజకీయ బాధితులు, కోయలు, హరిజనులు కాస్తు చేస్తున్నభూములను ఒక సర్టిఫికేటు తెచ్చి ఆ భూములు మాకు కావాలని కూర్చుంటున్నారు, గవర్నమెంటు ఈ మధ్య భూములను పంచినామని అంటున్నారు. ఈ పంపకంలో పెద్ద భూస్వాములకు జమిందారులకు భూములు దొరికాయి అంతవరకు సంతోషించవచ్చును కోయలకు హరిజనులకు ఎక్కడా లభించలేదని ఘంటాపథంగా చెప్పవలసి ఉన్నది మా ఖమ్మం జిల్లాలో బూర్గంపాడు తాలూకాలో ఒక్క సెంటు భూమికూడా హరిజనులకు దక్కలేదు మునుగూరుజమీందారులో బుచ్చిరాజు అనే భూస్వామి 45 వేలకు గవర్నమెంటు భూమిని [illegible] ఇంతకుపూర్వం ఇదే శాసనసభలో చెప్పడం జరిగింది. అక్కడ ఒక చెరువు ఉన్నది దానిక్రింద నాలుగువందల ఎకరాలు గట్టు నెంబరు కోయలు కాస్తు చేస్తున్నారు గవర్నమెంటు లెక్కలలో కాస్తు చేస్తున్నట్లులేదు అ భూస్వామి స్వంతంగా రెండు తూములు పెట్టుకున్నాడు అది నేను రిపోర్టు చేయడంకూడా జరిగింది జిల్లాకలెక్టరు ఇంతవరకు విచారించలేదు బూర్గంపాడు తాలూకాలో చేకుల చెరువు ఉన్నది. మూడువందల కుటుంబాల కోయలు నాల్గు సంవత్సరాలనుంచి గట్టు నెంబరును అడవికొట్టి సాగుకు చేస్తుంటే అచ్చటి భూస్వాములు భూస్వామి తరఫున అక్కడ S I, C.I. తుపాకులు తీసుకుని స్వయంగా ప్రతి సంవత్సరం కోయించడం జరుగుతోంది అదే విషయం ఉపనేతమంత్రిగారికి వ్రాతపూర్వకంగా నాగిరెడ్డివగైరాలము ఇవ్వడం జరిగింది. కోయ

లకు భూములు లేకపోయినా స్థిరవాలేదు, గోదావరి ఒడ్డు విరుచుకుపోవడంవల్ల వారి ఇళ్ళు కొట్టుకపోయాయి, ఇళ్ళు కట్టుకనేందుకైనా స్థలం ఇవ్వాలని కొండాయ గూడెంలోని వెస్తలు మూడు సంవత్సరాలుగా ప్రయత్నం చేస్తున్నారు దానిపై పెద్ద rioting కూడా జరిగింది ఇండ్లు కట్టుకోడానికి బీదవారు వెళ్ళేసరికి భూస్వాములువచ్చి కర్రలుతీసుకుని యుద్ధంచేశారు కోర్టుకపోయినతరువాత అది పట్టాకాదు, గవర్న మెంటుభూమి అని తేలింది తేలినతరువాత ఇండ్లు కట్టుకోడానికి పర్మిషన్ కోసమై కలెక్టరువద్దకుపోతే ఫారెస్టు ఆఫీసరువద్దకు వెళ్ళాలి అంటాడు ఫారెస్టు ఆఫీసరువద్దకు వెడితే రివెన్యూబోర్డునుంచి ఆర్డరు తెచ్చుకోవాలి అంటాడు, మూడు సంవత్సరాలుగా తిరుగుతున్నా గత్యంతరం లేకుండా ఉన్నది చిక్కుడుగుంట అనేభూమి కొరకు వెస్తగూడెం గ్రామములలోని పరిస్థితి అది కొండాయగూడెంలో హరిజలు గవర్న మెంటు భూమి కాస్తుచేస్తున్నారు, ఒక్కడు ఇక భూస్వామి ఉన్నాడు ఆ ఊరిలోనికి పశువులు రావడానికికాని మనుష్యులలోపలనుంచి బైటకు రావడానికి గానిలేదు అది మొత్తం తన పట్టాగా ఆక్రమించుకున్నాడు అతనిపై ఒక విచారణ కమిటీవేసి విచారిస్తే తెలుస్తుంది పేదవారికి రెండున్నర ఎకరాలు తరి, అయి దెకరాలు మెట్ట అని గవర్న మెంటు జి. వో పాస్ చేసినారుకదా! బూర్గంపాడు తాలూతాలో ఎన్నివందల ఎకరాల గవర్న మెంటు భూమిని భూస్వాములు ఆక్రమించుకున్నది స్పష్టంగా తేలిపోతుంది పట్వారీలు కొన్ని లెక్కలలో చూపకుండాను తహశీలుకూడా తెలియకుండా జరుగుతున్నాయి ఆది అడవి ప్రాంతముకనుక విచారించే దిక్కులేదు ఏ గ్రామానికి పోయినా అక్కడున్న భూస్వామి ప్రధానమంత్రి తరువాత వారే ప్రధానమంత్రి [illegible] ఈ విషయాలను ఎప్పటికప్పుడు అక్కడున్న ఆఫీసర్సుకు చెప్పినా వారు చెవిని పెట్టడములేదు ఎందుకంటే వారికి డబ్బులు దొరుకుతూ వుంటాయి కొత్తగూడెం ప్రక్కన ఇల్లెందు తాలూకాలో కొంతభాగము, పాల్వంచ తాలూకాలో కొంత భాగములోను కలిసి గవర్న మెంటు భూములు వున్నవి. అక్కడున్న పెద్ద భూస్వాములు రాత్రి గాస్ లైట్సు పెట్టుకొని అడవినికొట్టి మామిడితోటలు వేసుకొంటూవుంటే ప్రభుత్వము ఎక్కడ చూస్తున్నది ? కాని 2 సంవత్సరాలనుంచి కాస్తుచెస్తున్న పేదలకు పట్టాలు ఇవ్వలేదు రాజకీయ బాధితులు అడ్డమువస్తారు లేకపోతే జి ఓలు అడ్డమువస్తాయి ఆ అడవినికొట్టి మామిడితోటలు వేస్తూవుంటే ఈ చట్టాలు ఎక్కడకు పోతున్నవని అడుగుతున్నాను. ఇది అక్కడున్న తహశీలుదారుకు, కలెక్టరుకు తెలియకపరచడము జరిగింది ప్రభాసు అట్టను అనుసరించి వారికి నోటీసులు ఇస్తున్నాము అని అంటున్నారు ఆ భూస్వాములు 12 సంవత్సరాలనుంచి కాస్తుచేస్తున్నట్లుగా రికార్డులలో వ్రాసుకొన్నారు ఇది జరిగి

4 నెలలు అయితే 12 సంవత్సరాలనుంచి కాస్తుచేస్తున్నట్లుగా తహశీలులో రికార్డును తయారుచేసుకొన్నారు 4 సంవత్సరాలనుంచి సాగుచేస్తున్న కోయలకుపట్టాలు ఇవ్వాలని కోరుతున్నాను కోయలు, హరిజనులు ఇళ్లుకట్టుకోడానికికూడ పెర్మిషన్ ఇవ్వకుండా మిండివై ఖరిని ఈ ప్రభుత్వము అవలంబిస్తోంది. 2, 3 సంవత్సరాలనుంచి కాస్తులోవున్న హరిజనులకు, కోయలకు వెంటనే పట్టాలు ఇవ్వడానికి అవకాశం కల్పించాలని, ప్రభుత్వభూములు ఎవరెవరు ఎంత ఆక్రమించుకొన్నారో ఒక కమిటీ వేసి విచారించాలని కోరుతున్నాను బూరుగంపాడు తాలూకాలో ఒక గ్రామము వుంది అక్కడ ఒక పట్వారీ వున్నాడు అతడుచేసేదురంతము అంతిఇంతి కాదు ఒక్కొక్కరైతుదగ్గర రు 20/- లు, రు 30/- లు వసూలు చేస్తాడు తహశీలులో ఒక పావలా జమకడతాడు ఏమిటంటే గవర్నమెంటు భూములు వాళ్ళందరికి పంచిపెడతాము అని అంటాడు ఈ విధముగా వందలు, వేలు రూపాయలు కాజేస్తున్నాడు ఆతనిపేరు ఎల్లయ్య కొండాయగూడెంలో పట్వారీ వున్నాడు అతడు 3 పేరులతో చలామణి అవుతున్నాడు గెట్టు నంబర్లన్నీ రైతులకు, భూస్వాములకు అమ్ముతూ ఆ అగ్రిమెంట్సులో ఒక పేరు వ్రాస్తాడు తహశీలులో ఇంకొక పేరు వుంటుంది రైతులదగ్గర అప్పులు తెచ్చుకొంటున్నపుడు ఇంకొక పేరు వ్రాస్తాడు ఇలా 3 పేరులతో చలామణి అవుతున్నాడు 3 పేర్లతో దగాచేస్తూ, ప్రభుత్వ భూములను అమ్ముతున్నాడని తహశీలుదారుకు, కలెక్టరుకు తెలియపరచడం జరిగింది ఇక కొండాయగూడెం రాజు వున్నాడు ఆక్కడ గోదావరిలంక అని వుంది దానిని 25 సంవత్సరాలనుంచి ఈ రాజు కాస్తుచేస్తున్నాడు ఆది 300 ఎకరాలు గోదావరిఒడ్డునవున్న [redacted] చెల్లిరేచమంటే ఇవతలవారికి రకం కడుతున్నానని చెబుతాడు ఇవతరవై వుపారు అడిగితే భద్రాచలం తాలూకావారికి శిస్తు చెల్లిస్తున్నానని తప్పించుకొంటాడు దీనికి సంబంధించి నేను తెలుగులో ఒక ప్రశ్నను పంపిస్తే సమాధానం గోదావరి చెరువు అనేది ఎక్కడా లేదు- అని ఇంగ్లీషులో సమాధానము ఇచ్చారు 'గోదావరి లంక' అని తెలుగులో స్పష్టముగా వ్రాసి ఇచ్చాను కాబట్టి ఒక కమిటీనివేసి విచారించాలనికోరుతూ, ఈ తీర్మానాన్ని బలపరుస్తూ విరమిస్తున్నాను

శ్రీ కె నారాయణరెడ్డి —అధ్యక్షా, గోపిడి గంగారెడ్డిగారు మాట్లాడుతూ వ్యవసాయకూలీలకు బంజముభూములిస్తే అమాంతముగా వారు భూస్వాములు

అయిపోతారని చెప్పారు వారికి అసలు వ్యవసాయకూలీల సమస్య అర్థమైనట్లు లేదు వ్యవసాయకూలీలకు సంవత్సరములో 4 మాసములు మాత్రమే పని వుంటుంది దానికి కూడా చాలీచాలని కూలి దొరుకు తుంది దానికి తోడు బంజరుభూములను సాగుచేసుకొంటూ జీవించేదానికి వీలుంటుందితప్ప అమాంతముగా భూస్వాములు అయిపోతారని చెప్పడం ఈ సమస్యను ప్రక్కదారికి పట్టించడముతప్ప మరొకటి కాదు రాయలసీమలోని రెడ్డి కరణాలు పెనాల్టీలు వసూలు చేయడములో చాల దౌర్జన్యాలు చేస్తున్నారు పెనాల్టీలు ప్రభుత్వానికి చెందుతుంది కాని పెనాల్టీలు వేయకుండా ముందుగా లంచాలు ఇవ్వగలిగితే ఆవి వుండవు ప్రభుత్వానికిగాని, రెడ్డి కరణాలకుగాని ఎవరోబకరికి ఈ పెనాల్టీల పేరుతో దెల్లించవలసి వుంటుంది పేదలలో పేదలకు కొట్లాటలు పెడుతున్నారు లంచాలు తీసుకొని ఈసారి బకరిపేరుతో [illegible] ఇంకొకసారి మరొకరిపేరుతో వ్రాస్తారు ఇది ఒక పెద్ద సమస్యగా తయారైనది అందువల్ల ఈ రెండుసంవత్సరాల కాలంలోను బంజరు భూములసమస్యను పరిష్కారము చేసినట్లయితే వ్యవసాయకూలీలు న్యాయమైన కూలి రేటు సంపాదించుకోడానికిగాని, వెట్టిచాకిరీకి వ్యతిరేకముగా పోరాడేదానికిగాని, పంచాయతీ ఎన్నికలలో స్వేచ్ఛగా ఓటు చేయడానికిగాని, భూస్వాముల ఆక్రమాలను ఎదుర్కొనడానికిగాని పనికివస్తుంది వ్యవసాయ కూలీలు ఈ విధముగా తయారయితే భూస్వాములకు కష్టముగా వుంటుందని సైనికుల పేరుతోను, ఇంకొక పేరుతోను అడ్డుపెడుతున్నట్లు తెలుస్తున్నది సైనికుల విషయములో కేరళ ప్రభుత్వము చేసిన పద్ధతి మనముకూడా అనుసరిస్తే బాగుంటుంది కేరళ ప్రభుత్వము సాగులోలేని భూమిలో 25 శాతము సైనికులకు కేటాయించినది [illegible] కూడ సాగులోలేని భూములలో 25 శాతము సైనికులకు కేటాయిస్తూ రు. 500/- లు సబ్సిడీగాను, ను 1000/- అప్పుగాను ఇచ్చినది ఆ విధముగా చేయాలని మనవి చేస్తున్నాను తుని రాజుగారు చెరువు లోతట్టుభూములగురించి చెప్పారు మా జిల్లాలో పాకాల, చింతబర్తి ప్రాంతాలలో రాజకీయబాధితులకు చెరువు లోతట్టు భూములను ఇచ్చారు అలాగే పచ్చిక బయళ్ళ విషయములోకూడ పశువులు మేత మేసేదానికి వీలులేకుండా పులిచెర్ల బి వి రెడ్డిగారు గ్రామముచుట్టూ కంచెను వేయించారు ఆయినా వారికి గంటలలో పట్టాలు వచ్చినవి ఏ కారణాలు చెప్పకుండా బంజర్లను వెంటనే పేదలకు పంచే ఏర్పాటు చేయాలని కోరుతూ ఈ తీర్మానాన్ని బలపరుస్తూ శలవు తీసుకొంటున్నాను

Mr. Speaker Discussion will be continued on next Friday

[1 30 P M The House then adjourned till Half past Eight of the Clock on Saturday, the 23rd November, 1963]